

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒకపూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 335, పేజీలు : 12 వెల : 6.50




8న రాష్ట్రానికి అమిత్‌షా రాక 2లో

27 మందికి ప్రవాస భారతీయ సమ్మాన్ 9లో

## సభలు, ర్యాలీలతో రోడ్డెక్క వద్దు..

### తాజా పరిణామాలతో రాష్ట్రప్రభుత్వం గట్టి ఆంక్షలు

### అత్యవసరమైతే షరతులతో అనుమతి

**విజయవాడ, జనవరి3 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల రీత్యా సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో రహదారులపై బహిరంగ సభలు, ర్యాలీలను నిర్వహించకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇకపై జాతీయ, రాష్ట్ర, మున్సిపల్, పంచాయతీరాజ్ రహదారులపైన, మార్జిన్లలో సభలు,ర్యాలీలకు అనుమతించేంది లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అత్యంత అరుదైన సందర్భాల్లో జిల్లా ఎస్పీలు, పోలీసు కమిషనర్లు కచ్చితమైన షరతులతో అనుమతి ఇవ్వొచ్చునని మినహాయించింది.ఈ మేరకు హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 1861 పోలీసు చట్టం ప్రకారం హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్‌కుమార్ గుప్తా పేరిట ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రోడ్లపై బహిరంగ సభలు, ర్యాలీలతో ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుండటంతోపాటు, వాటి నిర్వహణలో లోటు పాట్లు,నిర్వాహకుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంది.దీంతో పోలీసు శాఖ 30 పోలీసు యాక్ట్‌ను అమలు చేస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో జాతీయ, రాష్ట్ర, మున్సిపల్, పంచాయతీరాజ్, రహదారులు పూర్తిగా ప్రజల రాకపోకలు,సరుకు రవాణా కోసమే ఉపయోగించాలని స్పష్టం చేసింది.గ్రామాలు,పట్టణాలు, నగరాల్లో ≫2

## అటు పింఛన్లు, ఇటు కార్డులు


### రూ.10వేలు పెన్షన్ ఇచ్చే రాష్ట్రం మనదే..

### 64లక్షల కుటుంబాలకు ఇస్తున్నాం..

### పేదల కోసం ఎన్నోరకాల కార్డులు

### కుల,మతాలకు అతీతంగా లబ్ధి

### పింఛను కానుక పెంపు వారోత్సవాలలో సిఎం జగన్




మంగళవారం రాజమహేంద్రవరంలో పింఛన్ల చెక్కును పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్

**కాకినాడ బ్యూరో, జనవరి 3 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హత ఉన్న పేదవారందరికి ప్రతీనెల ఒకటవ తారీఖున పింఛన్‌లు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించే ఏ పథకానికైనా అర్హత ఒక్కటే ప్రామాణికంగా తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి అన్నారు.తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైయస్ఆర్ ఫించన్ కానుక పెంపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసారు.ఫించన్లు పెంపు వారోత్సవాల ప్రారంభోత్సవంకు మంగళవారం ఉదయం 11.10 గంటలకు రాజమహేంద్రవరం చేరుకున్న సి.ఎం జగన్‌కు జిల్లా ప్రజాప్రతినిధులు,అధికారులు ఘన స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర మంత్రులు, రాజ్యసభ, పార్లమెంటు సభ్యులు,శాసనమండలి సభ్యులు,శాసన సభ్యులు,జిల్లా స్థాయి అధికారులు,కార్పోరేషన్‌ల ఛైర్మన్‌లతో కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం ఆయన పింఛన్ కానుక పెంపు వారోత్సవం కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ దేవుడి దయతో పేదలకిచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి రాజమండ్రిలో చక్కటి కార్యక్రమానికి శ్రీకారంచుట్టామన్నారు. ఒకటో తారీఖు పింఛన్ ఇచ్చేందుకు వారోత్సవాలు జరుపుకుంటున్నామని అం ≫2



### శాస్త్రీయ విజ్ఞానంలో భారత్ ముందంజ

#### టాప్‌టెన్‌లో ఉన్నాం: ప్రధాని

**న్యూఢిల్లీ, జనవరి 3:** విజ్ఞాన శాస్త్రానికి సంబంధించి అత్యుత్తమ దేశాల జాబితాలో భారతదేశం కూడా ఉందని ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. టాప్‌టెన్ దేశాల్లో భారత్‌కూడా ఒకటి అని ప్రధాని అన్నారు. మంగళవారం 108వ ఇండియన్‌సైన్స్ కాంగ్రెస్‌ను ప్రధాని వర్చువల్ విధానంలోప్రారంబించి ప్రసంగించారు. మహారాష్ట్రలోని సంత్ తెకాదోజీ మహరాజ్ నాగ్‌పూర్ యూనివర్సిటీలో ఈ సదస్సు జరుగుతోంది. ఈ సదస్సులో ప్రధాని వర్చువల్‌గా మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రంలో భారత్‌ను ఆత్మనిర్భర్‌గా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రయోగశాలలనుంచి వినియోగంలోకి ఫలితాలు వచ్చినపుడే సైన్స్ ప్రయత్నాలు మంచి ఫలితాలిస్తాయన్నారు. విజ్ఞానశాస్త్రంలో ప్రపంచంలోని టాప్‌పది దేశాల్లో భారత్ ఒకటిగా చేరడం మనకు ఎంతోగర్వకారణం అన్నారు. 21వ శతాబ్దంలో డేటా, టెక్నాలజీలే భారత దేశ విజ్ఞానశాస్త్రాలను కొత్తశిఖరాలకు తీసుకెళ్లగలవన్నారు. సమాజంలో మహిళల భాగస్వామ్యం పెరగడం సైన్స్ పురోగతికి నిదర్శనమని చెప్పారు. స్టార్టప్‌ల విషయంలో ≫2

## చంద్రబాబుపై సుమోటో కేసు పెట్టాలి

### గుంటూరు తొక్కిసలాట ఘటన మానవ ప్రేరేపితమే

### రాష్ట్రంలో ఉనికి కోల్పోతున్న టిడిపి

### గుంటూరు జిజిహెచ్‌లో మంత్రుల ధ్వజం



గుంటూరు జిజిహెచ్‌లో మాట్లాడుతున్న మంత్రులు రజనీ,అంబటి, మేరుగ

**గుంటూరు మెడికల్, జనవరి 3, ప్రభాతవార్త :** 'గుంటూరు సిటీ తొక్కిసలాట' ఘటనలో బాధ్యుడైన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై సుమోటోగా కేసు నమోదు చేయాలని రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు,విడదల రజని, మెరుగ నాగార్జున సంయుక్తంగా పేర్కొన్నారు. వికాస్‌నగర్‌లో జరిగిన కానులక పంపిణీ కార్యక్రమంలో గాయపడిన బాధితులను,కుటుంబ సభ్యులను రాష్ట్రమంత్రులు అంబటి రాంబాబు,మేరుగ నాగార్జున,విడుదల రజని పరామర్శించి మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు,గాయపడిన 19మందికి ఒక్కో కుటుంబానికి రూ.50వేలు వంతున చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో గుంటూరులో జరిగిన సంఘటన చూసి దిగ్భ్రాంతి కలిగించిందన్నారు.అంతకు ముందు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న పుష్కర ప్రమాదంలో 29మందిని పొట్టపెట్టుకున్నారు.మొన్న కందుకూరులో 9మంది,గుంటూరులో ముగ్గురు ప్రాణాలు గాల్లో కలసిపోయాయి.వరుసగా చంద్రబాబు హాయంలో జరుగుతున్న సంఘటనలు చూసి ఇప్పటికైనా కొన్నేళ్ళపాటు చంద్రన్న విరామం ప్రకటించాలని ఆయన సూచించారు.గుంటూరులో జరిగిన ప్రమాదం కేవలం మానవ ప్రేరేపితమని ఆయన ఆరోపించారు.తగు జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఇలాంటి ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని ఆయన అన్నారు.రాష్ట్రంలో బహిరంగ సభలు పెట్టి ప్రజలను బలిచేయొద్దని ఆయన కోరారు.మంత్రి మెరుగ నాగార్జున మాట్లాడుతూ గుంటూరులో జరిగిన ఘటనలో చంద్రబాబు పాత్ర లేదని నిరూపిస్తే మంత్రి పదవికి,శాసనసభ్యాత్వానికి, రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు.మాజీ ముఖ్యమంత్రి సభకు పదివేల మంది వస్తున్నారని అనుమతి తీసుకుంటే సభలో చేసింది ఏమిటి దుప్పట్లు,కందిపప్పులు పంచిపెట్టి పేదప్రజల ప్రాణాలను తీస్తారా అని ఆయన ప్రశ్నించారు.ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారని ప్రశ్నించారు.పేద ప్రజలు చనిపోవడానికి ప్రేరేపించే విధంగా చంద్రబాబు చేశాడని దీన్ని సుమోటాగా తీసుకొని కేసు నమోదు చేసి అరెస్టుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి విడదల రజని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రచారయావతో ప్రజలను మభ్యపెట్టి సభకు తరలించి ముగ్గురి ప్రాణాలను బలి తీసుకున్నాడని ధ్వజమెత్తారు.గుంటూరులో జరిగిన సభ చంద్రన్న కానుకగా అధికారికంగా ప్రకటించారు.చంద్రబాబు మాత్రం ప్రైవేట్ కార్యక్రమమని ఎలా చెబుతారని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబు సభలకు ప్రజలు రావడం లేదన్న నేపంతో కానుకల పేరిట సభలను పెట్టి ప్రజల ప్రాణాలను తీస్తున్నారు.

ప్రజల్లో టిడిపిపై ఉనికి కోల్పోతుందన్నారు.వికాస్‌నగర్‌లో జరిగిన ఘటనపై ముగ్గురు చనిపోగా 19మందికి పైగా గాయపడ్డారన్నారు.గాయపడిన వారికి వైద్యసేవలు అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదన్నారు. పూర్తిగా వైద్యం అందిన తర్వాత వారిని ఇంటికి పంపిస్తామని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి,చీఫ్ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్,ఎమ్మెల్యే మద్దాళ గిరిధర్,నగరమేయర్ కావటి మనోహర్ నాయుడు,మార్కెట్‌యార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం,డిప్యూటీ మేయర్ సజల,వైసీపీ కేంద్రమండలి సభ్యులు తాడిశెట్టి మురళీమోహన్,జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరి ఇన్‌చార్జిగా నేదురుమల్లి రామ్‌కుమార్

### ఎమ్మెల్యే ఆనంకు ఊహించని షాక్

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** గత కొంతకాలంగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డికి అధిష్టానం ఊహించని షాక్ ఇచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఆయన ఉండగానే నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించింది. పలుమార్లు ఆనం పార్టీ నిర్ణయాలకు, ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ వస్తున్నారు. దీనితో ఆయనపై చర్యలు ఉంటాయని గత వారం రోజులుగా చర్చ జరుగుతోంది. ఈ తరుణంలో మంగళవారం ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందస్తుకు వెళితే ఇక అందరూ ఇంటికి వెళ్లాల్సిందేనని తీవ్రమైన స్థాయిలో విమర్శ చేశారు. మరోపక్క నిధులు లేక అభివృద్ధి కుంటుపడిందని, ప్రజలకు ఏ విధంగా సమాధానం ఇవ్వాలో అర్థం కావడం లేదని కూడా ఆయన పదేపదే ప్రసంగాలు చేశారు. దీనితో అధిష్టానం ఆయనను తప్పించి వెంకటగిరి నేదురుమల్లి వర్గాన్ని ప్రత్యామ్నాయంగా తయారుచేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. నెల్లూరు జిల్లాలో ఆది నుంచి నేదురుమల్లి, ఆనం వర్గాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. ఆనం రామనారాయణరెడ్డి వెంకటగిరి నుంచి పోటీ చేసినప్పటి నుంచి ఈ వివాదం మరింత ముదిరింది. ప్రస్తుతం ఆనంను పక్కన పెట్టి వైసీపీ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి సమన్వయకర్తగా నియమించడంతో ఆ వర్గం సంబరాలు చేసుకుంటోంది. తొలి, మలి దశ మంత్రివర్గ ఏర్పాట్ల సందర్భం నుంచి తనకు స్థానం దక్కలేదనే నిరాశతో ఆయన ఉన్నారు.ఈ సందర్భాల్లో ఆనం రామనారాయణరెడ్డి జగన్ ప్రభుత్వంపై పరోక్షంగానో, ప్రత్యక్షంగానో విమర్శలకు దిగుతున్నారు.అసెంబ్లీ సమావేశాల్లోను ఆయన ఒకింత అధికార పార్టీ సభ్యుల్లో ఆశ్చర్యం కలిగించే రీతిలో మాట్లాడిన సందర్భాలున్నాయి.ఈ మధ్య కాలంలో ఆయన బాలాయపల్లి మండల కేంద్రంలో వైఎస్సార్ పింఛను కానుకను ప్రారంభించారు.ఈ సందర్భంలో ఆయన ఉన్నట్లు ఉండి గ్రామ సచివాలయ వ్యవస్థపై విరుచుకుని పడ్డట్లుగా మాట్లాడారు. సచివాలయాలకు భవనాలు లేవు,గ్రామ వాలంటీర్లకు జీతాలు రావు,వారు కూర్చోడానికి భవనాలు లేవంటూ మండిపడ్డారు.వాళ్ళు ఎక్కడ కూర్చొని పనిచేయాలో తెలియడం లేదంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసారు.ఇవి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారాయి.అద్దె భవనాల్లోనో, పాడుబడ్డ పాఠశాలల్లోనో,అంగన్‌వాడీ కేంద్రాల్లోను సచివాలయాలు పెట్టుకుంటున్నారన్నారు.వీటికి నిధులు మంజూరు చేసినా భవనాలు పూర్తి కావడం లేదుంటూ ఆరోపించారు. సచివాలయాలు దుస్థితి వర్షం పడితే కురుస్తున్నాయన్నారు. కంప్యూటర్లు, ఇతర రికార్డులు తడిచిపోతున్నాయని విమర్శలు చేసారు.భవనాలు ఉంటేనే సచివాలయ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించగలుగుతారని ఆయన వ్యాఖ్యానించారు.మౌలిక వసతులు లేనిదే ఏ అధికారి పనిచేయలేడు.ఉన్నత చదువులు చదివి దిక్కులేక ఉద్యోగులు రావడంలేదు.వారి చదువుకున్న చదువులకు ప్రైవేటు రంగంలో ఎక్కువ జీతాలు వస్తాయంటూ తీవ్రంగా ≫2



## 31 నుంచి పార్లమెంటు

### ఫిబ్రవరి 1నే కేంద్ర బడ్జెట్

**న్యూఢిల్లీ, జనవరి 3:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభమవుతాయని కేంద్ర ప్రభుత్వవర్గాలు తెలిపాయి. తొలిరోజు పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగే సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభలను ఉద్దేశించి ప్రారంభోపాన్యాసం చేస్తారు. ఆ తర్వాత పార్లమెంట్‌లో ఆర్థిక సర్వేను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. ఫిబ్రవరి 1న ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ 2022..23 వార్షిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెడ్తారు. బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. తొలి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 10న ముగియనున్నాయి. ఆ తర్వాత కొన్ని రోజుల విరామం అనంతరం రెండో విడత సమావేశాలు మార్చి 6 నుంచి ప్రారంభమై ఏప్రిల్ 6న ముగియనున్నాయి.

మొదటి విడత సమావేశాల్లో రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంతోపాటు బడ్జెట్‌పైన ఉభయసభల్లోనూ చర్చ జరుగుతుంది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని మోడీ, బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ సమాధానమిస్తారు. రెండో విడత సమావేశాల్లో వివిధ మంత్రిత్వశాఖలకు కేటాయించిన పద్దులపై చర్చ జరుగు ≫2



పోలవరంపై తెలంగాణ అభ్యంతరాలు, సమస్యలు

## పరిష్కారమైనట్లే

### గోదావరి నదీ యాజమాన్యబోర్డు సమావేశం

### అనంతరం మీడియాతో ఎపి ఇఎన్‌సి నారాయణరెడ్డి

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరిలో నీటి లభ్యత,రాష్ట్రాల వాటాల విషయంలో గోదావరి నదీ యాజమాన్యబోర్డు సమావేశంలో ఏపీ తరుపున స్పష్టమైన వాదన విన్పించామని రాష్ట్ర ఈఎన్‌సీ నారాయణ రెడ్డి తెలిపారు. పోలవరంపై తెలంగాణా అభ్యంతరాలు,సమస్యలు పరిష్కారం అయినట్లేనన్నారు.గోదావరి నదీ యాజమాన్యబోర్డు సమావేశంలో హైదారాబాద్‌లో మంగళవారం జరిగింది. గోదావరిలో నీటి లభ్యత,రాష్ట్రాలకు రావాల్సిన జలాల వాట తదితరంశాలపై ఈ సమావేశంలో ఏపీ గట్టి వాదన చేసింది. తెలంగాణా ప్రాజెక్టులపై అభ్యంతరాలు ఉన్నా పట్టించుకోవడం లేదని అధికారులు సమావేశంలో బోర్డు దృష్టికి తీసుకుని వచ్చారు. వివిధ పథకాల విషయంలో తెలంగాణా అనుసరిస్తున్న విధానాలప అభ్యంతరం వ్యక్తం చేసారు.దీంతో నీటి లభ్యతపై కేంద్ర జలసంఘంతో శాస్త్రీయ అధ్యయనం చేయించాలని గోదావరి నదీ యాజమాన్యబోర్డు నిర్ణయించింది.ఈ విషయాలను ఏపీ రాష్ట్ర ఈఎన్‌సీ నారాయణ రెడ్డి మీడియాకు వివరిస్తూ తెలంగాణాలో నీటి లభ్యత ఉండగా గూడెంలో అదనపు ఎత్తిపోతల పథకం ఎందుకని సమావేశంలో అడిగామని తెలిపారు టెలిమెట్రీ ఐదు చోట్లే ఏర్పాటు చేయాలని తెలరగాణా వాధించిందని అయితే మనం ఎక్కువ చోట్లే ఏర్పాటు చేయాలని తాము కోరామని వివరించారు.

పోలవరంపై చర్చకు గోదావరి బోర్డు సరైన వేదిక కాదని చెప్పామని ఆయన వెల్లడించారు. పోలవరంపై తెలంగాణా అభ్యంతరాలను ఇప్పటికే చర్చించామన్నారు.

## ఎన్నారై ఉయ్యూరు శ్రీనివాస్ రిమాండ్ తిరస్కరణ

### అరెస్టు చేసిన కొద్దిసేపటికే విడుదల



విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాస్

**గుంటూరు లీగల్, జనవరి 3, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీపై అభిమానంతో అమెరికా నుండి వచ్చి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన సభానంతరం జరిగిన ఉచిత కానుకల పంపిణీలో అపశృతి చోటుచేసుకున్న అంశంపై అరెస్టయిన ఎన్నారై ఉయ్యూరు శ్రీనివాస్ రిమాండ్‌ను తిరస్కరిస్తూ గుంటూరు మొబైల్ కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి,ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి స్పందన సోమవారం అర్ధరాత్రి ఆదేశించారు. ఉయ్యూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనతా వస్త్రాలు,చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో స్థానిక ఏటి ఆగ్రహారం 4వలైనుకు చెందిన గోపిదేశి రమాదేవి(50),నగరంపాలానికి చెందిన సయ్యద్ అతీఫా(45), మారుతీనగర్ 3వలైనుకు చెందిన షేక్ బీబీజాన్(50)మృతిచెందిన విషయం విదితమే. ఈనేపథ్యంలో విజయవాడలోని ఓ హోటల్లో బస చేసిన ఉయ్యూరు శ్రీనివాస్‌ను గుంటూరు సిసిఎస్ పోలీసులు నాటకీయ పరిణామాల నేపథ్యంలో అదుపు లోకి తీసుకొని నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో అరెస్టు చూపారు.తొక్కిసలాటలో మృతి చెందిన గోపిదేశి రమాదేవి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 304ఏ,34 తదితర సెక్షన్ల క్రింద అరెస్టు చూపి సోమవారం అర్ధరాత్రి సమయంలో శ్యామలానగర్‌లోని న్యాయమూర్తి స్పందన ≫2

చిన్నదేశాలను హడలెత్తిస్తున్న మహమ్మారి కరోనా 9లో



బుద్ధగయలో మంగళవారం విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న దలైలామా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తదితరులు

# వెంకటగిరి ఇన్‌చార్జిగా నేదురుమల్లి రామ్‌కుమార్

≫ఆనం మాట్లాడారు.ఆయన నియోజకవర్గంలో కేంద్ర నిధులతో రోడ్లు వేస్తున్నామంటునే రహదారుల దుస్థితిపైన విరుచుకుని పడ్డారు.ఆనం వ్యాఖ్యలపై సీఎం జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.ఆనం విషయంలో ఎప్పటికప్పుడు సర్దుకు పోతున్నా,పలు విషయాల్లో ఆయనకు ప్రాధాన్యతను ఇస్తున్నా పబ్లిక్‌లో ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరిగా లేదని వ్యాఖ్యానించడం ఆక్షేపణీయమని సీఎం జగన్ వ్యాఖ్యానించినట్లు వైఎస్సార్ కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.అనేకాంశాల్లో ఆయన పెద్దరికానికి సీఎం జగన్ గౌరవమిచ్చినా అది దక్కించుకోవడం లేదని పార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయపడినట్లు సమాచారం.వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి సైతం ఆనం వైఖరిని ఖండించారు.అన్ని తెలిసిన ఆనం అలా మాట్లాడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.ఈ పరిణామాల మధ్య ఆనంను అధిష్టానం తొలుత పిలిపించి మాట్లాడాలని భావించింది.అయితే తరువాత ఆ ప్రతిపాదనను విరమించుకున్నట్లు సమాచారం.ఆనం విమర్శల విషయంలో సీఎం జగన్ తీవ్ర చర్యలు తీసుకోవాలనే ఆలోచనతో ఉన్నారనే ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే నేదురుమల్లి వర్గీయులు వెంకటగిరిలో సంబరాలు చేసుకుంటున్నట్లు సమాచారం.మరో పక్క ఆనం తన వ్యాఖ్యలపై సీఎం జగన్‌కు వివరణ ఇచ్చే దిశలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. కాగా రాజకీయ ఎత్తుగడల్లో తనకంటూ ప్రత్యేకతను సాధించుకుంటూ వచ్చిన ఆనం వర్గం ఈ సమస్యను ఏవిధంగా ఎదుర్కోంటుందున్న చర్చ జరుగుతోంది. ఈ పరిమాణాలు ముందు నుంచే గ్రహించి మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వ, పార్టీ వైఖరిపై ధ్వజమెత్తుతూ వచ్చారు. ఆయన వేరే పార్టీలో చేరతారు అన్న ప్రచారం కూడా జరుగుతోంది. నెల్లూరు జిల్లాలో ప్రత్యేక వ్యూహంతో కొనసాగే ఆనం వర్గం తీసుకునే నిర్ణయం గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు,

# రిమాండ్ తిరస్కరణ

≫ ఇంటివద్ద హాజరు పరిచారు.

ఎన్నారై శ్రీనివాస్ ఉచిత వస్తువుల పంపిణీలో తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరించారని ముగ్గురు వ్యక్తులు చనిపోయేందుకు ఆయన కారణం అయ్యారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు.ఉయ్యూరు శ్రీనివాస్ తరుపున హైకోర్టు న్యాయవాది కె.ఎం.కృష్ణారెడ్డి,గుంటూరుకు చెందిన సీనియర్ న్యాయవాది దొడ్డాల కోటేశ్వ రరావు తమ వాదనలు వినిపిస్తూ మాతృభూమికి సేవ చేసే లక్ష్యంతో పేదలకు నిత్యావసరాలు,తదితర వినియోగ వస్తువులు పంపిణీ చేసేందుకు శ్రీనివాస్ సిద్దపడ్డారని,అందుకుగాను తన సొంత డబ్బులను వినియోగించారని, ఇందులో శ్రీనివాస్‌కు ఎటువంటి స్వార్థం లేదని తెలిపారు.ఇందుకు సంబంధించి పోలీసుల నుండి అనుమతి కూడా తీసుకున్నారని, వారు సూచించిన అన్నీ ఏర్పాట్లు చేసినప్పటికీ మహిళలు చొచ్చుకు రావడంతో దుర్ఘటన జరిగిందని న్యాయమూర్తికి వివరించారు.పోలీసు బందోబస్తు కూడా ఉన్నటు వంటి ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌కు దురుద్దే శ్యాలను ఆపాదిస్తున్నారని కేవలం రాజకీయ నాయ కులు ఒత్తిడితో హత్యానేరం మోపినట్లుగా న్యాయ వాదులు వివరించారు. ఇటువంటి కేసుల ద్వారా ఇకపై సమాజ సేవ చేసేందుకు ఏ వ్యక్తి ముందుకు రారని శ్రీనివాస్ రిమాండ్‌ను తిరస్కరించాలని న్యాయవాదులు కోరారు.ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం కేసుకు సంబంధం లేని సెక్షన్‌పై న్యాయమూర్తి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను వివరణ కోరారు.వివరణపై సంతృప్తి చెందని న్యాయమూర్తి స్పందన శ్రీనివాస్ రిమాండ్‌ను తిరస్కరిస్తూ, రూ.25వేలు సొంత పూచీకత్తుపై విడుదల చేస్తూ ఆదేశించారు.

# అటు పింఛన్లు, ఇటు కార్డులు

≫ దులో భాగంగా అభాగ్యులకు,అనాధలకు, అవ్వతాతలకు,వికలాంగులకు ,వితంతువులకు అర్హత ఉన్న ప్రతీపేదవాడికి అండగా ఉండేందుకు ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు.పాదయాత్ర సమయంలో పింఛన్‌ను దఫ దఫాలుగా పెంచుకుంటు పోతామన్నా మాటకు కట్టుబడి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లును రూ.2500ల నుండి రూ.2750 లకు పెంచి ఇస్తున్నామన్నారు. అదే విధంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్సన్ సొమ్ము రూ.2750 నుంచి రూ.10000 వరకు ఇస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనన్నారు.అలాగే అవ్వతాతలకు పింఛన్లు పెంచడమే కాకుండా గత జూలై నెల నుండి నవంబరు వరకు అర్హులైన వారందరికీ కొత్తగా కార్డులిచ్చే కార్యక్రమం చేపట్టామన్నారు. పేదవారికి బియ్యం కార్డులు,ఆరోగ్య శ్రీ కార్డులు కోసం అర్హత కల్గి మిగిలినవారికి మంచి చేసేందుకు ఆయా కార్డులను అందించడం జరుగుతుందన్నారు.ఏడాదికి రెండుసార్లు జూలై, డిసెంబరు మాసాలలో కార్డుల పంపిణీ వాలంటీర్ల ద్వారా అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో కొత్తగా ఇచ్చే 44,543 బియ్యం కార్డులు ఇస్తున్నామని వాటితో కలిపి రేషన్ కార్డులు 1,45,88,539 చేరాయని, ఆరోగ్యశ్రీ కార్డులు కొత్తగా 14,401 ఇస్తుండగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు పొందే వారు సంఖ్య 1,41,48,248కు చేరిందన్నారు. అదే విధంగా పేద అక్కాచెల్లెమ్మలకు 14,531 ఇళ్ళ పట్టాలు కొత్తగా మంజూరు జరిగిందని దీంతో రాష్ట్రంలో 30,29,171 ఇళ్ళ పట్టాలు పొందారన్నారు.ప్రజలందరికి మేలు చేస్తూ ,సేవ చేసే అవకాశం రావడం ,దేవుని దయ, అందరి చల్లని ఆశీస్సులు వల్లే సాధ్యమైందని ఇంతటి గొప్ప భాగ్యాన్ని ఇచ్చినందుకు అందరికీ ఋణపడి ఉంటానన్నారు.గత ప్రభుత్వ పాలనలో పింఛన్ రూ.1000 లు పింఛన్లు తీసుకునేవారు కేవలం 39 లక్షలు మంది కాగా నేడు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 64 లక్షల మంది నిరుపేదలు పింఛన్‌లు అందుకుంటున్నారన్నారు. గతంలో రూ.1000లు మాత్రమే ఇవ్వగా నేడు రూ.2,750 లు ఇస్తున్నామని గతానికి ప్రస్తుతానికి తేడాను గమనించాలన్నారు.అవ్వతాతల పెంచన్లు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ. 21,180 కోట్లు ఇస్తుండాగా మూడున్నర ఏళ్ళలో రూ.62 వేల కోట్లు ప్రతీ పేదవాడికి అందించిన్నారు.టిడిపి పాలనలా కాకుండా కులం,మతం, వర్గం చూడకుండా అర్హత ఉన్నవారు ఏపార్టీకి చెందినవారైనా, వైకాపాకు ఓటు వేసిన వేయకపోయినా వాలంటీరుతో పింఛన్‌ను ఇంటికి పంపించి ఇస్తున్నామన్నారు.పింఛన్ల విషయంలో అవినీతి అక్రమాలు,లంచాలు,వివక్ష లేకుండా అర్హత ఉంటే ప్రతీ ఒక్కరికి పింఛన్ ఇవ్వడం జరుగుతుంద న్నారు. ప్రజాదరణ పొందుతున్న వైసిపి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయని ,మంచి పాలన అందిస్తున్న ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వాటిని నమ్మొద్దని,ప్రతిపక్షాల మోసాలను గమనించాలన్నారు. పింఛన్లు వారోత్స వాల కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ,సినిమా ఆటో గ్రఫీ,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రివర్యులు,జిల్లా ఇంచార్జ్ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణా,రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనీతా, రహదారులు భవనాల శాఖామంత్రి దాడిశెట్టి రాజా, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోసు, కాకినాడ యంపి వంగా గీతీ,యంపి మార్గాని భరత్ రామ్,యంపి చింతా అనురాధ,జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, కార్పోరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు,ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు సనీనటుడు ఆలీ,రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ,శాసన మండలి చైర్మన్ మోసేన్‌రాజు,జిల్లా కలెక్టర్ క.మాధవిలత, ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా,యన్. సూర్యానారయణరెడ్డి, యన్ ధనలక్ష్మీ, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కురసాల కన్నబాబు, కె.చిట్టిబాబు, ఆర్.వరప్రసాద్‌రావు, పెండెం దొరబాబు కార్పోరేషన్ల చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గుంటూరులో సోమవారం అర్ధరాత్రి శ్రీనివాస్‌ను న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తున్న పోలీసులు



మంగళవారం ఘజియాబాద్‌లో భారత్ జోడో యాత్రలో రాహుల్‌తోపాటు పాల్గొన్న ప్రియాంక తదితరులు

# సభలు,ర్యాలీలతో రోడ్డెక్క వద్దు..

≫ సభల నిర్వహణకు ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఎంపిక చేయాలని ప్రభుత్వం జిల్లాల ఉన్నతాధికారులకు సూచించింది.రహదారులకు దూరంగా, సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సరైన ప్రదేశాలను ఎంపిక చేయాలని పేర్కొంది.వివిధ పార్టీలు,ఇతర సంస్థల సభలను ఎంపిక చేసిన ప్రదేశాల్లో నిర్వహించుకోవచ్చనని చెప్పింది.ఒక వేళ అత్యంత అరుదైన సందర్భాల్లో జిల్లా ఎస్పీలు, పోలీసు కమీషనర్లు సంతృప్తి చెందితే షరతులతో సభలు,ర్యాలీలకు అనుమతినివొచ్చనని ఉత్తర్వుల్లో ఉంది.అయితే నిర్వాహకులు ముందుగా లిఖిత పూర్వకంగా అనుమతిని తీసుకోవాల్సి ఉంటుంది.సభను ఏ ఉద్దేశంతో నిర్వహిస్తున్నారు. ఏ సమయం నుంచి ఏ సమయం వరకు నిర్వహిస్తారు,కచ్చితమైన రూట్ మ్యాప్,హాజరయ్యేవారి సంఖ్య,సక్రమ నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిపై జిల్లా ఎస్పీ,పోలీసు కమిషనర్ సంతృప్తి చెందితే నిర్వాహకులు పేరిట షరతులతో అనుమతినిస్తారు. సభ,ర్యాలీ నిర్వహణలో షరతులను ఉల్లంఘిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.ఇటీవల కందుకూరులో ఓ రాజకీయ పార్టీ నిర్వహించిన సభలోను, గుంటూరులో చీరల పంపిణీ నేపథ్యంగా అదే పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించిన విషయం విదితమే.

# 31 నుంచి పార్లమెంటు

≫తుంది. దాంతోపాటు ద్రవ్య బిల్లును కూడా రెండో విడత సమావేశాల్లోనే ప్రవేశపెడ్తారు. త్వరలో పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాడి, వేడిగా చర్చలు సాగనున్నట్లు భావిస్తున్నారు.

# 8న కేంద్ర మంత్రి అమిత్‌షా

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర మంత్రి అమిత్‌షా ఏపీ పర్యటన ఖరారైంది.ఈ నెల8న ఆయన కర్నూలు,అనంతపురం జిల్లాలో పర్యటిస్తారు.మొత్తం రెండు జిల్లాలో ఆయన అయిదుగు కార్యక్రమాల్లో పాల్గొంటారు.8వ తేది ఉదయం 11.15 గంటలకు కర్నూలులో బహిరంగ సభకు హజరవుతారు.మధ్యాహ్నం 1:30గంటలకు పార్టీ కార్యకర్తలతో కేంద్రమంత్రి సమావేశం అవుతారు. సాయంత్రం పుట్టపర్తిలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.సాయంత్రం 4.30గంటలకు శ్రీ సత్యసాయిబాబా ఆశ్రమాన్ని సం దర్శిస్తారు.ఆపై సాయంత్రం 5గంటలకు పుటపర్తిలో కార్యకర్తలతో కేంద్రమంత్రి అమిత్‌షా సమావేశం అవుతారు.

# భారత్ ముందంజ

≫ ప్రపంచంలోనే తొలి మూడు దేశాల్లో భారత్ ఒకటని మోడీ చెప్పారు. గ్లోబల్ ఇన్నొవేషన్ ఇండెక్స్‌లో భారత్ 201లో 81వ స్థానంలో ఉంటే 2022లో 40వ స్థానానికి ఎగబాకిందని చెప్పారు. నూతన ఆవిష్కరణలతో శాస్త్రసాంకేతిక రంగాన్ని మరింతబలోపేతం చేయాలని శాస్త్రవేత్తలకు పిలుపు నిచ్చారు. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన అంశాన్ని ప్రధాని మోడీ ఈ సందర్భంగా తన ప్రసంగంలో ప్రస్తావించారు.

## వారం - వర్జ్యం

**4-1-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ
త్రయోదశి రా.11-41; రోహిణి రా.07-14
వర్జ్యం ఉ.10-45 ల 12-26
తిరిగి వర్జ్యం రా.01-16 ల 02-59
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** సాహస నిర్ణయాలు అమలు. నూతన వ్యక్తులతో పరిచయం.

**వృషభం:** ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తి విద్యాకోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. మొండి బకాయిలు వసూలు.

**కర్కాటకం:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది.

**సింహం:** శుభ వార్తలు వింటారు. ధర్మ రక్షణకై పాటుపడతారు. వాహన యోగం.

**కన్య:** పెట్టుబడులు లాభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** పెట్టుబడులు లభిస్తాయి. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** చిరు వ్యాపారులకు సామాన్యం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మకరం:** కుటుంబంలో స్వల్ప మనస్పర్థలకు ఆస్కారం. గృహ రుణాలు తీరుస్తారు.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



గుంటూరు తొక్కిసలాట బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేస్తున్న మంత్రులు

# తెలంగాణలో 18 నుంచి రెండో విడత 'కంటి వెలుగు'

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి3:** రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈనెల 18న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కంటి వెలుగు సన్నద్ధతపై గురువారం బిఆర్‌కె భవన్‌లో మంత్రుల ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి కంటి వెలుగు రెండో దశను ప్రారంభించనున్నట్టు హరీష్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్‌కే భవన్‌లో మంత్రులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మంత్రులు జగదీష్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకరరావుతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ ఇతర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. బీఆర్‌కే భవన్ నుంచి మంత్రులు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఇతర జిల్లాల నుంచి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్లు,వైద్య, ఆరోగ్య శాఖతోపాటు ఇతర శాఖల అధికారులు వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగు ముగిసిన అనంతరం ఈ నెల 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాప్తంగా రెండో దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని మంత్రి హరీష్ తెలిపారు. నివారించతగిన అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ప్రపంచంలోనే నిర్దేశిత కాలంలో పెద్ద సంఖ్యలో కంటి పరీక్షలు నిర్వహించి, మొదటి దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం విజయవంతం చేసిందని, 1.54 కోట్ల మందికి స్క్రీనింగ్ చేసి 50లక్షల కళ్లద్దాలు ఇచ్చామన్నారు. అదే స్ఫూర్తితో రెండో దఫా కంటి వెలుగు ప్రారంభిస్తున్నామని, గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు కేంద్రంగా ఎక్కడికక్కడే కంప్యూటరీకరణ పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన యంత్ర పరికరాలను జిల్లాలకు సరఫరా చేశామని, మిగిలిన జిల్లాలకు రెండు, మూడు రోజుల్లో పంపిణీ చేయనున్నట్టు మంత్రి వీడియోకాన్ఫరెన్స్ లో తెలిపారు.

మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం 8 నెలలు జరిగిందని, రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం వంద వర్కింగ్ డేస్‌లలో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం కంటి వెలుగు కార్యక్రమంలో గతం కంటే టీమ్‌లు పెంచామని, మొదటిసారి 827 బృందాలు పనిచేస్తే, ఇప్పుడు 1500 ఏర్పాటు చేసిందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపుల నిర్వహణ ఉంటుందని, మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 8 మంది వైద్య సిబ్బంది ఉంటుందని తెలిపారు. ఒక అప్టోమెట్రిస్ట్, ఒక సూపర్‌వైజర్, ఇద్దరు ఏఎన్ఎం,ముగ్గురు ఆశా వర్కర్లు, ఒక డీఈవో ఉంటారన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ పరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తామని,ఇందులో 30లక్షల రీడింగ్ గ్లాసెస్, 25లక్షల ప్రిస్క్రిషన్ గ్యాసెస్ ఉంటాయని, పరీక్షలు చేసిన నెల రోజుల్లోపే ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం అమలు కోసం రూ.200 కోట్లు మంజూరు చేసిందని, రోజువారీ వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈనెల 12లోగా అన్ని జిల్లాల్లో మంత్రుల నేతృత్వంలో కంటి వెలుగు సమావేశాల ఏర్పాటు చేయాలని, అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్‌లోనూ పూర్తి చేసి షెడ్యూల్ పంపిణీ చేయాలని, రేషన్ షాపుల్లో,గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో క్యాంప్స్ నిర్వహణ తేదీలు ప్రచేరించాలని ఆదేశించారు.

పరీక్షలు చేసుకోవడం మిస్ అయిన వారీ కోసం కూడా మళ్లీ ఏర్పాటు చేయాలని, స్టేట్ లెవల్ 10 క్వాలిటీ కంట్రోల్ టీమ్‌లు,జిల్లాకు ఒక క్వాలిటీ కంట్రోల్ టీమ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. 929 వైద్యులను కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నియమించుకున్నామని, ఇతర ఆరోగ్య సేవలకు ఎలాంటి అంతరాయ కలగకుండా ఉంటుందన్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 66.57 కోట్లు
మరణాలు-67 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 134
మరణాలు - 0

**తెలంగాణలో**
తాజా కేసులు- 8
మృతులు -0

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:03/01/23

DAY - SINGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 858794
2nd Prize Rs.7000/- 91004
3rd Prize Rs.3500/-
02059 06567 15697 17640 18704
28626 35713 41313 60124 83852
4th Prize Rs.200/-
2427 2842 3381 4123 4651 5120 5475
7881 9031 9914
5th Prize Rs.100/-
0299 0874 3843 4648 6015 6165 7491
7581 7591 9670
6th Prize Rs.50/-
0079 1570 3234 4457 6040 7798 9301
0343 1763 3256 4578 6233 8003 9488
0357 1914 3479 4706 6693 8054 9578
0436 1995 3775 4865 6791 8115 9581
0449 2007 3893 4948 6888 8143 9653
0454 2033 3924 5023 6980 8273 9721
0519 2131 3967 5067 7012 8318 9741
0553 2262 4003 5154 7112 8409 9943
0715 2440 4031 5214 7127 8410 9968
0799 2492 4139 5422 7131 8523 9978
0871 2557 4209 5500 7216 8905
1012 2677 4236 5667 7259 9138
1157 2752 4272 5766 7319 9198
1432 2989 4309 5963 7516 9233
1494 3120 4319 5987 7638 9295

DAY - KUIL SERIES Dr No:168
1st Prize Rs.100000/- 983247
2nd Prize Rs.7000/- 16427
3rd Prize Rs.3500/-
03869 29078 48510 50474 50590
54879 68560 75592 77512 88079
4th Prize Rs.200/-
0950 1379 1781 2222 2741 3552 5147
5503 6756 9526
5th Prize Rs.100/-
0381 0570 1663 2855 3944 4142 4880
5249 6485 6582
6th Prize Rs.50/-
0141 1695 3391 4302 5647 7024 8579
0305 2196 3413 4409 5701 7066 8600
0312 2250 3587 4450 5743 7275 8604
0336 2286 3595 4638 6043 7682 8612
0382 2356 3599 4965 6166 7702 8944
0629 2549 3645 4995 6220 7779 9030
0740 2708 3651 5111 6259 7780 9183
0768 2757 3697 5117 6339 7944 9389
0892 2808 3715 5243 6382 7997 9447
0927 2834 3853 5422 6489 8025 9896
0988 3006 3876 5466 6754 8115
1199 3021 3881 5475 6776 8337
1214 3064 3930 5480 6820 8389
1483 3096 4197 5500 6868 8546
1520 3376 4247 5531 6961 8550

## ROSA DEER SUPER TUESDAY
DrawDate on:03/01/23

DAY - ROSA SERIES Dr No:168
1st Prize Rs.100000/- 612315
2nd Prize Rs.7000/- 64712
3rd Prize Rs.3500/-
04570 09332 29635 37615 50267
59632 64483 77245 92771 95796
4th Prize Rs.200/-
0869 2244 4170 4926 4974 5971 6343
6758 7080 8372
5th Prize Rs.100/-
0201 0445 0467 1220 2998 6481 7014
7643 8598 8723
6th Prize Rs.50/-
0016 2087 3270 4614 6011 7481 9054
0017 2176 3306 4617 6083 7596 9196
0078 2188 3517 4695 6096 7605 9329
0144 2289 3537 4699 6161 7734 9370
0300 2493 3605 4722 6163 7885 9703
0439 2585 3730 4867 6183 7907 9715
0468 2622 3775 4922 6615 8182 9783
0478 2702 3870 4995 6675 8186 9824
0594 2716 3907 5040 6818 8198 9868
0705 2873 3951 5298 6843 8436 9996
0785 2990 4125 5501 6855 8547
1013 3050 4262 5614 7006 8606
1554 3093 4360 5639 7036 8890
1619 3130 4515 5899 7224 8919
1864 3140 4525 5997 7377 8982

DAY - DEER SERIES Dr No:168
1st Prize Rs.100000/- 975729
2nd Prize Rs.7000/- 28879
3rd Prize Rs.3500/-
04330 06615 29916 32018 33271
44855 45221 63792 83941 92180
4th Prize Rs.200/-
0800 1791 2898 2931 5250 6068 6476
9385 9484 9959
5th Prize Rs.100/-
1147 2900 4503 4931 5608 5964 6516
7070 7379 7694
6th Prize Rs.50/-
0134 1613 2895 4910 6277 7748 9063
0174 1623 2896 5017 6486 7791 9152
0197 1649 3250 5156 6590 7875 9188
0233 1664 3257 5160 6667 7909 9355
0399 1891 3298 5383 6862 8116 9444
0442 1963 3337 5445 6914 8320 9469
0573 2024 3416 5518 7014 8428 9509
0593 2150 3463 5676 7116 8611 9585
0676 2188 3484 5717 7224 8619 9823
0912 2336 3561 5727 7359 8634 9899
0918 2412 3934 5736 7362 8713
1002 2414 4088 5788 7525 8857
1513 2432 4458 5789 7596 8860
1519 2782 4534 5978 7655 8981
1577 2876 4695 6081 7727 9002

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:03/01/23

DAY - THANGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 226242
2nd Prize Rs.7000/- 95117
3rd Prize Rs.3500/-
17782 19175 25590 28777 30998
32272 49962 77331 90128 98167
4th Prize Rs.200/-
2029 2621 3006 4048 5110 5175 5203
8198 9096 9880
5th Prize Rs.100/-
0068 1113 1670 3305 3990 5527 6269
6507 6990 8840
6th Prize Rs.50/-
0034 1730 2693 3957 5279 7513 9119
0112 1825 2816 4135 5392 7637 9136
0231 1844 2829 4140 5467 7662 9199
0288 1951 2839 4168 5492 7706 9244
0333 1990 2901 4207 5543 7768 9373
0361 2075 3294 4330 5643 8267 9530
0394 2134 3373 4432 6020 8337 9601
0419 2417 3437 4437 6224 8400 9756
0484 2459 3467 4616 6309 8442 9793
0636 2502 3477 4867 6322 8693 9924
0738 2542 3568 4955 6560 8722
0778 2566 3572 4965 6799 8733
0912 2591 3599 5017 7079 8785
1008 2619 3809 5120 7248 8876
1058 2631 3883 5191 7482 8977

DAY - VAIRAM SERIES Dr No:27
1st Prize Rs.50000/- 664738
2nd Prize Rs.7000/- 14135
3rd Prize Rs.3500/-
01162 01742 20882 30560 37533
45926 63608 65656 74713 78451
4th Prize Rs.200/-
0813 1383 1788 2453 3389 6133 6216
6717 7404 7557
5th Prize Rs.100/-
0707 1609 1985 2815 4786 6496 6854
8286 8709 9837
6th Prize Rs.50/-
0036 1502 3051 4526 5425 6892 8343
0093 1894 3107 4541 5528 7013 8353
0212 1920 3493 4708 5574 7048 8422
0320 1935 3518 4778 5827 7181 8511
0346 2123 3563 4825 5875 7261 9056
0385 2147 3584 4925 6001 7604 9252
0573 2157 3611 4961 6006 7644 9304
0574 2160 3658 4999 6101 7662 9377
0724 2202 3697 5033 6248 7716 9619
0725 2387 3798 5058 6269 7766 9875
0832 2395 3837 5128 6288 7914
0965 2413 3914 5185 6356 7994
1018 2525 4068 5301 6592 8063
1086 2728 4203 5337 6594 8121
1164 3009 4496 5406 6755 8306

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:03/01/23

DAY - NALLANERAM SERIES Dr No:168
1st Prize Rs.50000/- 512306
2nd Prize Rs.7000/- 45653
3rd Prize Rs.3500/-
04819 18426 28612 30216 57802
59159 62529 67227 70442 95790
4th Prize Rs.200/-
3793 4732 5098 5170 5329 6004 6166
8105 8193 8963
5th Prize Rs.100/-
1141 1673 2301 5417 5735 6581 6803
7314 8091 9778
6th Prize Rs.50/-
0061 1881 3388 5007 6303 7703 9099
0302 1899 3454 5014 6339 7777 9185
0422 1904 3687 5160 6389 7884 9218
0630 2021 3756 5182 6628 7929 9300
0644 2038 3910 5202 6646 8110 9328
0663 2064 3932 5303 6649 8127 9427
0702 2102 4063 5348 6714 8207 9539
0819 2220 4064 5433 7014 8260 9672
0926 2229 4072 5483 7085 8265 9804
1044 2544 4210 5879 7140 8365 9875
1231 2645 4313 5969 7244 8517
1247 2834 4430 6030 7306 8546
1422 3177 4551 6035 7439 8589
1486 3298 4650 6174 7471 8624
1551 3380 4943 6236 7550 8645

DAY - MANI SERIES Dr No:27
1st Prize Rs.50000/- 299557
2nd Prize Rs.7000/- 65221
3rd Prize Rs.3500/-
15107 19089 30094 50403 50484
61269 74484 80542 82703 99533
4th Prize Rs.200/-
0685 1786 2552 5895 6227 6451 6862
7914 8003 8828
5th Prize Rs.100/-
0016 2152 2502 3134 5967 6429 6494
7031 7245 7392
6th Prize Rs.50/-
0163 1297 3409 4520 6306 7770 8838
0203 1425 3675 4692 6327 7983 8941
0375 1623 3746 4954 6554 8216 9035
0420 1893 3803 5009 6577 8406 9188
0559 2150 3829 5023 6638 8446 9493
0740 2249 3893 5089 6720 8595 9501
0743 2303 3909 5208 6748 8597 9503
0773 2400 3921 5451 6899 8616 9648
0787 2434 4013 5525 6915 8692 9698
0922 2457 4070 5528 6964 8699 9725
0984 2603 4249 5564 7022 8727
0995 2701 4366 5615 7236 8742
1077 2826 4402 5683 7265 8786
1178 3249 4415 5882 7371 8813
1239 3317 4463 5989 7495 8826

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:03/01/23

DAY - KUMARAN SERIES Dr No:168
1st Prize Rs.50000/- 939604
2nd Prize Rs.7000/- 33396
3rd Prize Rs.3500/-
03710 05326 17580 27545 42079
49309 59607 64040 80622 82058
4th Prize Rs.200/-
0368 1349 4380 6021 7826 8803 9107
9287 9524 9770
5th Prize Rs.100/-
0771 1289 1844 2890 4409 7316 8521
8674 9334 9565
6th Prize Rs.50/-
0001 1572 3081 4473 6010 7866 9206
0161 1630 3368 4512 6186 7923 9456
0203 1703 3386 4562 6298 7988 9529
0315 1726 3393 4566 6369 8056 9548
0543 1823 3575 4683 6449 8157 9634
0815 1863 3691 4734 6507 8189 9648
0886 1866 3699 4748 6552 8415 9897
1017 2080 3784 4782 6562 8488 9914
1033 2259 3794 4801 6724 8649 9923
1157 2374 3937 4883 6780 8771 9953
1206 2436 4137 4892 6980 8798
1212 2637 4153 4951 7555 8813
1297 2753 4211 5102 7589 8814
1365 2883 4254 5338 7753 8821
1535 3019 4402 5680 7766 9112

DAY - VISHNU SERIES Dr No:168
1st Prize Rs.50000/- 756930
2nd Prize Rs.7000/- 43268
3rd Prize Rs.3500/-
18504 20381 22392 28324 30889
44525 65523 76929 80107 82448
4th Prize Rs.200/-
0426 0582 2493 2610 3204 3396 4624
5517 8497 9701
5th Prize Rs.100/-
0999 3149 4229 5246 6862 9019 9159
9309 9994 9995
6th Prize Rs.50/-
0053 1679 3189 4196 5697 7513 8925
0144 1794 3235 4226 5713 7684 8966
0361 1843 3309 4261 5930 7687 9067
0409 1874 3319 4517 5964 7897 9123
0427 2015 3328 4753 5988 7927 9210
0629 2187 3333 4781 5999 8009 9476
0815 2199 3352 4927 6053 8226 9522
0847 2267 3415 4969 6170 8292 9534
0912 2424 3659 5011 6199 8305 9575
0955 2548 3700 5111 6352 8346 9796
0961 2576 3979 5512 6421 8431
1076 2629 4092 5627 6649 8463
1543 2801 4137 5639 6924 8530
1547 2823 4143 5653 6991 8700
1596 3181 4160 5654 7004 8878

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:03/01/23

SWARNALAXMI SERIES Dr No:168
1st Prize Rs.50000/- 532348
2nd Prize Rs.7000/- 76116
3rd Prize Rs.3500/-
19370 21213 32126 43748 54525
54848 65396 76902 87214 98413
4th Prize Rs.200/-
0962 1066 1483 1791 4567 7633 8460
8482 8735 9314
5th Prize Rs.100/-
1161 1450 1494 1773 4021 4056 4163
4434 5792 7934
6th Prize Rs.50/-
0071 1868 3266 4361 6151 7793 9303
0414 1897 3304 4396 6165 7979 9346
0573 1946 3363 4497 6529 8027 9409
0943 1998 3405 4692 6671 8033 9446
1003 2001 3552 4714 6693 8120 9449
1013 2093 3661 4807 6699 8372 9460
1148 2099 3738 5033 6802 8379 9539
1325 2131 3751 5183 6963 8525 9581
1368 2166 3811 5348 7062 8571 9667
1432 2333 3957 5362 7105 8615 9950
1717 2414 3975 5381 7113 8977
1737 2427 3995 5414 7205 8978
1777 2944 4031 5655 7296 8979
1803 3028 4162 5742 7526 9109
1832 3198 4319 6138 7769 9146

DAY - LION SERIES Dr No:27
1st Prize Rs.50000/- 386108
2nd Prize Rs.7000/- 75390
3rd Prize Rs.3500/-
18349 29124 29719 31617 42422
53828 64400 86456 86877 97601
4th Prize Rs.200/-
1043 2642 3413 3470 5092 5514 7335
7728 7915 9743
5th Prize Rs.100/-
0665 1868 2597 2819 4501 4582 5597
6143 6369 9896
6th Prize Rs.50/-
0204 1620 2793 4642 6208 7262 8896
0208 1743 2863 4664 6347 7322 8931
0237 1767 2888 4686 6385 7369 9068
0357 1808 2926 5179 6416 7495 9101
0397 1874 3045 5215 6454 7545 9108
0504 2025 3055 5402 6502 7878 9113
0746 2038 3061 5678 6515 7948 9142
0917 2096 3494 5716 6709 8008 9427
1061 2172 3523 5753 6860 8116 9462
1124 2189 3817 5810 6916 8147 9528
1144 2392 3916 5902 6991 8240
1215 2567 4134 5991 7053 8277
1257 2637 4198 6061 7059 8617
1373 2716 4467 6089 7060 8747
1399 2719 4630 6171 7112 8761

# దళిత యువకుల్ని చంపినా కావలిలో దిక్కులేదా?

## విచారిస్తున్నాం..చూస్తున్నాం, చేస్తున్నామంటే ఎలా!!: డిఎస్పీతో మాజీ మంత్రి సోమిరెడ్డి వాగ్వాదం



డిఎస్పీతో మాజీ మంత్రి సోమిరెడ్డి వాగ్వివాదం

**కావలి(నెల్లూరు), జనవరి 3 ప్రభాతవార్త:** దళిత కులానికి చెందిన పసిబిడ్డ గోచిపాతల తేజను అతి దారుణంగా, కిరాతకంగా దాడిచేస్తున్న దృశ్యాన్ని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి డిఎస్పీ వెంకట రమణను మాజీ మంత్రి సోమిరెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రలు టిడిపి నేతలతో కలిశారు. దగదర్తి మండలం ఉలవపాళ్ళ పెట్రోలు బంకు వద్ద దళిత యువకుడు గోచి పాతల తేజాపై వైసిపి నేత మహేష్‌నాయుడు చేసిన అమానుషదాడిలో 307 కేసు నమోదు చేసి ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని సోమిరెడ్డి ప్రశ్నించారు. కావలి ప్రాంతంలో దళితులను అన్యాయం జరిగితే దిక్కులేదా అని ఆయన ప్రశ్నించారు. కావలి డిఎస్పీ వెంకట రమణ సమాధానం చెబుతూ 'విచారిస్తున్నాం, కేసు నమోదు చేశాం, చేస్తున్నాం, చూస్తున్నాం' అని చెప్పడంతో మాజీ మంత్రి సోమిరెడ్డి మండిపడ్డారు. తేజాపై చేసిన దాడి దృశ్యాలు భారీ స్థాయిలో వైరల్ అయితే మీరు చేస్తున్నాం, చూస్తున్నామంటే ఏమి మాట్లాడాలో అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావలి నియోజకవర్గంలో నిన్న గోచిపాతల తేజ, మొన్న పైడి హర్ష సంఘటనలలో ఇప్పటికి దోషుల్ని అరెస్ట్ చేయకుండా మీనమేషాలు లెక్కపెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. మీ పోకడలు చూస్తుంటే ఎప్పుడు ఇక్కడి నుంచి లేచిపోతారా అన్నట్లుగా వుందని ఏ మాత్రం బాగులేదని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సారీ మీ పోకడలు నాకు నచ్చ లేదు వస్తా' అంటూ ఆవేశంగా అక్కడి నుండి లేచి సోమిరెడ్డి వెళ్లిపోయారు. అనంతరం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మాట్లాడుతూ పైడి హర్ష వరకు జరిగిన సంఘటనలపై ప్రశ్నించేందుకు డిఎస్పీ కార్యాలయానికి రాలేదన్నారు. గత డిఎస్పీ పోకడలపై నమ్మకం లేక రాలేదన్నారు. మీకేదో పెద్ద మనిషి అనుకొని దళిత యువకులు పైడి హర్ష, గోచిపాతల తేజ సంఘటనలపై న్యాయం చేస్తారన్న భావనతో ఈ రోజు డిఎస్పీ కార్యాలయం మెట్లు ఎక్కడం జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే, పోలీసుల వేధింపులు తాళలేక పైడి హర్ష పురుగు మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. కావలి ప్రభాకర్ నాయుడు వైద్యశాలలో హర్ష పరిస్థితిని పరిశీలించేందుకు రావడం జరిగిందన్నారు. తన సమక్షంలో పోలీసులు ముందుగానే ఒక కాగితం రాసుకొని బాధితుడి చేత సంతకం పెట్టించుకోవాలని చూడడం తాను గమనించి మండిపడటం జరిగిందన్నారు. పైడి హర్ష బాగుండాలని కోరుకున్నామే తప్ప అపస్మారకస్థితిలో వున్న ఆయనను తీసుకొని ధర్నాలు, రాస్తారోకోలు చేయలేదన్న విషయాన్ని మీకు చెప్పడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో వీడియో బయటకు వచ్చినా పోలీసులు ఎటువంటి కేసులు నమోదు చేయలేదన్నారు. పైడి హర్ష చెన్నై అపోలో వైద్యశాలలో వెంటిలేటర్‌పై వున్నాడన్నారు. ఈ దారుణ సంఘటన నుంచి తేరుకోకముందు ఉలవపాళ్ళ దగ్గర మరో దళిత యువకుడు తేజపై జరిగిన దాడి వీడియో వైరల్ అయితే ఇప్పటి వరకు 307 కేసు పెట్టి వైసిపి నేత మహేష్ నాయుడిని అరెస్ట్ చేయకపోవడం ఎంతో బాధాకరమన్నారు. వైసిపి నేతలు దాడులు చేస్తే పెట్టీ కేసులు పెడుతున్నారని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అరిస్తే, తోస్తే 307 కేసులు పెడుతున్నారని ఇది ఎంతవరకు సమంజసమని బీద రవిచంద్ర ప్రశ్నించారు. టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు మాట్లాడుతూ ఏ తప్పు చేయని పైడి హర్షాపై రౌడీషీట్ ఓపెన్ చేసి రోజూ పదిసార్లు స్టేషన్‌కి రమ్మని పోలీసులు వేధించారన్నారు. వైసిపి నేత మస్తాన్ సుకుమార్‌రెడ్డిపై పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారని ఏ రోజైనా ఆయనను పోలీస్ స్టేషన్‌కు పిలిచారా ఏమిటీ ఈ వివక్షత అని ప్రశ్నించారు. దళితుడుకు ఒక న్యాయం, రెడ్డికి ఇంకొక న్యాయమా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సోమిరెడ్డి పట్ల డిఎస్పీ తీరును మాజీ మంత్రి పరసా వెంకటరత్నం ఖండిస్తూ తీవ్ర స్థాయిలో డిఎస్పీ ముందు కేకలు వేసి గందరగోళం సృష్టించారు.

## ప్రజల భద్రత కోసమే సభలు, ర్యాలీల నిర్వహణపై కీలక నిర్ణయం: ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల భద్రత కోసమే ఏపీ ప్రభుత్వం సభలు, ర్యాలీల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ నిర్ణయం తమ పార్టీతో సహా అన్ని రాజకీయ పక్షాలకు వర్తిస్తోందని, అందులో వివక్ష లేదన్నారు. రాబోయే రోజుల్లో నిబంధనలకు అనుగుణంగానే సభలు జరుపుకోవాలని చెప్పారు. షరతులు ఉల్లంఘిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళ వారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ రోడ్లపై సభలు,ర్యాలీల నిషేధం,ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఎంపిక చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. రోడ్లపైకాకుండా గ్రౌండ్‌లో సభలు జరుపుకోవచ్చునన్నారు. కేవలంప్రజల భద్రతకు పరిమితులు విధించలేదన్నారు. ఇది అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ కూడా నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. చంద్రబాబు సభలో జనంచనిపోతున్నారు. కందుకూరు, గుంటూరులో ఏం జరిగిందో చూసామన్నారు. చంద్రబాబు అమాయకుల ప్రాణాలు తీసారన్నారు. కందుకూరు, గుంటూరుల్లో ఆయన అనుసరించిన విధానంవలనే ఇది జరిగిందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం రాష్ట్రంలో రహదారులపై బహిరంగ సభలు, ర్యాలీలను ప్రభుత్వం నిషేధించిందన్నారు. ఇది సముచిత నిర్ణయం అన్నారు. తమ పార్టీతో సహా అన్ని పార్టీలకువర్తిస్తుందన్నారు. దీన్నికొందరు పనికిమాలిన వాళ్లు తప్పుపడుతున్నారన్నారు. ప్రభుత్వం ఏనిర్ణయమైన ప్రజామోద్యంగా ఉండేవిధంగా తీసుకుంటుందన్నారు.

## ఉద్యోగులకు ఇబ్బందికరంగా ముఖ ఆధారిత హాజరు

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ ఆధారిత యాప్ ద్వారా హాజరు నమోదు ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారింది. ఏపీ ప్రభుత్వం ముఖ ఆధారిత హాజరును దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు విస్తరించింది. ఈ విధానం ఇప్పుడు ఏపీ సచివాలయంతో సహా హెచ్‌వోడి కార్యాలయాలు, జిల్లా కలెక్టర్లు. ఇతర జిల్లా కార్యాలయాల వరకు విధానం అమలులోకి వచ్చిన తొలిరోజు యాప్‌లో హాజరు వేసారు. అయితే పూర్తి స్థాయిలో ఫేస్ రికగ్నిషన్ సిస్టం యాప్ ద్వారా హాజరు నమోదు కాలేదు. ఈ రోజు ఉదయం 10గంటలకే కార్యాలయాలకు చేరుకున్న ఉద్యోగులు యాప్ డౌన్‌లోడ్ చేసేందుకు ప్రయత్నించారు. ఏపీసీఎఫ్ఎస్ఎస్ సర్వర్‌పై ఒత్తిడి పెరగటంతోపాటు నెట్‌వర్క్ సమస్యవల్ల కొన్ని చోట్ల యాప్‌డౌన్‌లోడ్ ఆలస్యమైంది. ఫలితంగా తొలిరోజు ఆలస్యంగానే హాజరు నమోదైంది. పలు కార్యాలయాల్లో ఉన్నతాధికారులు. జిల్లా కలెక్టర్లు. ఉద్యోగులకు యాప్ ద్వారా హాజరు నమోదు చేసే అంశంపై అవగాహన కల్పించారు. సాంకేతిక సమస్య వల్ల యాప్ డౌన్‌లౌడ్ చేసుకోలేని ఉద్యోగులు తిరిగి రిజిస్టర్‌లోనే హాజరు నమోదు చేసారు. ఏపీ సచివాలయం, హెచ్‌వోడి కార్యాలయాల్లోను ఉద్యోగులు 10గంటలకే హాజరు నమోదు చేసారు. జిల్లా కలెక్టరేట్లు, ఇతరజిల్లా కార్యాలయాల్లో కొన్నిచోట్ల ఇబ్బందులు తలెత్తాయి. సాంకేతిక సిబ్బంది సాయంతో వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నించారు. మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లోని ఉద్యోగులు జనవరి 16నుంచి మొబైల్ యాప్ ద్వారానే హాజరు నమోదు చేయాలని ఆదేశించింది.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న ఎంఎల్‌సి కడియం శ్రీహరి, మహిళా కమిషన్ చైర్మెన్ సునీత లక్ష్మారెడ్డి

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో తెలంగాణ అతిథులు

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాలహస్తీశ్వరాలయానికి మంగళవారం తెలంగాణాకు చెందిన ప్రముఖులు విచ్చేసారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్‌మేరకు దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ వికె సాగర్ బాబు ఆదేశాలతో అధికారులు స్వాగతం ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్నన కాలసర్పదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. ముఖ్యంగా తెలంగాణకు చెందిన ప్రముఖులు ఇక్కడి శివయ్య సేవలో పాల్గొన్ని పూజలు జరిపించుకుంటున్నారు. అలాగే పొరుగున ఉన్న కర్నాటక, తమిళనాడు నుంచి తండోపతండాలుగా అతిథులు హాజరై కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ప్రస్తుత ఎంఎల్‌సి కండియం శ్రీహరి కుటుంబసభ్యులతో వచ్చారు. ఆయన ఇక్కడ నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఆలయాధికారులు వెంటనే ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక విఐపిలకు అందించే అవకాశంలో భాగంగా ప్రత్యేక పూజల టిక్కెట్లును కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద పూజలు జరిపించారు. కాగా తెలంగాణ మహిళా కమిషన్ చైర్మెన్ సునీత లక్ష్మిరెడ్డి శ్రీకాళహ స్తీశ్వరుని సేవలకు వచ్చారు. దక్షిణ గోపురం వద్ద వేదపండితులచే స్వాగతంపలికిన అధికారులకు తాము రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. అధికారులు వెంటనే ఆమెకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాట్లు చేసారు. తరువాత అతిథులకు స్వామి అమ్మవార్ల ఆలయం వద్ద అంతరాలయం దర్శనం ఏర్పాటు చేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందించారు. దేవస్థానం తరుపున స్వామి అమ్మవార్ల చిత్ర పటాలను అందించారు. వారికి ఏర్పాట్లును ఎఇఓ ప్రసాద్ పర్యవేక్షించారు.

# కోటి రూపాయల ప్రభుత్వ భూమి కబ్జా?

## ప్రజా అవసరాల కోసం వదిలిన స్థలంపై కన్ను

## పూసలవాడ పాఠశాల పరిధిలో కబ్జా?

## పేదవాడు సెంటు స్థలం ఆక్రమిస్తే చర్యలు

## ఎకరాల కొద్దీస్థలాలు ఆక్రమిస్తున్నా పట్టించుకోని అధికారులు

## హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటుచేయని వైనం

**బద్వేలు, జనవరి3 ప్రభాతవార్త :** గోపవరం మండలం మడకలవారిపల్లె పరిధిలో ప్రజాఅవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాకు గురవుతున్నా పట్టించుకునే నాథుడేలేరు. ఆర్డీవో వెంకట రమణ బాధ్యతలు చేపట్టాక కబ్జాలన్నీ అరికట్టామని, ప్రభుత్వ ఆస్థులను కాపాడారని అనుకుంటున్న తరుణంలోనే ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం అని, ఇల్లు లేని నిరుపేదలు ఒక్క సెంటు స్థలం ఆక్రమిస్తే క్రింది స్థాయి సిబ్బంది నుండి అధికారుల వరకు ఆగమేఘాల మీద పరుగులు పెట్టి వారిపైన లేనిపోని చర్యలు తీసుకుంటామని భయభ్రాంతులకు గురిచేస్తారు. అదే ఎకరాల కొద్దీ భూ కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తున్నా పట్టించుకునే నాథుడే లేరు. మడకలవారిపల్లె పరిధిలోని పూసలవాడ పాఠశాల



లేఅవుట్‌లో ప్రభుత్వ స్థలంగా కనపడుతున్న దృశ్యం, ఆక్రమించిన ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్న దృశ్యం

క్రింది భాగంలో సర్వే నెంబర్ 988 లో ప్రజా అవసరాల కోసం వదిలిన 12 సెంట్ల స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమిస్తే ఇంత వరకూ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, దాదాపు కోటి రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే లేరని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో అధికారులు లేఅవుట్లు వేసి పేదలకు పట్టాలు ఇచ్చేటపుడు ప్రజా అవసరాలైన బడి, గుడి, ఇతర సౌకర్యాల కోసం స్థలం వదలడం ఆనవాయితీగా ఉండేది. అలా స్థలాలు వదిలిన తరువాత వాటి స్థానంలో బడి గానీ, గుడి గానీ నిర్మించుకునే అవకాశం ఉండేందుకు ఏర్పాటు చేశారు. కానీ కబ్జాదారుల కనుసైగల్లో ప్రజా అవసరాల కోసం వదిలిన స్థలాలన్నీ పూర్తిగా కబ్జాకు గురయ్యాయి. సర్వే నెంబర్ 988 లో దాదాపు 12 సెంట్ల స్థలం కోటి రూపాయలు విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా ఏ అధికారి పట్టించుకోలేదు. నిత్యం గ్రామ కట్టుబడిదారులు, సచివాలయ సిబ్బంది, విఆర్వోలు, ఆర్ఐలు, తహసీల్దారు పర్యవేక్షణ జరుగుతున్నాయని చెప్పుకొచ్చే వీరికి ఇలాంటి ప్రభుత్వ స్థలాలు ఎందుకు కనపడడం లేదు. ఇలా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ రోజు బద్వేలు, గోపవరం మండలాల్లో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ ఆస్థులన్నీ కబ్జాదారుల హస్తగతం చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏ ఒక్కరికీ నోటీసులు ఇచ్చిన దాఖలాలు లేవు. ఇదిలా ఉంటే ప్రభుత్వ స్థలం అని తెలిసి కూడా అధికారులు హెచ్చరిక బోర్డులు ఎందుకు ఏర్పాటు చేయరు. కబ్జాదారులకు అధికారులే సహకారం అందించినట్లుగా దర్జాగా కబ్జాలు చేస్తున్నారని, వీటిపైన చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడకపోయినా ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఈ స్థలాలు ఉపయోగపడేవి. కానీ ఆక్రమణదారులు, కబ్జాదారులు ఆక్రమణలు ప్రారంభించాక ఒక్కసెంటు స్థలం కనపడకుండా పోయిందని పేర్కొంటున్నారు. ఎన్నో కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్థులు బద్వేలు, గోపవరం మండలా ల్లో కబ్జాకు గురయ్యాయంటే ఎవరి నిర్లక్ష్యం. కబ్జాదారుడైన వ్యక్తి ఎవరో ఒకరి అండ దండలతో కబ్జాలకు పాల్పడుతూ అధికారులకు మామూళ్లు ఇచ్చుకుంటూ వెళుతుండడం వల్లే ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాకు గురయ్యాయి. ఈరోజు మడకలవారిపల్లె గ్రామ పొలాల్లోని సర్వే నెంబర్ 988లో 12 సెంట్లు స్థలం ఆక్రమించుకుంటున్నా అధికారులు చూస్తున్నారంటే తప్పంతా అధికారులదే అని ప్రజలు గగ్గోలుపెడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడండి బాబోయ్ అని మొత్తుకున్నా పట్టించుకునే నాధుడే లేరని మండిపడుతున్నారు. అధికారులు వస్తున్నారు, పోతున్నారు కానీ వారు బాధ్యతగా ప్రభుత్వ ఆస్తులను కాపాడడానికి దృష్టిపెట్టలేదనే ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులుఏర్పాటు చేయకపోతే భవిష్యత్తులో మరికొన్ని ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు గురయ్యే అవకాశాలు లేకపోలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# విలువలు విశ్వసనీయత 'అనంత' మార్గం

## నేటితరం నేతలకు స్ఫూర్తి ప్రదాత అనంత వెంకటరెడ్డి

## తొలితరం సాగునీటి ప్రాజెక్టుల పోరాట యోధుడు

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా జిల్లాలో చెరగని ముద్ర

## రేపు అనంత వెంకటరెడ్డి 23వ వర్ధంతి



**అనంతపురం సిటీ, జనవరి 3 ప్రభాతవార్త:** విలువలు విశ్వసనీయతలు తన రాజకీయ జీవితంలో చివరి వరకు కొనసాగించి దివంగత నేత అనంత వెంకటరెడ్డి నేటి తరం నేతలకు స్ఫూర్తి ప్రధాతగా నిలుస్తున్నారు. జిల్లా రాజకీయాలలో స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపిగా సేవలు అందించిన ఏకైక నాయకుడు అనంత వెంకటరెడ్డి మాత్రమే కావడం విశేషం. అనంతపురం జిల్లా రాజకీయాలలో, జిల్లా అభివృద్ధిలో, సాగునీటి సాధనలో దివంగత నేత అనంత వెంకటరెడ్డి స్థానం చిరస్మరణీయంగా నిలుస్తోంది. అనంత వెంకటరెడ్డి 23వ వర్ధంతి కార్యక్రమం గురువారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన జీవిత విశేషాలు జిల్లా అభివృద్ధికి దివంగత నాయకుడు అనంత వెంకటరెడ్డి చేసిన సేవలను గుర్తు చేసకుంటూ అనంత వెంకటరెడ్డి 1921 జులై 1న అనంతపురం జిల్లాలో జన్మించారు. గుంటూరులోని హిందూకళాశాలలో బిఎ చదివి, కర్ణాటక రాష్ట్రంలోని బల్గాంలో న్యాయ విద్య అభ్యసించారు. విద్యార్థి దశలోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధునిగా సేవలు అందించారు. అనంతరం అనంతపురం నగరంలో న్యాయ వృత్తిని ప్రారంభించి 35 సంవత్సరాల పాటు న్యాయవాదిగా సేవలు అందించి పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా కూడా పని చేశారు. విద్యార్థి దశలో క్రీడల్లో సైతం రాణించి అనేక పథకాలు సాధించారు. భారతజాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా వ్యవహరించి జిల్లా కాంగ్రెస్ కమిటీలో పలు పదవులు చేపట్టి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సైతం పనిచేశారు. ప్రత్యేక ఎన్నికల ద్వారా ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యే, ఎంపిగా సైతం ఎన్నికై చట్ట సభల్లో అనంత గొంతుకలు వినిపించారు. పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన సమయంలో తొలిసారిగా అనంతపురం జిల్లా కరువుపై పార్లమెంట్‌లో గళం విప్పి కరువు నివారణ చర్యల ఆవస్యకతను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. అనంత వెంకటరెడ్డి కృషి ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 6 జిల్లాల్లో దుర్భిక్షప్రాంతం అభివృద్ధి పథకం ఎడారి అభివృద్ధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. అదే విధంగా కరువు నివారణ శాశ్విత పరిష్కారం కోసం అధ్యాయనం చేసేందుకు పార్లమెంట్ సభ్యునిగా జిల్లాలోని పాత్రికేయులను రాజస్థాన్‌లోని జైసల్మేర్ ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. అంతేకాకుండా తాగునీటి ప్రాజెక్టుల సాధనతోనే అనంతపురంజిల్లా కరువు నివారణ సాధ్యం అవుతుందని భావించి సాగునీటి ప్రాజెక్టుల సాధనకోసం పోరాటం చేసిన తొలితరం నేతగా అనంత వెంకటరెడ్డి గుర్తింపు పొందారు. దివంగతముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కృష్ణాజలాలను అందించే హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సులజ స్రవంతి పథకంగా నామకరణం చేశారు. అయితే మహానేత వైఎస్ఆర్ మరణానంతరం అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం హంద్రీనీవా ప్రాజెక్టుకు అనంత వెంకటరెడ్డి పేరు తొలగించగా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే తిరిగి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టుగా పునరుద్ధరించారు. అనంత వెంకటరెడ్డి రాజకీయ వారసునిగానే కాకుండా తండ్రి విలువలను కూడా వారసత్వంగా తీసుకుంటూ తనయులు అనంత వెంకటరామిరెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పలు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా, ప్రస్తుతం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. పార్లమెంట్ సభ్యునిగా అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం పార్లమెంట్‌లో చేసిన అభివృద్ధి తోపాటు నేడు అర్బన్ ఎమ్మెల్యేగా మూడున్నరేళ్ల పాలనలోనే అనంతపురం నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారు. అనంత వెంకటరెడ్డి వర్ధంతిని పురస్కరిం చుకుని గురువారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుటనున్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం రోటరీ పురం వద్ద ఉన్న ఘాట్ వద్ద నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ఆయన తనయులైన అనంత వెంకటరామిరెడ్డి, అనంత పెద్దారెడ్డి, అనంత చంద్రారెడ్డిలు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

# తిరుమల మాడవీధుల్లా శ్రీకాళహస్తీశ్వరుని నాలుగుమాడ వీధులు తీర్చిదిద్దుతాం

## రూ.8కోట్లతో భూగర్భ విద్యుత్ కేబులు

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని మరో ప్రపంచప్రసిద్ది చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని అన్నివిధాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నామని తిరుమలేశుని సన్నిధిలో నాలుగు మాడ తరహాలో శ్రీకాళహస్తిలోని నాలుగు మాడావీధులను తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డివివరించారు. నాలుగుమాడావీధుల్లో రూ. 8కోట్లతో సుమారు రెండున్నర కిలోమీటర్ల మేరకు భూగర్భ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు పనులకు మంగళవారం ఆయన భూమిపూజలు జరిపారు. ఎంతోకాలంగా నాలుగు మాడా వీధుల్లో అండర్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు గురించి ప్రజలు ఎదురు చూసే వారు. ప్రజల కలలు, శాసనసభ్యుని లక్ష్యం నెరవేరిందని చెప్పవచ్చు., 2019లో గెలిచిన తరువాత 2020లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రథోత్సవం సందర్భంగా నాలుగుమాడా వీదుల్లో ఓవీధిలో రథం ఓ విద్యుత్ పోల్ తగిలి ఆగిపోయింది. ఈ సంఘటన తనను కలిచివేసిందన్నారు. అప్పటి నుంచి విద్యుత్ అధికారులతో సంప్రదించామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. ఈ పథకానికి ప్రభుత్వం రూ. 6కోట్లు నిధులు కేటాయించటం శ్రీకాళహస్తి అభివృద్ధిపై ముఖ్యమంత్రికి గల గుర్తింపుకు నిదర్శనమని శాసనసభ్యుడు వివరించారు. మరో రూ. 2కోట్లు దేవాదాయశాఖ మంజూరుకు కోరామని వివరించారు. మహాశివరాత్రి ప్రారంభానికి ముందు 40 రోజుల్లో పూర్తి చేయుటకు కాంట్రాక్టర్‌ను కోరామని ఎంఎల్‌ఏ వివరించారు.

**నాలుగుమాడావీధి ప్రజలు సహకరించాలి:** భూమి పనులకు సంబంధించి ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ప్రతిష్టాత్మక ప్రణాళికలు పట్టణాభివృద్ధికి రూపొందించి అమలు చేస్తున్నామని ఇందుకు నాలుగు మాడా వీధుల్లోని వ్యాపారులు, గృహస్తులు, లాడ్జిల యజమానులు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ అండర్ కేబుల్ మంజూరుకు విద్యుత్ శాఖ అధికారుల తీరు ప్రశంసనీయం అన్నారు. ఈ పనులను పర్యవేక్షించుటకు ప్రత్యేకంగా ఇక్కడ పని చేసిన అనుభవం ఉన్న ఓ ఎఇని కేటాయించారన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయి పోలీసులు సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటి పనులు జరిగే సమయంలో పైప్‌లైన్లు ఎక్కడున్నాయో జాగ్రత్తగా గమనించాలని ఎంఎల్‌ఏ సూచించారు. ఇక వ్యాపారులు పనులు నిర్వహించే వారితో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు గుమ్మడి బాలకృష్ణయ్య, పిజె చంద్రయ్యశెట్టి, మాజీ కౌన్సిలర్లు ఉత్తరాజి శరవణ్‌కుమార్, కంఠా ఉదయ్‌కుమార్ కన్‌స్ట్రక్షన్ డిఈఈ భ్కార్‌నాయుడు, కన్‌స్ట్రక్షన్స్ ఈఈ వాసురెడ్డి, తిరుపతిరూరల్ ఈఈ వాసు రెడ్డి, డిఈఈ సతీష్, ఎఈ చెంచుకృష్ణ, కన్‌స్ట్రక్షన్స్ ఎఈ నాగరాజు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



అండర్ గ్రౌండ్ కేబుల్ పనులకు భూమిపూజ చేస్తున్న మధుసూదన రెడ్డి

# ఆ'మంచి'రాకతో..ఫుల్ జోష్‌లో వైసీపీ క్యాడర్



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** పర్చూరులో వైసీపీకి గెలుపు అంతా తేలిక్కాదు అనేది గతం ఇప్పుడు ఆమంచి రాకతో వైసీపీ క్యాడర్‌లో కొత్త జోష్ కనపడుతోంది. గతంలో వైసీపీకి పర్చూరు ఓ కొరకరాని కొయ్యగా ఉండే పర్చూరు కంచుకోటని బద్దలు కొట్టాలని ఇంఛార్జ్‌గా ఆమంచిని పంపటంతో సమీకరణాల మారి వైసీపీకి విజయావకాశాలు మెరుగయ్యాయి. గతంలో రెండు దఫాలు అభ్యర్థులను ఎన్నికల సమయంలో మర్చటంతో వైసీపీ గెలుపు ముగింట చతికిలపడింది. అందులోనూ ఈ సారి బలంగా పాతుకుపోయిన టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై గెలవడం అంత తేలిక్కాదు అని వైసీపీ అదినాయకత్వం భావిస్తోంది. దీంతో పాటు ప్రతి మండలంలో రెండు వర్గాలు విడిపోయిన క్యాడర్‌ను గాడిన పెట్టడంతో పాటు కలగా మిగిలిన పర్చూరు గడ్డ మీద వైసీపీ జెండా ఎగరేయడానికి వైసీపీ అధిష్టానం పెద్ద వ్యూహమే రచించి ఆమంచి రూపంలో పర్చూరులో గెలుపు గుర్రాన్ని దింపి ఫ్యాన్ స్పీడుగా తిప్పాలని వైసీపీ ప్లాన్ వేసింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బలమైన రాజకీయ నేపథ్యం, అనుచరగణం ఉన్న మాస్ లీడర్ చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచిని పోటీలో నిలపటంతో వైసీపీ అనూహ్యంగా పుంజుకున్నట్లయింది. దీంతో రాబోయే ఎన్నికల్లో పోటీ ఆసక్తికరంగా రసపట్టుగా జరగనుంది. దీంతో ఆమంచి తన చాణక్యంతో పర్చూరు గెలుపు తీరాలు దాటిస్తాడని రాష్ట్ర నాయకత్వం భావిస్తుంది.

**సమీకరణాలు ఇలా:** 2,19,427 ఓటర్లు కల పర్చూరులో కమ్మ సామాజిక వర్గానిదే ఆదిపత్యం. 2014,2019 ఎన్నికల్లో బలమైన కమ్మ అభ్యర్ధిని వైసీపీ పోటీలోకి దింపినా విజయం అందుకోలేకపోయింది. దీంతో ఈ సారి కాపు అభ్యర్థిని నిలిపినట్లయింది. దీంతో కుల సమీకరణాలు మారుతున్నాయి. ఏలాగు ఎస్సీ, ముస్లీం, రెడ్లు సామాజిక ఓటర్లు వైసీపీ వైపు మొగ్గు చూపే అవకాశ ం ఉంది. కాబట్టి బీసీ ఓటర్ల్‌ను ఆకట్టుకుంటే గెలుపు అవకాశాలు మెరుగఅవ్వనున్నాయి. దీంతో పాటు ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సందర్భంలో అధిక సంఖ్యలో మహిళలు వైసీపీ వెంట నడిస్తే ఆమంచి గెలుపు నల్లేరు మీద నడక అవుతుందనేది విశ్లేషకుల అంచనా. ప్రతి మండలంలో రెండు వర్గాలుగా విడిపోయి క్యాడర్‌ను గాడిన పెట్టడంతో పాటు, గతంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని దూరంగా ఉంచి అసంతృప్తి క్యాడర్‌ను కలుపుకొని ముందుండి నడిపిస్తే పర్చూరు గడ్డ ఆమంచి అడ్డా అవుతుంది అనటంలో ఏ మాత్రం సందేహం లేదు.

# గుండ్లకమ్మ నుండి డ్రెడ్జర్‌ను తొలగించాలి

## పరిసర గ్రామాల ప్రజలు గుండ్లకమ్మ నది వద్ద ఆందోళన

## సంఘటనా ప్రాంతానికి చేరుకున్న వైవి భద్రారెడ్డి

## జిల్లా మంత్రి నాగార్జునతో ఫోన్‌లో మాట్లాడిన భద్రారెడ్డి

## జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు ఆర్‌డిఒ వెల్లడి



**అద్దంకి, జనవరి 3, ప్రభాతవార్త :** గుండ్లకమ్మ నదిలో మణికేశ్వరం సమీపంలో బ్యాక్ వాటర్ నుండి భారీగా ఇసుకను త్రవ్వేందుకు డ్రిజెర్ యంత్రాన్ని సిద్దంగా వుంచారు. ఈ విషయంపై వార్త దినపత్రికలో మంగళవారం గండ్లకమ్మ నదిలో ఇసుక తోడే భారీ యంత్రం అనే కథనం ప్రచురితమైయింది. దీనిపై మణికేశ్వరం, అనమనమూరు తదితర గ్రామాల రైతులు, ప్రజలు స్పందిస్తూ ఈ యంత్రాన్ని గుండ్లకమ్మ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుండి తొలగించాలని, మంగళవారం మధ్యాహ్నం మణికేశ్వరం సమీపంలోని గుండ్లకమ్మ వద్ద ఆందోళనకు దిగారు. ఈ విషయమై సమాచారం అందుకున్న టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సోదరుడు అద్దంకి ఎఎంసి మాజీ చైర్మన్ వైవి భద్రారెడ్డి ప్రజలు ఆందోళన చెందుతూ, గుండ్లకమ్మ ప్రాంతానికి చేరుకోని, ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకొని హుటా హుటిన అక్కడకి చేరుకున్నారు. అక్కడ నెలకొని వున్న పరిస్థితులను తెలుసుకొని, అటు ప్రజలతో సంప్రదించి, డ్రిజెర్ యంత్రాన్ని ఎవరు తెచ్చిపెట్టారు అనే విషయాలను తెలుసుకున్నారు. అయితే అక్కడ చేరిన రైతులు ఈ యంత్రం ద్వారా ఇసుక తోడకాన్ని చేయడానికి లేదని, ఆ విధంగా చేస్తే నీటి నుండి ఎంత లోతు నుండి ఇసుకను తోడింది తెలియదని, దాని ప్రభావంతో పరిసర ప్రాంతాలలో గ్రౌండు వాటర్ లెవల్స్ పడిపోతాయని, ఆ ప్రాంతంలోని భూములు దెబ్బతింటాయని, గుండ్లకమ్మ నది నీటిపై ఆధారపడి నడుస్తున్న త్రాగునీటి, సాగునీటి ప్రాజెక్టులకు పూర్తిగా దెబ్బతింటాయని గుండ్లకమ్మ చిన్న నదిని, ప్రాజెక్టు వలన ఇసుక మేటవులు, రావుఅని భద్రారెడ్డి దృష్టికి రైతులు తీసుకెళ్లారు. ఆయన ఆయా విషయాలను అవగతం చేసుకొని రైతులలో వున్న ఆందోళన నేపద్యంలో వెంటనే బాపట్ల జిల్లా మంత్రి ఎం. నాగార్జునతో ఫోన్‌లో సంప్రదించారు. గుండ్లకమ్మలో డ్రిజెర్ యంత్రాన్ని ఇసుక తోడకం కొరకు మణికేశ్వరం సమీపంలోని బ్యాక్ వాటర్‌లో దించి వుంచారని, ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారని, తాను సంఘటనా స్థలంలోనే వున్నానని, ఈ ప్రాంతంలో రైతులకు సంబంధించిన భూములు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారని ఇక్కడ మా భూములు కూడ వున్నాయని మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి హుటా హుటిన బాపట్ల జిల్లా యంత్రాంగాన్ని డ్రిజెర్ యంత్ర విషయమై పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అదేశించినట్లు తెలుస్తుంది. దీనిపై చీరాల ఆర్‌డిఒ సరోజని హుటా హుటిని అద్దంకి మండలంలోని మణికేశ్వరం సమీపంలో వున్న గుండ్లకమ్మ నది బ్యాక్ వాటర్‌లో దించి వున్న ఇసుక తోడే డ్రిజెర్ యంత్రం వున్న ప్రాంతానికి చేరుకున్నారు. అప్పటికే ఆ ప్రాంతానికి అద్దంకి తహశీల్దార్ జివి సుబ్బారెడ్డి, రెవిన్యూ సిబ్బంది, అద్దంకి ఎస్.ఐ. సమాందర్‌వలి, ఎక్సయిజ్ ఎస్.ఐ. శ్రీనివాసరావులు చేరుకొని వున్నారు. ఈ అధికార బృందం డ్రిజెర్ యంత్రం వద్ద వున్న వ్యక్తిని పిలింపించి సమాచారాన్ని తీసుకొని సంబంధిత నివేదికను రూపోందించుకున్నారు. ఈ నివేదికను బాపట్ల జిల్లా కలెక్టర్‌కు అందజేయ నున్నట్లు ఆర్‌డిఒ వెల్లడించారు. దీనిపై ప్రభాతవార్త అద్దంకి తహశీల్దార్‌ను వివరణ కోరగా, అర్‌డిఒ ఆధ్వర్యలో విచారణ చేసినట్లు, ఆ నివేదికను ఆర్‌డిఒ కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తహశీల్దార్ వివరించారు. ఈ ఆందోళనలో రెండు గ్రామాల ప్రజలు, రైతులు పాల్గొనగా వైవి భద్రారెడ్డి వెంట అనమనమూరు, మణికేశ్వరం గ్రామాల నేతలు జంపు హరిబాబు, ఈదా శ్రీనివాసరెడ్డి, సోమా శ్రీనివాసరెడ్డి, చిన్ని శ్రీమన్నారాయణ, జడ విజయ్, మందా నాగయ్య, అన్నెంబలరామరెడ్డి, ఈదా సింగారెడ్డి, చేబ్రోలు శ్రీనివాసరావు, మీరావలి, బడావలి, మందా వెంకటరావు, తదితరులు వున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్
నెం.95/డి.టి/2022-23, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన 30.12.2022
కాకినాడ జిల్లా, కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, కాకినాడ శాఖలో 1 పని, అంచనా విలువ: రూ.15.00లక్షలు. CSR Reliance funds/2019-20 నిధుల క్రింద టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 05.01.2023 సా.4.30 గం. నుండి http://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ.డివిజన్, కాకినాడ.
DIPR.No.7325/CL/Advt/1/1/2022-23 తేది: 03.01.2023

గురువులేని బడి, దేవుడు లేని గుడి,
మనసులేని మనిషి సమానం.

-జాన్ లాసెటర్

-సత్యసాయి బాబా

# 'ధరణి' కష్టాలు గట్టెక్కేదెప్పుడు?


భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులుచేసి భూ యజమానులకు హక్కు పత్రం ఇచ్చి, భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్త రెవెన్యూ చట్టం ఇంతకాలమైనా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది భూ యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయాల చుట్టూ నెలల కొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు చేస్తారో? తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు మరికొందరు అవినీతి అధికారులు వేలాది రూపాయలు లంచాలు వసూలు చేసుకుంటున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో భూముల విలువలు ఊహించిన రీతిలో పెరగడంతో లక్షల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారు. కొన్నిసార్లు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన సంఘటనలు కూడా వెలుగు చూశాయి. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టే పారదర్శకత్వంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టినధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారుతున్నది. ఇప్పటికే ఇది ప్రభుత్వ దృష్టికి రావడంతో గుర్తించి గత యేడాది జూన్ 14వతేదీన మెదక్‌జిల్లా ములుగుగ్రామంలో ఆర్థికమంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితోపాటు పలువురు ఉన్నతాధికారులు రైతులతో సమావేశమై వారిసమస్యలపై సమగ్రంగా చర్చించి దరఖాస్తులు తీసుకున్నారు. ఆ చిన్న గ్రామంలోనే మొత్తం రెండువందల డెబ్బైకిపైగా దరఖాస్తులు వచ్చాయి. అందులో కొన్నిపరిష్కారం అయ్యాయనే చెప్పొచ్చు. ధరణిలో ఇప్పటివరకు అందుబాటులో ఉన్న ముప్పైమూడు మాడ్యూల్స్‌తో వివిధ భూసమస్యలు పరిష్కారం అవుతున్నాయి. కానీ భూములు కొనుక్కున్న హక్కుదారులకు సంబంధించి మాడ్యూళ్లు అందుబాటులో లేకపోవడం ఇబ్బందిగా మారుతున్నది. ధరణిలో భూవివరాలునమోదు చేసేటప్పుడు అధికారులు సమగ్రంగా పరిశీలించకపోవడంవల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ధరణి పోర్టల్ ఇచ్చినమాడ్యూళ్లలో తాజాగా హక్కుదారు పేరునునమోదు చేసేందుకు ఆప్షన్‌లేకపోవడం కూడా అర్హులైన యజమానులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో భూయజమానులు రెవెన్యూ కార్యాలయాల ముందు ఆందోళనలకు దిగిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. సంస్కరణలు, చట్టాలు ఏవితెచ్చినా అవిప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణసాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఏమేరకు నైపుణ్యం ఉంది? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల ఉత్పన్నమయ్యే కొత్త సమస్యలకు పరిష్కారం ఏమిటి? ఎవరు పరిష్కరిస్తారు? తదితర కోణాల్లో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ చట్టం తెచ్చేముందు రాబోయేసమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు లేదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు భూములకు సంబంధించి గత పాలకులు కూడా ఎన్నోచట్టాలుచేశారు, సవరణలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్పతగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాది కేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనేఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిపోర్టల్ కొత్త చట్టం రికార్డుపరంగా ఎంతో ప్రయోజనం చేకూర్చేలా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయి అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు రైతులు నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవడమే కాదుఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో జరిగిన పొరపాట్లకు ఇప్పటికీ కొందరు రైతులు ప్రభుత్వం నుంచి పొందాల్సిన రైతు బంధులాంటి పథకాల ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. అయినా అస్తవ్యస్తంగా ఉన్నభూరికార్డుల హక్కులను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూచట్టం ఆహ్వానించదగినదే. భూరికార్డుల నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాలను వినియోగించి పట్టాదారు పాసుపుస్తకాల జారీలోజాప్యాన్ని నివారించడం, రెవెన్యూశాఖలో అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చిన మాటవాస్తవమే కావచ్చు. ఏకగవాక్ష విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, పట్టాల జారీఅన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలను ఈచట్టంలో పొందుపరిచారు. ఇది తప్పులు లేకుండా, పొరపాట్లు జరగకుండా అమలు అయితే భూ యజమానులకు ఎంతోమేలు జరుగుతుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలాలేవు. ఒక్క నెంబరు పొరపాటుగాపడినా, పేరులో ఒక అక్షరం తప్పుగా దొర్లినా వాటిని సరిదిద్దుకోవడానికి నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టు కొచ్చారు. గతంలో వందల్లో అయిపోయే పని ఇప్పుడు ఏకంగా వేలుకాదు కొన్ని సందర్భాల్లో లక్షలరూపాయలు చేతులు మారుతున్నాయి. అవినీతి మరింతగా పెరిగిపోతున్నది. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను స్వతంత్ర ఏజెన్సీల ద్వారా తెప్పించుకోగలిగితే వాస్తవాలు తెలుస్తాయి. భూముల విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా అన్ని కోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. గతంలో ఈ విషయంలో జోక్యం చేసుకొని చేతులే కాదు, ఒళ్లు కాల్చుకున్న పెద్దలున్నారు. అవన్నీ దృష్టిలో ఉంచుకోవాలి.

సరైన సమయంలో, సరైన క్షణంలో పలికిన పలుకు తరతరాలు నిలుస్తుంది.



థామస్ కార్లైల్

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.



బాల్జాక్

## ప్రజావాక్కు

### ప్రభుత్వ అపసవ్య విధానాలు

**దేశంలో** కోట్లాది గ్రామీణశ్రామికులకు కనీస ఉపాధిని గ్యారంటీ చేసే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ప్రభుత్వఅపసవ్య విధానాలుశాపంగా మారాయి. ఉపాధిహామీ నిధులను సకాలంలో విడుదల చేయకుండా కేంద్రప్రభుత్వం కాలయాపన చేస్తోంది. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలను కేంద్రంచెల్లించాలని పార్లమెంట్‌కు ప్రభుత్వంవెల్లడించిన గణాంకాలే తెలుపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన బకాయిలు ఇప్పటివరకు రూ.700కోట్లకు చేరుకుంది. కరోనా లాక్‌డౌన్లతో పట్టణాల్లోఉపాధిపోయాక ఉపాధిహామీ ప్రాధాన్యత పెరిగింది. వ్యవసాయ సంక్షోభం, భారీ యంత్రాల ప్రవేశంతో వ్యవసాయ కార్మికుల పనిదినాలు తగ్గిపోయి ఉపాధి హామీ అవసరం పెరిగింది. ఈ నేపథ్యంలో గతేడాది రూ.93వేల కోట్లుగా ఉన్న బడ్జెట్ ఈ సంవత్సరం రూ.73వేల కోట్లకు తగ్గిపోయింది. ఈ ఉపాధిహామీ పథకం నెమ్మదించడంవలన పట్టణాలపై ఒత్తిడి పెరుగు తుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మారుతున్న పరిస్థితులు

**ప్రపంచ** దేశాలతో పోలిస్తే భారతదేశంలో జనాభా రీత్యా యువతీయువకుల సంఖ్య ఎక్కువగా ఉంది. అందులో ప్రతిభ కనపరిచిన విద్యావంతులైన యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ విదేశాల బాట పడుతున్నారు. విదేశాలకు వెళ్లి లక్షలాదిరూపాయలు సంపాదిస్తున్నందుకు తల్లిదండ్రులకు సంతోషంగానే ఉంటుంది. అయితే వారు తమ ఉద్యోగాల్లో, వ్యాపారాలతో కొద్దికాలంలోనే బిజీ కావడంతో రాకపోకలు క్రమంగా తగ్గిపోతాయి. తల్లిదండ్రులు మన దేశంలో ఒంటరి వారు అవుతున్నారు. భౌతికంగా, మానసికంగా తమ సంతానం క్రమంగా దూరంకావడం తట్టుకోలేనిస్థితి. దీనికితోడు అనారోగ్యంతో ఆస్పత్రిపాలైతే సమస్యరెట్టింపుఅవుతుంది. అందుకే అన్ని పరిణామాలకు మానసికంగా సిద్ధం కావాలి.

-డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్, వరంగల్

### బస్సుల సంఖ్యను పెంచాలి

**విజయవాడ** నుంచి రాయచూర్‌కు ఎక్కువ బస్సులు నడుపుటకుచర్యలుతీసుకోవాలి. కర్ణాటకప్రాంతమైన రాయచూర్ నుంచి విజయవాడ పరిసర ప్రాంతాల ప్రజలకు సత్సంబంధాలు ఉన్నాయి. విజయవాడ నుంచి రాత్రిపూట బస్సులు తక్కు సంఖ్యలో తిరుగుతున్నాయి. అందువల్ల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బస్సుల సంఖ్యను పెంచాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### రీయింబర్స్‌మెంట్ ఫీజ్

**గత రెండు** విద్యాసంవత్సరాలకు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయకపోవడంతో దాదాపు 16లక్షల మంది విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఫీజు చెల్లించలేదని కాలేజీలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు పైచదువులు చదవడానికి మార్గం లేకుండాపోతుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థులు తల్లిదండ్రులు రెండుఏళ్ల తరబడిగా నిరీక్షిస్తున్నారు. అప్పు చేసి ఫీజుచెల్లించిన వారు వడ్డీలు కట్టుకుంటూ రీయింబర్స్‌మెంట్ కోసంఅధికారుల చుట్టూతిరుగుతున్నారు. 2019-20, 2020-21విద్యాసంవత్సరాలకు రూ.3,350కోట్లకు పైగా రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. గతవిద్యాసంవత్సరానికి సంబంధించి టోకెన్లు జారీచేసి నెలలు గడుస్తున్నాఇప్పటివరకు విద్యార్థులఖాతాలోనగదు జమకాలేదు.

- సభావట్ కళ్యాణ్, కర్నూల్

### రైతు రాజ్యంతోనే భారత్ అభివృద్ధి

**భూమాతనే** నమ్ముకొని పొద్దస్తమానం కష్టపడడమే వారికి తెలుసు. ప్రకృతి కన్నెర్రచేసినా, కాలంకలిసి రాకున్నా నష్టపోయేది తిప్పల పాలయ్యేది రైతులే. మట్టిని నమ్ముకొని బురదలో నుంచి బువ్వను ఈ సమాజానికి అందించడానికి రైతు కష్టం అంతా ఇంతాకాదు. తన శక్తినంతా ధారబోసి చీడపీడల నుంచి పంటను రక్షించడానికి పడరాని పాట్లు పడుతూ లాభాలు లేకపోయినా భూమిని నమ్ముకుని సమాజానికి అన్నంపెట్టే దేవుళ్లు రైతులు. రైతులను రాజులుగా మారుస్తామని చెప్పే పార్టీలే తప్పా రైతుల కోసం వారి భద్రత కోసం, సంక్షేమం కోసం ఆలోచించిన వారెవరూ లేరు. రైతు బిడ్డగా రైతు గోసలు తెలిసిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అనుసరించేలా చేశారు.

-సంపత్ గడ్డం, కామారెడ్డిజిల్లా

### ప్రభుత్వం నిలిచేనా!

**చాన్నాళ్ల** తరువాత ఒక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే ఈ ప్రభుత్వంపూర్తికాలం అధికారంలో ఉండగలదా అనేది అనుమానం. ఎందుకంటె కేంద్రంలో పనిచేస్తున్న బిజెపిప్రతిపక్ష ప్రభుత్వాలను కూలగొడుతూ వస్తోంది. ఇప్పటికే 8 రాష్ట్రాలలో ఆ పని చేసి తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంది. హిమాచల్‌ప్రదేశ్‌లోనూ అలాంటి ప్రయత్నం తప్పక చేసి తీరుతుంది బిజెపి. అందుకని ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పతానవస్థలో పంచదార పరిశ్రమ!

**చెరకు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉండరాదని కర్మాగారాల యాజమాన్యాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. రైతు సంఘాల వాదనను పరిగణనకు తీసుకున్న సుప్రీంకోర్టు చెరకు ఉత్పత్తి ఖర్చుల్లో హెచ్చుతగ్గులు రావడం సహజం. ఖర్చులు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం సలహా ధరను సూచించవచ్చు అని 2006లో తీర్పు వెలువరించింది. ఫ్యాక్టరీలు వెనక్కు తగ్గినా, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సలహాధరను నిర్ణయించడంలో విఫలమయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరకుకు గిట్టుబాటు ధర సూచించే అవకాశాలు కనుచూపుమేరలో కనిపించకపోవడంతో రైతులు క్రమక్రమంగా చెరకు సాగుకు స్వస్తి చెపుతున్నారు. ఫలితంగా చెరకు ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది.**

దాసరి ఆళ్వారస్వామి

ప్రజలకు తీపిని పంచి, పరిశ్రమలకు లాభాల పూలు పూయించిన పంచదార పరిశ్రమ పతనావస్థకు చేరుకుంది. తెలుగురాష్ట్రాల్లోని పంచదార పరిశ్రమలు దాదాపు 70 శాతం మూతపడటమే అందుకు తార్కాణం. తెలంగాణ రాష్ట్రం విడిపోకముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 38 చక్కెర కర్మాగారాలు పంచదారను ఉత్పత్తి చేస్తుండేవి. రాష్ట్రాలు విడిపోయాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోకి 28, తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి 10 వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ పరిధిలో ప్రస్తుతం ఐదు ఫ్యాక్టరీలు, తెలంగాణ పరిధిలో ఏడు ఫ్యాక్టరీలు అరకొరగా క్రషింగ్ జరుపుతున్నాయి. 26 ఫ్యాక్టరీలు మూతపడటానికి ప్రధాన కారణం వాటికి అవసరమైనంత చెరకు సరఫరా కాకపోవటమే. సహజంగా సెప్టెంబరు రెండవ వారం నుంచి చెరకు సీజను ప్రారంభమై, మరుసటి యేడాది ఆగస్టుతో ముగుస్తుంది. నవంబరు నాటికి క్రషింగ్ ముమ్మరమవుతుంది. అలాంటిది ఈ యేడాది క్రషింగ్ జరపాలనుకుంటున్న కర్మాగారాలకు కూడా అవసరమైనంత చెరకు సరఫరా కాదన్న విషయం నగ్నసత్యం. అందుకే ఆలస్యంగా క్రషింగ్ ప్రారంభిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 28 ఫ్యాక్టరీలలో 18 ప్రైవేట్ యాజమాన్యం కింద నడిచేవి. 10 మాత్రం సహకార రంగంలోనివి. ప్రయివేట్ యాజమాన్యం పరిధిలోని సంకిలి, తాడువాయి, ఉయ్యూరు, యస్.ఆర్ పురంలోని ప్రైవేట్ ఫ్యాక్టరీలు మాత్రం క్రషింగ్‌కి సిద్ధమవుతుండగా, చోడవరంలోని సహకార రంగం ఫ్యాక్టరీతో కలుపుకొని ఆంధ్రాలో ఐదు ఫ్యాక్టరీలు మాత్రం క్రషింగ్ జరపబోతున్నాయి. తెలంగాణ ప్రాంతంలోని 10 ఫ్యాక్టరీలు ప్రైవేట్ యాజమాన్యం కింద నడిచేవే. వాటిలో ఏడు ఫ్యాక్టరీలు అరకొరగా క్రషింగ్ జరపబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 28 కర్మాగారాలకు ఐదు మాత్రమే క్రషింగ్‌కి సిద్ధంకాగా, తెలంగాణ రాష్ట్రంలోని 10ఫ్యాక్టరీలలో ఏడు క్రషింగ్‌కి సిద్ధమై, చెరకు సాగులో ముందుండటం విశేషం. శ్రీకాకుళంజిల్లా, లచ్చయ్యపేటలోని య.సి.యస్. షుగర్స్, తూర్పు గోదావరి జిల్లాలోని నవభారత్ షుగర్స్, సర్వారాయ షుగర్స్, పశ్చిమ గోదావరి జిల్లా చాగల్లులోని జైపూర్ షుగర్స్, తణుకులోని ఆంధ్ర షుగర్స్, భీమడోలులోని ఆంధ్ర షుగర్స్, కృష్ణాజిల్లా నాయుడు పేటలోని యం.పి షుగర్స్ చిత్తూరు జిల్లా, సుద్దాలగుంట రెండు యూనిట్లు, పుంగనూరులోని కె.డి.బి. షుగర్స్ కర్మాగారాలు క్రషింగ్ జరిపే అవకాశాలు కనిపించడం లేదు. ఇక సహకార రంగంలో ఆంధ్రలో 10ఫ్యాక్టరీలు ఉండగా, విశాఖపట్నం జిల్లా, పరవాడలోని సహకార కర్మాగారం మాత్రం క్రషింగ్‌కి సిద్ధమవుతోంది. ఏటికొప్పాక, తాండవ, విజయరామ, కొవ్వూరు అనకాపల్లి, చిత్తూరు, జంపని, కడప, గాజుల మాండ్యంలోని సహకార కర్మాగారాలు క్రషింగ్ ప్రారంభించడానికి



అవసరమైన చెరకు లభ్యం కాదని చెబుతున్నారు. ఇక తెలంగాణలోని కాకతీయ షుగర్స్, మధుకాన్ షుగర్స్, కృష్ణవేణి షుగర్స్, గణపతి షుగర్స్, జహీరాబాద్ షుగర్స్ కర్మాగారాలతో పాటు గాయత్రి షుగర్స్ రెండు యూనిట్లు క్రషింగ్ కొనసాగించే అవకాశాలున్నాయి. కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించిన పంచదార కర్మాగారాలు మూతబడటానికి మూలకారణం చెరకు కొరతే. పంచదార ఫ్యాక్టరీలు మూతబడటం వల్ల నష్టం ఎవరికి?అనే ప్రశ్న తలెత్తక మానదు. రైతులకే నష్టం అనే మాట తరచుగా ఒకప్పుడు వినిపించేది. ఇప్పుడు ఫ్యాక్టరీలకే నష్టం అన్న విషయం స్పష్టమైపోయింది. ఆ తర్వాత ప్రభుత్వాలకు. చెరకు రైతు కష్టజీవి. ఆరుగాలం శ్రమించి, ప్రజలకు అవసరమైన పంటలు పండించి, అందించడం అతని దినచర్య. అలాంటి పంటల్లో చెరకు ఒకటి, చెరకు పంట వల్ల సమకూరే ఆదాయం మరొక పంట ద్వారా రాదన్న విషయం ఒకప్పుడు నిజం. ఇప్పుడు అంతకన్నా అదనపు ఆదాయం, తక్కువ కాలంలో ఫలితాన్నందించే పంటలు అనేకం రైతుకు అందుబాటులోకి వచ్చాయి. 20ఏళ్ల క్రితం చెరకు లాభసాటి పంటే. ఇప్పుడు నష్టాల పంటగా ముద్ర వేసుకుంది. అందుకు కారణం ప్రభుత్వాలు, ఫ్యాక్టరీలు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదు. టన్ను చెరకు ఉత్పత్తి వ్యయం రూ.4000లకు మించినట్లు అనేక గణాంకాలు సూచిస్తున్నాయి. కానీ మద్దతు ధర నిర్ణయించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమై రూ. 2,821లుగా నిర్ణయించింది. ఈ ధర ప్రకారం చెరకు పండించిన రైతు ప్రతి టన్నుకు రూ.1100 నష్టపోతున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరాసరి చెరకు దిగుబడి ప్రకారం ఎకరానికి సుమారుగా 33 టన్నులు పండించిన రైతు ఎకరానికి సుమారుగా రూ.40వేల వరకూ నష్టపోవలసి వస్తుంది. ఇలాంటి భారీ నష్టాలను తట్టుకోగల శక్తి రైతులకు లేదు. కేంద్రం నిర్ణయించిన మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదని 20ఏళ్ల క్రితం రైతు సంఘాలు ఆందోళన చేశాయి. వారి ఆందోళన సమంజసమని భావించిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సలహా ధరసూచించి, ఆ అదనపు ధరనుఫ్యాక్టరీల నుంచి ఇప్పించే చారిత్రాత్మక విధానం అమలుచేసింది. ఇది ఫ్యాక్టరీ యాజమాన్యాలకు కంటకప్రాయమైంది. చెరకు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉండరాదని కర్మాగారాల యాజమాన్యాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. రైతు సంఘాల వాదనను పరిగణనకు తీసుకున్న సుప్రీంకోర్టు చెరకు ఉత్పత్తి ఖర్చుల్లో హెచ్చుతగ్గులు రావడం సహజం. ఖర్చులు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం సలహా ధరను సూచించవచ్చు అని 2006లో తీర్పు వెలువరించింది. ఫ్యాక్టరీలు వెనక్కు తగ్గినా, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సలహాధరను నిర్ణయించడంలో విఫలమయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరకుకు గిట్టుబాటు ధర సూచించే అవకాశాలు కనుచూపుమేరలో కనిపించకపోవడంతో రైతులు క్రమక్రమంగా చెరకు సాగుకు స్వస్తి చెపుతున్నారు. ఫలితంగా చెరకు ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐ.ఐ.డి ఫ్యాక్టరీ లిమిటెడ్, ఆంధ్రషుగర్స్, కె.సి.పి.షుగర్స్, యన్.యన్.జె షుగర్స్, చోడవరం షుగర్స్ కర్మాగారాలు మాత్రమే క్రషింగ్ కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మిగిలిన 23 ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. ●

# పాఠశాల విద్యలో ఉపాధ్యాయుల కొరత

మోటె చిరంజీవి

పాఠశాల విద్యారంగంలో నెలకొన్న మౌలిక వసతుల కొరత వల్లే విద్యార్థులు బడికి దూరమవుతున్నారని, నాణ్యమైన విద్య అందడం లేదని గతంలో అనేక అధ్యయనాలు చాటాయి. ప్రస్తుత పరిస్థితుల్లో మౌలిక వసతులతోపాటు మానవ వనరుల కొరత తీవ్రంగా ఉందని యునెస్కో ఆధ్వర్యంలో వెలువడిన విద్యా నివేదిక 2021 చాటుతోంది. ఆ నివేదిక ప్రకారం దేశంలో మొత్తం 15.51 లక్షల పాఠశాలలు ఉండగా, వాటిలో 21.83 కోట్ల మంది విద్యార్థులు చదువుతున్నారు. 91.30 లక్షల మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. అందులో ఏడు శాతం ఏకోపాధ్యాయ పాఠశాలలే కావడం గమనార్హం. ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఖ్య యేటా పాఠశాలల్లో తగ్గుతూ ఉంది. పాఠశాలల్లో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి 26:1 క్షేత్రస్థాయిలో పరిస్థితి ఉంది. ప్రధానంగా ప్రాథమికోన్నత పాఠశాలలోనే ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉంది. ప్రాథమికోన్నత పాఠశాలల్లో గణితం, సైన్స్, సోషల్, భాషా సబ్జెక్టులను బోధించేందుకు తప్పనిసరిగా అధ్యాపకులు ఉండాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. నీతి ఆయోగ్ 2019లో విడుదల చేసిన పాఠశాల విద్యానాణ్యత సూచీ ప్రకారం దేశంలో ఎనిమిదో తరగతి చదివే విద్యార్థుల్లో కేవలం 30 శాతానికే గణితంలో ప్రావీణ్యం ఉందని తేలడం వంటి ఉదంతాలే ఇందుకు నిదర్శనం. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండటం, విద్యావ్యవస్థపై ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. 2019 లెక్కల ప్రకారం మధ్యప్రదేశ్‌లో 20177, ఉత్తరప్రదేశ్‌లో 17,683 బడులు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా పనిచేస్తున్నాయి. దేశంలోని పాఠశాలల్లో ఇప్పుడున్న విద్యార్థుల నిష్పత్తికి సుమారుగా 11.16 లక్షల మంది ఉపాధ్యాయుల అవసరం ఉంటుందని యునెస్కో స్పష్టం చేసింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 3.23 లక్షలు, బీహార్‌లో 2.22 లక్షలు, మధ్యప్రదేశ్‌లో 87,630, పశ్చిమబెంగాల్‌లో 84,912 మంది ఉపాధ్యాయుల కొరత ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 27,398 మంది ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. గత దశాబ్దకాలంలో అనేకరాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ నియామకాలను విస్మరించాయి. అనేక పాఠశాలల్లో విద్యావలంటీర్లతో సరిపెడుతూ ఉన్నారు. మిజోరం, ఒడిశా, మధ్యప్రదేశ్, పంజాబ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో ప్రత్యక్ష



నియామకాలు చేపట్టడం లేదు. ఏళ్లతరబడి ఒప్పంద ఉపాధ్యాయులు, విద్యావలంటీర్లతో సరిపెడుతుండడంతో విద్యావ్యవస్థ గాడి తప్పుతోంది. ఈ క్రమంలో సర్కారీ విద్యావ్యవస్థను బలహీనపరుస్తూ, పరోక్షంగా ప్రైవేట్ పాఠశాలల విశృంఖల విద్యావ్యాపారానికి ప్రభుత్వాలే కారణమవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ నియామకాలు లేకపోవడంతో ఈ వృత్తిలోకి రావడానికి ఆసక్తి సన్నగిల్లుతోంది. కొన్ని విద్యా సంవత్సరాల్లో ఉపాధ్యాయ వృత్తి విద్యా కోర్సయిన బిఎడ్‌లో భారీగా సీట్లు మిగిలిపోవడమే అందుకు నిదర్శనంగా నిలుస్తోంది. కరోనా మహమ్మారి కారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని అనేక ప్రైవేట్ పాఠశాలలు మూతపడ్డాయి. ఆయా పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మరోమార్గం లేక ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ముందుకొస్తున్నారు. హరియానాలో 2020వ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల మంది విద్యార్థులు ఉండగా ఈ యేడాది వారి సంఖ్య 25లక్షలకు పెరిగింది. అయిదు లక్షల మంది విద్యార్థులు అదనంగా చేరారు. ఈ యేడాది తెలంగాణలో సుమారు రెండు లక్షలకుపైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోకి అదనంగా వచ్చి చేరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలో 69,15,241 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వరంగ విద్యాసంస్థల్లో 33,03,699 మంది, ఎయిడెడ్ 90,601 మంది, ప్రైవేట్ సంస్థల్లో 35,14,380 మంది విద్యార్థులు ఉన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ 18వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో విద్యార్థులు ఉపాధ్యాయుల నిష్పత్తి 22:1గా ఉన్నప్పటికీ, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉంది. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులపై మరింత భారం పడే అవకాశం ఉంది. విద్యాశాఖ యంత్రాంగం ముందుగా నే స్పందించి ప్రణాళికబద్ధమైన కార్యాచరణతో, ఉపాధ్యాయుల కొరత తలెత్తకుండా జాగ్రత్తపడాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల సంఖ్య పెరగడంతో మూతపడిన సర్కారీ బడులు మళ్లీ తెరుచుకుంటున్న తీరు ప్రభుత్వ పాఠశాలలకు మంచి రోజులు వస్తున్నాయనేందుకు సూచికగా కనిపిస్తోంది. ఈ క్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాఠశాల విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. తాత్కాలిక విద్యావలంటీర్లతో కాలం గడపకుండా తక్షణమే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ●

# సూకీ జీవితకాల నిర్బంధం అమానవీయం

జె.జె.సి.పి. బాబూరావు

మయన్మార్ ప్రజాస్వామ్య ఉద్యమకారిణి, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ అధినేత్రి ఆంగ్‌సాన్ సూకీ ప్రజాస్వామ్య మయన్మార్‌కోసం ఉద్యమిస్తూ సైనిక జుంటా ప్రభుత్వంచే అన్యాయంగా అత్యధిక కాలంపాటు నిర్బంధంలో కొనసాగుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆమె నేటికీ కూడా నిర్బంధమే ఒక జీవితంగా జీవిస్తున్నారు అని పేర్కొనవచ్చు. ఒకపక్క ఆమె నిర్బంధంలో కొనసాగుతున్ననూ కూడా సైనిక జుంటా ప్రభుత్వం ఆమెపై మళ్లీ మళ్లీ అనేక అక్రమ కేసులు మోపుతూ జైలుశిక్ష కాలాన్ని కోర్టు ద్వారా పొడిగింపచేస్తుంది. 77 సంవత్సరాల వయస్సు ఉన్న సూకీకి ఇప్పటికే 26 సంవత్సరాల జైలు శిక్షను సైనిక కోర్టు విధించగా ఆ శిక్షకు అదనంగా తాజాగా రహస్య చేపట్టి విచారణ మరో ఏడేళ్ల శిక్షను విధించడంతో ఆమె జీవితాంతం జైలుశిక్షని విధించడం ఏమాత్రం సహేతుకం కాదు. తన తండ్రి ఆంగ్‌సాన్ నుండి ఉద్యమ వారసత్వాన్ని స్వీకరించి పలు నిర్బంధాలు అధిగమించి ప్రజాగొంతుకగా మయన్మార్‌లో ప్రజాస్వామ్య సాధనకు ఉద్యమించిన ఆంగ్‌సాక్ సూకీకి సైనిక కోర్టు జీవితకాలం నిర్బంధం విధించడం అమానవీయం. ఆమె జైలుశిక్ష పొడిగింపుని ఆమ్నెస్టీసహా పలు సంస్థలు వ్యతిరేకించడం గమనార్హం. జుంటా ప్రభుత్వం మొదటగా సూకీని 1989 జులై 20 నాడు గృహ నిర్బంధం గావించి 1995 జులై 10నాడు స్వల్ప ఆంక్షలతో విడుదల చేశారు. మరోసారి జుంటా ప్రభుత్వం సూకీని 2000 సెప్టెంబర్ 23 నుండి 2002 మే 5 వరకు గృహ నిర్బంధంలో ఉంచి 19 నెలల తర్వాత 2002 మే 6 నాడు ఐక్యరాజ్యసమితి జరిపిన చర్చల ఫలితంగా విడుదల చేసింది. కొంతకాలం తర్వాత ప్రభుత్వం మళ్లీ ఆమెని అరెస్ట్ చేసి రంగూన్‌లోని ఇన్సేన్ జైలులో బంధించి 2003లో గృహ నిర్బంధానికి పంపింది. 2005 నవంబర్ 28 నాడు సూకీ గృహ నిర్బంధాన్ని మరో యేడాది పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. 2006 మే 27నాటికి సూకీ గృహ నిర్బంధం ముగియాల్సిఉండగా బర్మా ప్రభుత్వం దానిని మరో యేడాది పొడిగించింది. 2007 మే 25 నాడు ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తి చేసినప్పటికీ గృహ నిర్బంధాన్ని మరో యేడాది పొడిగించారు. మరోసారి 2009 మే 13 నాడు సూకీని అరెస్ట్ చేసి గృహ నిర్బంధ నిబంధనలు ఉల్లంఘించినట్లు అభియోగాలు మోపి 2009 ఆగస్టు 11నాడు దోషిగా నిర్ధారించారు. ఆమెకి మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధింపబడిననూ అంతర్జాతీయ సమాజం ఒత్తిడి దృష్ట్యా దాదాపు సగం శిక్ష పూర్తి అయ్యాక 2010 నవంబర్ 13 నాడు సూకీ గృహ నిర్బంధం నుండి విడుదలయ్యా రు. సూకీ 1989 నుండి 2010మధ్యగల 21 సంవత్సరాలలో మొత్తంగా 15ఏళ్లపాటు గృహ నిర్బంధంలో కొనసాగడంగమనార్హం. 1990 తర్వాత 2016లోతిరిగి బహుళపార్టీ ఎన్నికలు దేశంలో తొలిసారిగా స్వేచ్ఛగా జరుగగా నేషనల్ లీగ్‌ఫర్ డెమోక్రసీ పార్టీ 86శాతం సీట్లు గెలుపొంది



ఆంగ్‌సాక్ సూకీ

చారిత్రాత్మక విజయాన్ని సాధించననూ సూకీ దేశ అధ్యక్షురాలు కాలేకపోయారు. మరోసారి 2020 నవంబర్ 8 నాడు జరిగిన పార్లమమెంట్ ఎన్నికలలో నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ మెజారిటీ సీట్లను గెలుచుకుని విజయం సాధించింది. 2021 ఫిబ్రవరి 1 నాడు కొత్తగా ఎన్నికఅయిన పార్లమెంట్ మొదటి సెషన్‌ని నిర్వహించాల్సిన ఆ రోజున సైన్యం అన్యాయంగా అధికారాన్ని హస్తగతంచేసుకొని సూకీని అరెస్ట్‌చేసింది. సాధారణ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో ఆమెని పదవినుండి తొలగించారు. అప్పటినుండి సూకీని నిర్బంధంలోనే ఉంచి కేసులు మోపుతున్నారు. 2021 ఏప్రిల్ 1నాడు సూకీపై అధికార రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించి నట్లుగా ప్రకటించారు. 2021 డిసెంబర్ 6 నాడు సూకీకి నాలుగు సంవత్సరాల జైలుశిక్ష విధించబడింది. 2022 జనవరి 10నాడు మిలటరీ కోర్టు మరో ఆరోపణపై వాకీ-టాకీలను సొంతం చేసుకోవడం, కరోనా నియమాలను ఉల్లంఘించడం వంటి అనేక ఆరోపణలపై అదనంగా నాలుగు సంవత్సరాల శిక్ష విధింపబడింది. 2022 ఏప్రిల్ 27 నాడు అవినీతి ఆరోపణలపై జుంటా కోర్టు ఆమెకు అయిదు సంవత్సరాల జైలుశిక్షని విధించింది. 2022 ఆగస్ట్ 15నాడు మరో నాలుగు అవినీతి ఆరోపణలపై దోషిగా తేల్చారు. దేశద్రోహం, అవినీతి తదితర ఆరోపణలపై సూకీకి 17 సంవత్సరాల జైలుశిక్ష విధించబడింది. 2022 సెప్టెంబర్ 2 నాడు ఎన్నికల్లో జరిగిన అవినీతి కేసులో సూకీకి మరో మూడేళ్ల పాటు శిక్షను విధిస్తూ సైనిక కోర్టు తీర్పుని వెలువ రించింది. అభియోగాలు, గృహ, జైలు నిర్బంధాలు ఆమె జీవితంలో నిత్యకృత్యం కావడం విషాదకరం. ఆంగ్‌సాక్ సూకీ తనపై మోపిన నేర అభియోగాలు అన్నింటినీ నిర్ద్వంద్వంగా ఖండించారు. మయన్మార్‌లో సైనికపాలన రద్దు కోసం ఉద్యమించి స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కోసం సుదీర్ఘ పోరాటం చేసి జీవిత చరమాంకంలో ఉన్న ఆమెపై సైనిక జుంటా కోర్టు అన్యాయంగా శిక్షలు విధించడం కర్కోటకానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆమెపై అన్యాయంగా మోపబడిన నేరాలకు శిక్షలు అనుభవించడానికి ఆమె జీవితకాలం కూడా సరిపోదు అనేది యదార్థసత్యం. అందువల్ల సైనిక జుంటా ప్రభుత్వం మానవతా దృక్పథంతో సూకీని నిర్బంధం నుండి విముక్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోహింగ్యాల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో విమర్శలు ఎదుర్కోవడం మినహాయిస్తే మిగతా అన్ని ప్రజాస్వామిక ఉద్యమాలలో సూకీ ప్రజాస్వామికంగా వ్యవహరించారు. నిర్బంధమే ఆంగ్‌సాన్ సూకీ ఆచూకి' అనే దానికి తార్కాణంగా నిలిచి కళ్లముందు కదలాడుతున్న సూకీని నిర్బంధం నుండి విముక్తి గావించేందుకు ప్రగతిశీల ప్రజాస్వామ్యశక్తులు అంతర్జాతీయంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనది. ●



గుంటూరు వార్త

# చంద్రబాబుపై సుమోటాగా కేసు నమోదు చేయాలి

**--గుంటూరు తొక్కిసలాట ఘటన మానవ ప్రేరేపితమే**
**--బాబు ఇకనైనా విరామం ప్రకటించాలి**
**--రాష్ట్రంలో ఉనికి కోల్పోతున్న తెదేపా**
**--గుంటూరు జిజిహెచ్‌లో మంత్రుల ధ్వజం**



గుంటూరు జిజిహెచ్‌లో మాట్లాడుతున్న మంత్రులు రజనీ, 'అంబటి', 'మేరుగ'

**గుంటూరు మెడికల్, జనవరి 3, ప్రభాతవార్త :** 'గుంటూరు సిటీ తొక్కిసలాట' ఘటనలో బాధ్యుడైన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై సుమోటోగా కేసు నమోదు చేయాలని రాష్ట్రమంత్రులు అంబటి రాంబాబు,విడదల రజని,మెరుగ నాగార్జున సంయుక్తంగా పేర్కొన్నారు.వికాస్‌నగర్‌లో జరిగిన కానులక పంపిణీ కార్యక్రమంలో గాయపడిన బాధితులను,కుటుంబ సభ్యులను రాష్ట్రమంత్రులు అంబటి రాంబాబు,మేరుగ నాగార్జున,విడుదల రజని పరామర్శించి మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు,గాయపడిన 19మందికి ఒక్కో కుటుంబానికి రూ.50వేలు వంతున చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో గుంటూరులో జరిగిన సంఘటన చూసి దిగ్భ్రాంతి కలిగించిందన్నారు.అంతకు ముందు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న పుష్కర ప్రమాదంలో 29మందిని పొట్టపెట్టుకున్నారు.మొన్న కందుకూరులో 9మంది,గుంటూరులో ముగ్గురు ప్రాణాలు గాల్లో కలసిపోయాయి.వరుసగా చంద్రబాబు హాయంలో జరుగుతున్న సంఘటనలు చూసి ఇప్పటికైనా కొన్నేళ్ళపాటు చంద్రన్న విరామం ప్రకటించాలని ఆయన సూచించారు.గుంటూరులో జరిగిన ప్రమాదం కేవలం మానవ ప్రేరేపితమని ఆయన ఆరోపించారు.తగు జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఇలాంటి ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని ఆయన అన్నారు.రాష్ట్రంలో బహిరంగ సభలు పెట్టి ప్రజలను బలిచేయొద్దని ఆయన కోరారు.మంత్రి మెరుగ నాగార్జున మాట్లాడుతూ గుంటూరులో జరిగిన ఘటనలో చంద్రబాబు పాత్ర లేదని నిరూపిస్తే మంత్రి పదవికి,శాసనసభ్యాత్వానికి,రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు.మాజీ ముఖ్యమంత్రి సభకు పదివేల మంది వస్తున్నారని అనుమతి తీసుకుంటే సభలో చేసింది ఏమిటి దుప్పట్లు,కందిపప్పులు పంచిపెట్టి పేదప్రజల ప్రాణాలను తీస్తారా అని ఆయన ప్రశ్నించారు.ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారని ప్రశ్నించారు.పేద ప్రజలు చనిపోవడానికి ప్రేరేపించే విధంగా చంద్రబాబు చేశాడని దీన్ని సుమోటాగా తీసుకొని కేసు నమోదు చేసి అరెస్టుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి విడదల రజని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రచారయావతో ప్రజలను మభ్యపెట్టి సభకు తరలించి ముగ్గురి ప్రాణాలను బలి తీసుకున్నాడని ధ్వజమెత్తారు.గుంటూరులో జరిగిన సభ చంద్రన్న కానుకగా అధికారికంగా ప్రకటించారు.చంద్రబాబు మాత్రం ప్రైవేట్ కార్యక్రమమని ఎలా చెబుతారని ఆమె ప్రశ్నించారు.చంద్రబబాబు సభలకు ప్రజలు రావడం లేదన్న నేపంతో కానుకల పేరిట సభలను పెట్టి ప్రజల ప్రాణాలను తీస్తున్నారు.ప్రజల్లో టిడిపి పై ఉనికి కోల్పోతుందన్నారు.వికాస్‌నగర్‌లో జరిగిన ఘటనపై ముగ్గురు చనిపోగా 19మందికి పైగా గాయపడ్డారన్నారు.గాయపడిన వారికి వైద్యసేవలు అందించే విషయంలో ఎలాంటి నిరల్క్ష్యం ఉండదన్నారు.పూర్తిగా వైద్యం అందిన తర్వాత వారిని ఇంటికి పంపిస్తామని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి,చీఫ్ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్,ఎమ్మెల్యే మద్దాళ గిరిధర్,నగరమేయర్ కావటి మనోహర్ నాయుడు,మార్కెట్‌యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం,డిప్యూటీ మేయర్ సజల,వైసీపీ కేంద్రమండలి సభ్యులు తాడిశెట్టి మురళీమోహన్,జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలే సేవలు మరువలేనివి

**: మంత్రి రజనీ**



సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట,జనవరి3,ప్రభాతవార్త:** మహిళలు హక్కులు సాధించడం ద్వారానే మానవ హక్కులు సంపూర్ణం అవుతాయని, సావిత్రిబాయిపూలే సేవలు మరువలేనివి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఎంఎస్ కళ్యాణమండపంలో వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయిపూలే 192వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రాబాయి పూలే అని మహిళలకు విద్య అవసరాన్ని తెలిపింది సావిత్రిబాయిపూలే అన్నారు. ఏన్నో కష్టాలకు ఓర్చుకొని తాను విద్యనేర్చుకొని మహిళలకు విద్య నేర్పిన మొట్టమొదటి గురువు సావిత్రాబాయిపూలే అని, మహిళా హక్కులను సాధించుకోవడం ద్వారానే మానవహక్కుల సాధన సంపూర్ణమవుతుందనే ఉద్దేశ్యంతో తన జీవితకాలం పోరాడిన మహిళ సావిత్రాబాయిపూలే అని ఆమె జయంతి జరుపుకోవటం ప్రతి ఒక్కరి భాద్యత అన్నారు. సావిత్రిబాయి ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఆమె తెలిపారు.ఈ రోజు మహిళలు అనేక రంగాలలో రాణిస్తున్నారంటే అది సావిత్రిబాయి పూలే చలువేనని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీను, వైసిపి పార్టీ బిసి సంఘ నాయకలు, కార్యకర్తలు పాల్గొని సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించటం కోసం మౌలిక వసతులు

**తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ**



రికార్డులను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ

**కొల్లిపర,జనవరి 3 ప్రభాతవార్త:** ప్రభుత్వం రోగులకు నాణ్యమైన వైద్యం అందించటం కోసం తగిన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.హాస్పిటల్‌లో రికార్డులను,ఆపరేషన్ దియేటర్, కాన్పుల వార్డును పరిశీలించారు. ఎంత మంది వైద్య సిబ్బంది ఉన్నారని..స్థానికంగా ఎంత మంది వైద్యులు ఉంటున్నారని.. రాత్రి వేలల్లో కూడా వైద్యులు ఉంటున్నారా.. లేదా..రోజుకు ఎంత మంది రోగులు వస్తున్నారని ..రోగులకు సక్రమంగా మందులు అందుతున్నాయా..హాస్పిటల్‌లో కావలసిన మౌలిక వసతులు గురించి హాస్పిటల్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా గీతాంజలిశర్మ మాట్లాడుతూ రోగుల పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు.వైద్యులు..సిబ్బంది 24 గంటలు హాస్పిటల్‌లో ఉండి రోగులను ఇబ్బంది పెట్టకుండా వైద్యం అందించాలన్నారు.కార్యక్రమంలో వైద్యాధికారులు జయప్రకాశ్, బి.భరత్,సాయిమాధవ్,కావ్య,సుమత్,స్పందనా పీటర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణ



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 3, ప్రభాతవార్త :** క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ,ఏపి స్టేట్ క్రియేటివిటి కల్చర్,కమిషనర్ సహకారంతో ఈనెల 21న నిర్వహించే ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ పోసట్టర్‌ను మంగళవారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ఆవిష్కరించారు. గుంటూరులోని విజ్ఞాన మందిరంలో జరగనున్న 17వ ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ విజయవంతం కావాలని విసీ ఆకాంక్షించారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాద్‌మూర్తి,సిడిసి డీన్ ప్రొఫెసర్ మధుబాబు,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిద్దయ్య,ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీలారాణి,ప్రొఫెసర్ ఉదయకుమార్,ఆర్కిటెక్చర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్,క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కె.పి.బాబు,డి.ప్రవీణ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పేరేచర్ల లేఅవుట్‌లో జరిగే అవినీతిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం

**ఏపీసిసి ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్‌కుమార్**



**తుళ్లూరు, డిసెంబర్3, ప్రభాతవార్త:** జగనన్న కాలనీల్లో రాష్ట్రంలోనే పెద్ద లేఅవుట్‌గా ఉన్న పేరేచర్ల జగనన్న కాలనీలో కనీస మౌళిక సదుపాయాలు కల్పించలేదని ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మేడికొండూరు మండలం పేరేచర్ల జగనన్న కాలనీలో కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా చిలకా విజయ్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను నిలిపివేస్తామని అధికారపార్టీ నేతలు పేదలను బెదిరించడం సరికాదన్నారు. ముందు జగనన్న కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆ తరువాత లబ్ధిదారులను నిర్మాణాలు పూర్తి చేయమనడం సరైన విధానం అన్నారు. పేరేచర్లలో కాంట్రక్టర్లు నాసిరక నిర్మాణాలు చేస్తున్నారని.. వీటిని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. అదేవిధంగా ఇక్కడ జరుగుతున్న అవినీతిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మన్నవ కిరణ్‌కుమార్, జిల్లా మైనారిటీ నేత షేక్ హుస్సేన్, షేక్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# పెదవడ్లపూడి పారిశుద్ధ్య సమస్యపై కలెక్టర్‌కు నారా లోకేష్ లేఖ



**మంగళగిరి, జనవరి 3, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగర పరిధిలోని పెదవడ్లపూడి రైల్వే స్టేషన్ ఏరియా పారిశుద్య సమస్యపై నారా లోకేష్ గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి కి లేఖ రాశారని గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తెలిపారు.ఓపెన్ డ్రైనేజ్ నిర్వహణ లోపం కారణంగా అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.డ్రైనేజీ నీళ్ళు రోడ్లపైకి రావడంతో ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు.తక్షణమే ఈ సమస్యపై దృష్టిపెట్టి డ్రైనేజ్ నిర్మాణం పూర్తి చేయాలని గుంటూరు కలెక్టర్‌కి లేఖద్వారా నారా లోకేష్ కోరినట్లు పోతినేని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్,గ్రామపార్టీ అద్యక్షులు ఏళ్ళ శివరామయ్య,ఉపాధ్యక్షులు యోమినేని సుధాకర్,గ్రామ మాజీ సర ్పంచ్‌లు అనే ్న చంద్రశేఖర్,చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు,మహిళా అధ్యక్షురాలు,యువరాణి,మరియు గుడిమెట్ల మరియదాసు,ఎండి కరీముల్లా షేక్ బాజివలి,కొడవలి ఆనంద్,వెంకటేష్,రామకోటేశ్వరరావు,బుల్లబా ్బయ్,లాల బేగ్,కటారి సాంబయ్య,పత్రా శ్రీను,రామారావు,ఉస్సేన్,సాదం బాజీ,గోపి తదితరులు పాల్గొన్నారు.

# నియంతృత్వ దోరణిలో జగన్ పాలన

**గుంటూరు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త :** రోడ్లపై సభలు,ర్యాలీలపై ఏపి ప్రభుత్వం నిషేదం విధించడం సీఎంజగన్ నియంతృత్వ పాలనకు నిదర్శనమని తెదేపా నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ విమర్శించారు.మంగళవారం స్థానిక కొత్తపేటలోని తెదేపా అర్బన్ పార్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ ర్యాలీలు,సభలు,రోడ్‌షోలపై నిషేదం విధించడం దుర్మార్గచర్య ని మండిపడ్డారు.జగన్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందన్నారు.కందుకూరు,గుంటూరు ప్రమాద ఘటనలను సాకుగా చూపిజగన్ సర్కార్ తీసుకుంది నిరంకుశ నిర్ణయమని విమర్శించారు.ర్యాలీలను రోడ్లపై కాకుండా గాల్లో చేస్తారా, అని ఎద్దేవ చేశారు.అధికార వైసీపీ కి ఓటమి భయం వెంటాడుతుందని తాజా జివోతో అర్ధం అవుతుందన్నారు.గతంలో ఇలాంటి ఆంక్షలు ఉండి ఉండే జగన్ పాదయాత్ర చేయగలిగేవారి అని ప్రశ్నించారు.అప్రజాస్వామిక చర్యలను తెదేపా సహించదన్నారు.సీఎం జగన్‌రెడ్డి తన నిర్ణయాన్ని పునరాలోచించాలని డేగల డిమాండ్ చేశారు.

# చంద్రబాబు, లోకేష్ సభలను అడ్డుకునేందుకు వైకాపా కుట్ర

**- చంద్రబాబు సభలకు బెదురుతున్న సిఎం జగన్**
**-'యువగళం' ప్రభంజనంలో కొట్టుకుపోనున్న వైకాపా**
**-వినుకొండలో 'నటబ్రహ్మ'కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం**
**-1861 యాక్ట్‌ను ఎత్తివేయాలి - మాజీ ఎమ్మెల్యే జీవి**



**వినుకొండ,జనవరి3,ప్రభాతవార్త:** తెదేపా అధినేత చంద్రబాబునాయుడు సభలకు వస్తున్న జన సందోహాన్ని చూసి జగన్‌రెడ్డి బెదిరిపోతూ అడ్డుకునేందుకు జీవోలు తీసుకురావటం సిగ్గు చేటని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ చంద్రబాబు రోడ్ షోలకు ప్రజలకు ప్రభంజనంలా తరలివస్తుంటే ఓర్వలేక వైసీపీ ప్రేరేపిత తోపులాటలు తొక్కిసలాటలు చేయించి తప్పుడు సంకేతాలకు సృష్టిస్తుందని ఆరోపించారు. కందుకూరు, గుంటూరు చంద్రబాబు నాయుడు సభల్లో జరిగిన అపశృతులు కేవలం పోలీసు, ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతాయా అని ప్రజలు రోడ్లపైకి రాకుండా మానేస్తారా అంటూ ప్రశ్నించారు. రోడ్ షోలు అడ్డుకునేందుకు 1861 యాక్ట్ ద్వారా జీవో విడుదల చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాక్షస పాలన చేస్తుందని విమర్శించారు. ఈ నెల 27న నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం జీవో అడ్డుపెట్టుకొని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా లోకేష్ పాదయాత్ర ఆగే పరిస్థితి లేదని అన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని జీ.వీ అన్నారు. చేతకాని ఎమ్మెల్యే బొల్లా ప్రజలను మాటలతో మాయ చేస్తున్నారని మభ్యపెడుతు న్నారని విమర్శించారు. మూడున్న రేళ్ళలో ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి అయినా నిధులు తెచ్చారా అని ప్రశ్నించారు. తెదేపా హ యాంలో జరి గిన అభివృద్ధిని తానే చేసినట్లు చెప్పుకోవడం, తెదేపా పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు.చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో పట్టణ తెదేపా అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు, షమీం, దాసయ్య, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, అన్నెం వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# ర్యాలీలు,సభలపై ప్రభుత్వ నిషేదం కుట్రలో భాగమే

**--తెదేపా సీనియర్ నేత డాక్టర్ నిమ్మల**



**గుంటూరు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న విపరీతమైన ఆదరణ చూసి ఓర్వలేక వైకాపా ప్రభుత్వం ర్యాలీలు,సభలపై కుట్రపూరితంగా నిషేదం విధించిందని తెదేపా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఏపి బీసీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య వివరించారు.మంగళవారం స్థానిక గుజ్జనగుండ్లలో జరిగిన సమావేశంలో డాక్టర శేషయ్య మాట్లాడుతూ ఏపిలో నియంత పాలన ఎంతోకాలం నడవదని సీఎం జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలని సూచించారు.ప్రభుత్వ అప్రజాస్వామిక ఉత్తర్వులను ఉపేక్షించలేదన్నారు.ఈ అంశంపై తాడోపేడో తేల్చుకుంటామని స్పష్టంచేశారు.స్వాతంత్ర్యానంతరం దేశంలో ఎక్కడాలేని విధంగా ఏపి ప్రభుత్వం రోడ్లపై ర్యాలీలు,నిరసన కార్యక్రమాలు,సభలు నిర్వహించకూడదని కొత్త ఆంక్షలు తేవడం దారుణమని విమర్శించారు.ఇలాంటి ఉత్తర్వులు గతంలో ఉంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చుండేది కాదేమోనన్నారు.గాంధీచేసిన పోరాటాలన్నీ రోడ్లపైనే జరిగాయని గుర్తు చేశారు.జగన్‌రెడ్డి ప్రభుత్వం తెచ్చిన ఉత్తర్వుల్లో ఇకపై నిరసన కార్యక్రమాలను పల్లెల్లోని పొలాలు,కాల్వలు,చెరువుల్లో, నిర్వహించలేమో అని ఆశ్చర్యం వ్యక్తంచేశారు.గుంటూరులో తొక్కిసలాట ఘటన జరగడం దురదృష్టకరమన్నారు.ఆ ఘటన జరిగిన 10నిమిషాల్లోనే మంత్రి అక్కడి వెళ్ళారు,.ఇప్పుడు అర్ధరాత్రి ఈ ఉత్తర్వులు ఇచ్చారని నిలదీశారు.వీటన్నింటిని గమనిస్తే ఈ ఘటనల వెనుక కుట్ర ఉందనే అనుమానం కలుగుతోందన్నారు.ఈ దేశంలో నిరసనలు తెలపడం,సభలు,సమావేశాలు,రా ్యలీలు నిర్వహించుకొనే హక్కు ఎవరికైనా ఉందన్నారు.ఏపి ఈదేశంలో ప్రత్యేకం కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు.

# ఎన్నారై దంపతులకు కన్నీటి వీడ్కోలు

**శోకసంద్రంలో పాలపర్రు**

**పెదనందిపాడు, జనవరి 3, ప్రభాతవార్త :** అమెరికాలోని న్యూజెరూసలేంలో ప్రమాదవశాత్తు మృతిచెందిన ముద్దన నారాయణ హరిత దంపతుల మృతదేహాలు అర్ధరాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాయి.అక్కడినుండి మృత దేహాలను అంబులెన్స్‌లో గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజకవర్గం పెదనందిపాడు మండలం పాలపర్రు గ్రామం చేరుకున్నాయి.వారి భౌతికకాయాలు పాలపర్రు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీ



కె.ఎస్.లక్ష్మణరావు,సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులు నివాళులర్పించారు.



# ఉపశమన సంరక్షణ చికిత్సా విధానాలపై వైద్యాధికారులకు ప్రత్యేక శిక్షణ




**గుంటూరు మెడికల్, జనవరి 3, ప్రభాతవార్త :** ఉపశమన సంరక్షణా చికిత్సా విధానాలపై వైద్యాధికారులు సమగ్ర శిక్షణ పూర్తి చేసుకొని క్యాన్సర్ దీర్ఘకాలిక క్యాన్సర్‌తో బాధపడే రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి జిఎస్ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.జిజిహెచ్ నాట్కో సెంటర్లో ఈనెల 2నుంచి 11వ తేదివరకు జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో ఉపశమన సంరక్షణ చికిత్సపై వివిధ విభాగాల వైద్యులు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ్లకు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది.రెండోరోజు కొనసాగుతున ్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా జిఎస్ నవీన్‌కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులకు మెరుగైన వైద్యసాయం అందించడానికి ఉపశమన సంరక్షణా చికిత్స ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.దీర్ఘకాలిక,నయంకానీ క్యాన్సర్ కిడ్ని,పక్షవాతం,గుండె జబ్బులతో బాధపడే వారు ఆస్పత్రులకు రాలేని పరిస్థితులు ఉన్నాయన్నారు.దీంతో వారు మానసికంగా,ఆరి ్థకంగా,సామాజికంగా క్రుంగిపోతున్నారన్నారు.వారిలో ఆత్మస్థైర్యం నింపి భరోసా నింపేందుకు ఉపశమన సంరక్షణ చికిత ్స విధానాలు ఎంతగానో దోహదపడతాయని స్పష్టంచేశారు.అందుకు ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం ఉంటుందని చెప్పారు.ఈ చికిత్సా విధానాలపై వైద్యాధికారులు మరింత అవగాహన పెంపొందించుకొని వారి అనుభవాలను ఇతరులతో పంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిజిహెచ్ క్యాన్సర్ విభాగాధిపతి డాక్టర్ జి.దుర్గాప్రసాద్,ప్యాలియం ఇండియా స్వచ్చంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ సునీల్ కుమార్,డాక్టర్ రాధ,షాలిని,వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పిఎఫ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**గుంటూరు, జనవరి 3, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థ,ప్రాంతీయ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రీజనల్ ఫిఎఫ్ కమీషనర్ రాజేశ్వర్ రాజేష్ మాట్లాడుతూ భవిష్యనిధి సభ్యులకు,పెన్షనర్స్‌కు ఎంతో సేవ చేయాలని ఆకాంక్షించారు.కార్యాలయానికి వచ్చిన ప్రతిఒక్కరికి ఆదేరోజు సమస్యను పరిష్కరించి మూడురోజుల్లో వారి క్లైయిమ్‌లను పరిష్కరించి కార్యాలయ ఖ్యాతిని పెంచాలని ఉద్యోగస్తులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కమిషనర్లు శ్రీకాంత్‌రెడ్డి,ఇంద్రనీల్ ఘోష్,సహాయక కమిషనర్ మాధవశంకర్,రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అంబడిపూడి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client **SRI NAGOJU SURESH, S/o Nagoju Ramaiah** intend to purchase the Plot No.137, admeasuring 200 sq.yds or 167.2 sq.yds in Sy.Nos. 1088, 1115, 1116, situated at Ganapur H/o Edulabad Village, Ghatkesar Mandal, the then Ranga Reddy District and now Medchal-Malkajgiri District and bounded on North: 25 Feet Wide Road, South: Plot No.138, East: Plot No.136 and West: 25 Feet Wide Road from its previous owner **SRI YAJALI MANDAIAH, S/o Y.C.Subba Rao** who is the legal heir of Y.C.Subba Rao for consideration by paying substantial amount.

If any person or persons having any concern, claim, right, interest or whatsoever in respect of above said property, they may put forth their objections with valid evidence within SEVEN DAYS from the date of this publication, failing which my client will proceed with getting executed the sale deed either in his favour or his nominee (s) and any objections received consequent to the scheduled time hereinabove will not be entertained.

Hence this Public Notice.

**Sd/- MOHAMMED ZUBAIR AKRAM,**
**SARDAR RAMAVATH,**
**Advocates,**
#2-3-717, First Floor Beside Masjid, Lalbagh, Amberpet, Hyderabad-500 013.
**Phone: 9949862999**

# తెల్లదొరల నాటి నల్ల చట్టాలను మళ్ళీ తెరపైకి తీసుకొచ్చిన వైకాపా ప్రభుత్వం

**-చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి బయపడుతున్న జగన్: 'వేగేశన'**

**బాపట్ల, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వం పనితీరు చూస్తుంటే తెల్ల దొరల పాలన గుర్తుకు వస్తుందని తెలుగుదేశంపార్టీ నియజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు.



స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెల్లదొరల నాటి నల్ల చట్టాలను వైసిపి ప్రభుత్వం మరళా తెర పైకి తీసుకు వస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సభలకు ప్రజావెల్లువ మొదలైనప్పటి నుంచి వైసిపి ప్రభుత్వం కుట్రలు ఇంకా ప్రారంబం కాలేదేమిటని అనుకునా న్నమన్నారు. అఖరికి చీకటి జివోలతో బయటపడ్డాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో మెమూ ఇలా చేస్తే మీరు మీ కుటుంబ సభ్యులు ప్రజల్లోకి వెళ్ళగలిగేవారా అని ప్రశ్నించారు. తన వైఫల్యాల వలన ఎంత మంది అమాకులు ప్రాణాలు పోయినా కనీసం స్పందించని ముఖ్యమంత్రి ర్యాలీలు, సభలు రద్దు చేశారంటే మా నాయకుడు చంద్రబాబు నాయుడుకు వస్తున్న ప్రజాధరణ చేసి ఎంత బయపడుతున్నాడో అర్థమవుతుందన్నారు. అయితే తన ప్రభుత్వ వైపల్యాలను కప్పిబుచ్చేందుకు మా నాయకుడికి వస్తున్న ప్రజాదరణ దెబ్బకు భయపడి మమ్మల్ని నియంత్రిచేందుకు బహిరంగ సభలను, ర్యాలీలను నిషేదిస్తూ ఆర్ధరాత్రి వేళ హాడాహుడిగా నల్ల జీవోను తీసుకువచ్చారన్నారు. రాజకీయంలో ఎదుర్కోనలేక ఇటువంటి కుట్రలు చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం తెల్ల దోరల నిరంకుశానికి కొనసాగింపుగానే రాజ్యాంగం ప్రసాధించిన భావ ప్రకటన స్వేచ్ఛను హారిస్తూ ఈ నల్ల చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. నల్ల చట్టాలను వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 'గ్రామాల్లో కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం'

**బాపట్ల, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** గ్రామ గ్రామాన కా ంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్‌పార్టీ జిలా ్ల అధ్యక్షులు గంటా అంజిబాబు అన్నారు. పట్టణంలోని గంటా అంజిబాబు స్వగృహంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. తొలుత బాపట్ల జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజి కేంద్ర మంత్రి జెడి శీలం అధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు గ్రామస్థాయిలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలోపార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుంద న్నారు. మహిళల అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమన్నా రు. ప్రస్తుతం దేశం, రాష్ట్రంలో



నిరంకుశపాలన సాగుతుందన్నారు. దానికి చమరగీతం పాడాలంటే మరళా తప్పనిసరిగా కా ంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలన్నారు. దానిలో బాగంగా ఈ నెల 10వ తేదినుంచి మూడు రోజుల పాటు మహిళా కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో అటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు, స్లోసైక్లింగ్, వంటి తదితర పాటీలను నిర్వహించటం జరుగుతుంద న్నారు. రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష నాయకులు ఒకరినోకరు విమర్శలు చేసుకుంటున్నారే తప్ప రాష్ట్రాభివృద్ధి గురించిపట్టించుకోవడంలేదన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరే విధానాలను అనుసరిస్తున్నాయన్నారు. ప్రస్తుతం మహిళల పై అనేక విదాలుగా దాడులు జరుగుతున్నా యన్నారు. కా ంగ్రెస్‌పార్టీ మహిళలకు అత్యంత ప్రాధాన్యతినిస్తూ వారి అభివృద్ధికి పాటు పడుతుందన్నారు. అనంతరం పట్టణ నూతన మహిళా కమిటి సభ్యులచే ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని పట్టణ మహిళా అద్యక్షురాలు రేణుక అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు దోనెపూడి దేవరాజ్, ఎస్వీఆర్‌కుమార్, నక్కల రాంబాబు, పఠాన్‌రాజేష్, శీలం సాగర్, బక్కా రోశయ్య, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 'భారత దేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే'

**బాపట్ల, జనవరి3, ప్రభాతవార్త :**



భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ అన్నారు. స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ బాలికల చదువుకోసం మొట్టమొదటిపాఠశాలను 1848లో జనవరి 1వ తేదిన అణిచివేతకు గురవతున్న నిమ్న జాతుల బాలికల కొసం పూనేలో బడి తెరిచిన తొలి భారతనారి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అడే బుజ్జి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**బాపట్ల, జనవరి03, ప్రభాతవార్త :** భారత దేవ ప్రప్రధమ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేఅని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం బాపట్ల కార్యకర్గ అధ్వర్యంలో మంగళవారం పూలే దంపతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ మహిళలు గడప దాటి బయటకు రాకుండా కట్టడి చేసే నాటి సమాజిక పరిస్థితుల్లో మహిళాభ్యుధయం కోసం కృషి చేసిన మహానీయురాలు



సావిత్రిబాయి పూలే అని అన్నారు. బాల్య వివాహాలు, మూడనమ్మకాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేసిప్రజల్లో చైతన్యం రగిల్చారన్నారు. మహిళలో చైతన్యం నింపడానికి విషేషంగా కృషి చేశారన్నారు. దేశంలో కరువు కోరల్లో అల్లాడుతున్న 2వేల మంది అనాద బాలలను అక్కునచేర్చుకున్న గొప్ప మానవతావాదులు పూలే దంపతులు అని అన్నారు. అమె జయంతిరోజు జాతీయ మహిళా ఉపాధ్యాయధినోత్స వంజరుపుకోవడం గర్వకారణమన్నారు. బహుజనులకు దేశంలోనే మొట్టమెదటిపాఠశాలను స్థాపించిన మహోన్నత వ్యక్తి పూలే అని అన్నారు. ఈకార్యక్రమంలో గోలపల శ్రీనివాసరావు, బీసి సంక్షేమం సంఘం రాష్ట్ర అద్యక్షులు కేశాని శంకరరావు, బాపట్ల కార్యవర్గ సభ్యులు బాపట్లరవికుమార్, జాగర్లమూడి లక్ష్మిపద్మావతి, పాల్గొన్నారు.

# 'గొప్ప మహిళా సంఘసంస్కర్త సావిత్రిబాయిపూలే'

**కర్లపాలెం, 3, ప్రభాతవార్త :** భారత దేశపు గొప్ప మహిళా సంఘ సంస్కర్తసాయిత్రిబాయిపూలే అని కర్లపాలెం అంబేద్కర్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు ఎం.పరమానందకుమార్ అన్నారు. సావిత్రిబాయి పూలేజయంతి వేడుకలను కర్లపాలెంలోస్థానిక గ్రామ చావిడి దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు ఈ .పోలీసురావు అధ్యక్షత వహించగాపరమానంద కుమార్ ,బీసి నాయకులుపివి సురేష్, ముఖ్య అతిధితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి సావిత్రిబాయి పూలేకు గొప్ప కృషిచేశా



అన్నారు. పోలీసు రావు మాట్లాడుతూ బాలిక విద్యనుప్రోత్స హించుటలో స్త్రీ సాధికారతలో అమె కృషి వెలకట్టలేదన్నారు. ఈ సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలువేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బీసి నాయకులు ఎన్‌శ్రీనివాసరావు, ఆర్ పున్నారావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి ...

**తాడేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :** మంగళగిరి విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో మంగళవారం ఆం ధ్రప్రదేశ్ బిసి సేన ఆధ్వర ంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే 192వ జయంతి కార్యక్రమం జరిగింది. సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి బిసి సేన జిల్లా అధ్యక్షులు గోలి నాగకుమార్, నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బిసి సేన నియోజకవర్గ అధ్యక్షులు సాదు వేణుగోపాల్, నాయకులు కుంచాల కిషోర్, మినీగ ఆంజనేయులు, గండికోట వెంకయ్య, నక్కా దుర్గారావు, గండికోట శ్రీకాంత్, ఒంటిపులి సుధాకర్, ఉద్దంటి రామారావు, గోపి పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# ఫేక్ యాప్‌లతో అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

**బాపట్లరూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** సైబర్ నేరగాళ్లు ఫేక్ యాప్‌ల ద్వారా వేల పెట్టుబడులు పెట్టి లక్షల రూపాయలు సంపాదించవచ్చుఅంటూ వచ్చే ఫేక్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కి విలువైన సమాచారం, నగదును నష్టపోవద్దన్నారు. మీ వ్యక్తిగత సమాచారాన్ని ఫేక్ యాఫ్‌లలో నమోదు చేయవద్దన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో రోజురోజుకు అన్‌లావాదేవీలు పెరిగిపోతున్నాయని ఎక్కువ మంది కష్టపడకుండా సులభంగా డబ్బు సంపాదించే మార్గాలను అన్వేషిస్తున్నారన్నారు. దీనినే సైబర్ నేరగాళ్లు మంచి అవకాశంగాతీసుకుంటున్నారన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చునని నకిలీ యాప్‌లలో పెట్టుబడులను పెట్టిస్తున్నారన్నారు. అ తరువాత డబ్బులు ఇవ్వకుండా వినియోగ దారులను మోసం చేస్తున్నారన్నారు. వినియోగ దారులు ఫేక్ యాప్‌లలో



డబ్బులను పెట్టుబడి పెట్టినా సైబర్‌నేరగాళ్ళ వలలో చిక్కడమే కాకుండా బ్యాంకు ఖాతా సమాచారం అంతా చోరికి గురై ఖాతా కాళీ అయ్యే ప్రమాదం ఉందన్నారు. అందువలన ప్రజలు నకిలీ యాప్‌లలో మీ వ్యక్తిగత సమాచారం, అధార్, పాన్‌కార్డులు ఓటిపిలను పంచుకోవద్దన్నారు. ఒకవేల నకిలీ యాప్‌లలో మోసాలకు గురైన వారు వెంటనే సంబందిత బ్యాంకు దగ్గరలో ఉన్నపోలీసు స్టేషన్‌కు వెళ్ళి పిర్యాదు చేయాలన్నారు. అదే విధంగా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు.

# 'మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి ఫూలే'

**తాడేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రభాయి ఫూలే 192వ జయంతి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిదిగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్ హాజరై సావిత్రిభాయి ఫూలే చిత్రపటానికి పూలమాలవేసి



నివాళులర్పించారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నం నాగబాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వాకా మాధవరావు, అధ్యక్షులు ఆలా శివాజీ, సంఘం నాయకులు తిరువీధుల కిరణ్, ఉడతా శ్రీనివాసరావు, ఎనుముల నరసింహారావు, నూతక్కి ఏడుకొండలు మహిళా విభాగం నాయకురాలు కాగితాల స్వాతిగౌడ్, కాటూరి పావని తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ

**మంగళగిరి, జనవరి 3, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్లను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆరే మంగళవారం పంపిణీచేశారు. 4వ సచివాలయంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి పాల్గొని నూతనంగా మంజూరైన 1007కొత్తపెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తన



సుదీర్ఘ పాదయాత్రలో వృద్ధులు, వికలాంగులు, వితంతువుల అవస్థలు అవసరాలను గమనించారన్నారు. పేద మధ్యతరగతి వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి అండగా ఉండడానికి ప్రభుత్వం తరపున పెన్షన్లు అందజేయాలని సంకల్పించారని అన్నారు. ప్రస్తుతం రూ.2500ల నుండి రూ.2750లు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. ఇలా పెంచుకుంటూ వచ్చే సంవత్సరానికి రూ.3000లు పెన్షన్ అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తాడేపల్లి మంగళగిరి నగరపాలక సంస్థ కమీషనర్ శారదాదేవి, డీఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరసం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

**తెనాలి, జనవరి 3, ప్రభాత వార్త :** ఫిబ్రవరి 1,12తేదీలలో 80సంవత్సరాల తర్వాత ప్రతిష్టాత్మకంగా తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరగనున్న అభ్యుదయ రచయితల సంఘం 19వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని పాఠశాల, కళాశాల విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన సంఘం కార్యవర్గ సభ్యుడు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మానవీయ శాస్త్రం పూర్వ పీఠాధిపతి ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి తెలిపారు. స్థానిక కొత్తపేటలోని సిపిఐ కార్యాలయంలో అరసం గుంటూరు జిల్లా, అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో కృపాచారి ముఖ్య అతిథిగా పాల్గొని వివరాలు వెల్లడించారు.



జనవరి 21,22తేదీలలో ఉదయం పూట తాలూకా జూనియర్ కళాశాలలో జరగనున్న ఈ పోటీలలో 9నుండి 10వ తరగతి విద్యార్థుల కేటగిరిలో కథ చెప్పండి, వ్యాస రచన, వకృత్వం మూడు విభాగాలలో పోటీలను నిర్వహిస్తారు. పంచతంత్ర, చందమా, బాలమిత్ర, చెకుముకి ఇలాంటి పత్రికల్లోని ఒక కథను ఏడు నిమిషాలకు మించకుండా చెప్పాలన్నారు. పుస్తక పఠనం ప్రయోజనాలు అనే అంశంపై మూడు పేజీలు మించకుండా 45నిమిషాలు వ్యాసం రాయాలన్నారు. వకృత్వ పోటీలలో భాగంగా స్వాతంత్ర ఉద్యమంలో తెనాలి ప్రాముఖ్యత అనే అంశంపై ఎనిమిది నిమిషాలలో ప్రసంగించాలని, ప్రతి కేటగిరిలో ఒక్కో పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలన్నారు. ఈ విభాగంలో ప్రతి అంశంలో రూ.100ప్రధమ, 750తృతీయ, 500తృతీయ బహుమతులు ఉంటాయన్నారు. ఇదే విధంగా ఇంటర్, డిగ్రీ స్థాయి కళాశాల విద్యార్థులకు సాహిత్య క్విజ్, వ్యాసరచన, వకృత్వం పోటీలు జరుగుతాయన్నారు. ప్రతి అంశంలో ఒక్కో కళాశాల నుండి ఇద్దరు మాత్రమే పాల్గొనాలని, తెలుగు బాష సాహిత్యంలో సాహిత్యాలకు సంబంధించిన ప్రశ్నలు క్విజ్‌లో ఉంటాయన్నారు. తెనాలి పరిసర ప్రాంత ఆధునిక రచయితలు లో మీకు నచ్చిన ఒక కథ రచయిత గురించి వ్యాసం రాయాలన్నారు. పకృత్వంలో భాగంగా గురజాడ, దేశభక్తి, గేయం విశిష్టత అనే అంశంపై ప్రసంగించాలన్నారు. ఈ విభాగాలలో ప్రతి అంశంలో రూ.1250ప్రధమ, రూ.1000ద్వితీయ, 750తృతీయ బహుమతులు ఉంటాయన్నారు. ఆసక్తి కల బాలబాలికలు జనవరి 19లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు చెరుకుమల్లి సింగారావు 9177174389, కనపర్తి బెన్‌హర్ 7729971471నంబర్లను సంప్రదించాలన్నారు. విజేతలైన విద్యార్థులకు ఫిబ్రవరి11, 12న జరిగే అరసం రాష్ట్ర మహాసభలో ప్రముఖల చేతుల మీదుగా నగదుతో పాటు జ్ఞాపిక ప్రశంస పత్రాన్ని అందజేస్తారని కృపాచారి తెలియజేశారు. ఈ సమావేశంలో అరసం ఆహ్వాన సంఘ కార్యదర్శి కార్యవర్గ సభ్యులు గోగినేని కేశవరావు, షేక్ అబ్దుల్ హకీంజాని, దేవిశెట్టి కృష్ణారావు, కొండమూది రమేష్‌బాబు, వెనిగళ్ళ నారాయణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయురాలు సావిత్రిబాయి పూలే

**తెనాలి, జనవరి 3, ప్రభాతవార్త :** భారతీయ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మహానీయురాలని, పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేడిబోయిన గంగాయాదవ్ అన్నారు. మంగళవారం బిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి 192వ జయంతి మహోత్సవంలో ఆయన ఆమె చిత్రపటానికి పూలమావేసి ఘన



నివాళులర్పించారు. బీసీ నాయకులు కందుల సాంబశివరావు గౌడ్, లక్ష్మీనారాయణ, రాజా రమేష్, సుబ్రహ్మణ్యం, ఇజ్రాయిల్, శాస్త్రి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



**పెదరావూరులో ....** పెదరావూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సావిత్రిబాయి 192వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రదానోపాధ్యాయుడు కె.ప్రభాకర్‌రావు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు చదువు నేర్పిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలేని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నాడు వారు సాంగ్స్వేతమైన త్యాగ నిర్ణయాలు తీసుకోకపోతే నేడు నిరక్షరాస్యత తాండవించేదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్దులు పాల్గొన్నారు.

# ఎస్‌జె మూడిలో తేదేపా రచ్చబండ యువ గళం పోస్టర్ ఆవిష్కరించిన ఆలపాటి

**తెనాలి, జనవరి 3, ప్రభాత వార్త :** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తుందని మాజీ మంత్రి, తేదేపా తెనాలి ఇన్‌చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సంగంజాగర్లమూడి గ్రామంలో రధశాల వద్ద ఆయన రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి పలు



సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రోజులు చెల్లాయని, ప్రజలంతా కళ్ళు తెరిచి వాస్తవాలు తెలుసుకుంటున్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి ఇక నూకలు చెల్లాయని, ఎన్నికలు ఎపుడు వచ్చినా ప్రజలు గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం నారా లోకేష్ సాదయాత్ర యువగళం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.

# సావిత్రిబాయి వేడుకల్లో మౌలాబీకి సత్కారం

**తెనాలి, జనవరి 3, ప్రభాత వార్త :** సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకుని స్దానిక బాయక్స్ హైస్కూల్లో మంగళవారం పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపకుడు తన్నీరు శివశంకర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన



నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూలు ప్రధానోపాధ్యాయురాలు షేక్ మౌలాబీని ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సిహెచ్ భానుప్రసాద్, కె.శ్రీనివాసరావు, చావలి రాంబాబు, ఉపాధ్యాయులు రాజేశ్వరి, కృష్ణవేణి, ప్రకాష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి

**అసిస్టెంట్ కమీషనర్ ఎం.గోపాలరావు**

**తెనాలి, జనవరి 3, ప్రభాత వార్త :** మార్కెట్, మున్సిపల్ ప్రాంతం ఏరియాలో వ్యాపారస్తులు తమ దుకాణాల వద్ద చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ అసిస్టెంట్ కమీషనర్ ఎం.గోపాలరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బహిరంగం రోడ్లపై చెత్త పడిస్తే వారిపై



చర్యలు తీసుకోవడంతో పాటు, అపరాధ రుసుము వసూలు చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు మున్సిపల్ హెల్త్ అధికారిని హెలెన్‌రాణి వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆకురాతి రామచంద్రరావు, శానిటరీ సెక్రటరీలు, నగర దీపికలు పాల్గొన్నారు.

# స్టీవెన్‌బాబుకు సత్కారం

**తెనాలి, జనవరి 3, ప్రభాత వార్త :** తెనాలిలో జరుగుతున్న ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రముఖ హాస్యనటులు పినపాటి స్టీవెన్‌బాబు ను, తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లూరి రాజా, ఎం.మనోహర్ నాయక్, కె.రఘునాథ్, ఎస్.నాని,



నాగరాజు, జకరయ్య, నరసింహాచారిలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.పోతురాజు, శ్రీనివాసరావు, డి.భవాని, జగన్, రాఘవరావు, రవీందర్, దుర్గ, హేమంత్‌కుమార్, గుమ్మడి ప్రసాద్, సాంబశివరావు, మహేష్, శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# 17వ వార్డులో ఆలపాటి బాదుడే బాదుడు కార్యక్రమం

**తెనాలి, జనవరి 3, ప్రభాత వార్త :** పట్టణంలోని 17వ వార్డులో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులకు బిల్లులు ఇస్తున్నారని, చెత్త పన్నుకు బిల్లు ఇవ్వడం లేదని



మహిళలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం ఇలాంటి అనాగరిక చర్యలు మానుకోవాలని లేదంటే ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్నాబత్తుని జయలక్ష్మి, అన్నం పిన్నారావు, కావేటి సామ్రాజ్యం, మహ్మద్ ఖుద్దూస్, ఈదర వెంకట పూర్ణచంద్, కుదరవల్లి శ్రీనివాస్, దేసు యుగంధర్, రావిసూర్యకిరణ్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దివి లీలా మాధవరావు

**తెనాలి, జనవరి 3, ప్రభాత వార్త :** నూతన సంవత్సరం సందర్భంగా రేషన్ డీలర్ల రాష్ట్ర అధ్యక్షులు దివి లీలామాధవరావు మంగళవారం తెనాలి తహశీల్దార్ కె.రవిబాబుకు పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లు కోటిరెడ్డి, అశోక్‌కుమార్, నాగేశ్వరరావు, బిఎన్ మల్లేశ్వరి, పద్మావతి, నవీన్‌కుమార్, ముకేష్, సోనియా బేగం పాల్గొన్నారు.



# వైఎస్సార్ పింఛన్లు పంపిణీ

**నూజెండ్ల, జనవరి3, ప్రభాతవార్త:** వైకాపా ప్రజా సంక్షేమ పాలనను ఓర్వలేక తెదేపా తప్పుడు ప్రచారం చేస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలకేంద్రమైన నూజెండ్లలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం సభలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్లు అందిస్తుందన్నారు. సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని చెప్పారు. తెదేపా స్వార్థ రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. వినుకొండ నియోజకవర్గంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాతే అభివృద్ధి జరిగిందన్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న జీ.వీ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. వినుకొండ పట్టణంలో తాగునీటి సమస్య, ఘాట్ రోడ్డు, చెరువు కట్టల నిర్మాణాలు పనులు చేశామని చెప్పారు. వైకాపాను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ సభకు ఎంపిపి మేడం జయరామిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, వైస్ ఛైర్మన్ కొమ్మిరిశెట్టి రామారావు, మండల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు కొత్త కృష్ణారెడ్డి, జెడ్డా రామయ్య, వంగూరి ప్రసాద్, సర్పంచ్‌లు కంచర్ల బాబు, పర్మి శేషు, దాసు శ్రీను, సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, పారా వెంకటేశ్వర్లు, ఎంపిడివో జిలానీబాషా, ఏపీవో నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యం ఖూని అవుతుంది : ఎంఐఎం

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యం ఖూని అవుతుందని ఎంఐఎం నాయకులు అన్నారు. మంగళవారం ఎంఐఎం నాయకులు మౌలాలి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణాలు మానుకుంటారా అని ప్రశ్నించారు. అదే విధంగా రాష్ట్రంలో ర్యాలీలు, సభలు, రోడ్‌షోలు జరపవద్దని జీవో ఇవ్వడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందన్నారు. కందుకూరు, గుంటూరు ప్రమాద ఘటనలను సాకుగా చూపి జగన్ సర్కార్ నిరంకుశ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతిపక్షాలు అణచివేసే కుట్రలో భాగంగానే పోలీస్‌యాక్ట్ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. అధికారపార్టీకి కూడా ఇదే షరతులు వర్తిస్తాయా అని ప్రశ్నించారు. బ్రిటీష్‌కాలం నాటి జీవోలు అమలు చేయడం, ఉద్యోగులకు కనీసం జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం పాలన చేయడం సిగ్గుచేటని ఎంఐఎం నాయకులు మౌలాలి అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



# రావిపాడు రోడ్డులో రోడ్డు ప్రమాదం

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** మండలంలోని రావిపాడు గ్రామం వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తెల్లవారుజామున ఈ సంఘటన జరిగింది. ఆటోను బస్సు ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆటో నుజ్జునుజ్జైంది. గాయాలైన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగుదేశం సభలకు, ర్యాలీలకు అడ్డు చెప్పడం దారుణం

**నకరికల్లు, జనవరి 3 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించకుండా వైకాపా ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం అత్యంత దారుణమని, ప్రజాస్వామ్యానికి ఇది మాయని మచ్చ అని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశంపార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని అధికారపార్టీ ఇటువంటి అడ్డంకులు సృష్టించడం శోచనీయమన్నారు. కందుకూరు, గుంటూరు సభలలో జరిగిన విషాదాలను అడ్డం పెట్టుకొని ప్రభుత్వం కొత్త నాటకానికి తెర తీసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు. రోడ్లపై, వీధుల్లో బహిరంగ సభలు నిర్వహించకూడదనే నిర్ణయం హాస్యాస్పదంగా ఉందన్నారు. జాతీయ, రాష్ట్ర, మున్సిపల్, పంచాయితీ రహదారుల మార్జిన్‌లలో అనుమతులు ప్రభుత్వం ఇవ్వకపోతే ప్రతిపక్షాలు ఎక్కడ కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. సభలు నిర్వహిస్తే పోలీస్‌యాక్ట్‌ను అమలు చేస్తామని హెచ్చరికలు చేయడాన్ని ఆయన ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు ఎంతో విలువ ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిపక్షాలు, అధికారపక్షం కలిసి నడవాల్సి ఉంటుందన్నారు. ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువచ్చే బాధ్యత ప్రతిపక్షాలదేనన్నారు. అటువంటిది ప్రశ్నించినా, తప్పును ఎత్తి చూపినా, ప్రజా అవసరాలను తెలియజేసినా పోలీస్ కేసులు, నిర్బంధాలు, సభలు, ర్యాలీలకు నిరాకరణ పాలకుల చేతకానితనానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ తీరు మారకుంటే ప్రజలు తగిన బుద్ధిచెప్తారని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య హెచ్చరించారు.

# నియోజకవర్గంలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :**

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మంగళవారం నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గంలోని పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. అనారోగ్యంతో బాధ పడుతున్నవారిని పలకరించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలోనూ, మండలంలోనూ, పలు గ్రామాలలో సుమారు 15 టిడిపి కుటుంబాలను ఈ సందర్భంగా కలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని వారికి సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడకుండా ఉండాలన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అండగా నిలుస్తానని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



**లలితాదేవి కాలనీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం...** పట్టణ శివారులోని లలితాదేవి కాలనీలో మంగళవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అత్యంత అధ్వాన్నంగా ఉందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. మూడేళ్ళ వైకాపా పాలనలో ప్రభుత్వం ప్రజలను అనేక ఇబ్బందులు పెడుతుందన్నారు. ప్రజల పట్ల కనీసం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తుందన్నారు. పదేపదే పన్నుల భారాన్ని, నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ ప్రజల జీవితాలను అంధకారంలోకి నెడుతుందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా అరవింద్‌బాబు ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్నది టిడిపి ప్రభుత్వమని, చంద్రబాబునాయుడును రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పార్టీ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న రైతుకూలీలకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థిక చేయూత

**చిలకలూరిపేట, జనవరి3, ప్రభాతవార్త:** మండలంలోని దండమూడి గ్రామానికి చెందిన రైతుకూలీలు పెదనందిపాడు మండలంలో కూలీ పనులకు వెళ్లి పురుగుమందుల వల్ల అనారోగ్యానికి గురై గుంటూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న విషయం విదితమే. కాగా మంగళవారం జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధినేత షేక్ జాన్‌సైదా దండమూడి గ్రామంలో భాదితులు ఇళ్లకు వెళ్లి ఒక్కొక్కరికి రూ3వేల వంతున 18మంది కూలీల కుటుంబాలకు రూ54వేలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబసభ్యులకు అందించారు. గ్రామంలో ముగ్గురు దివ్యాంగులకు ఒక్కొక్కరికి 2వేల చొప్పున మొత్తం 6వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మానుకొండవారిపాలెం మాజీ సర్పంచ్ కల్లి వెంకటరెడ్డి, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకుడు షేక్ అబ్దుల్ రవూఫ్, గొంటు శ్రీనివాసరెడ్డి, షేక్ కరిముల్లా, మానుకొండ శేషిరెడ్డి, మోహిద్దిన్, యూసూబ్, వలి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలి

**చిలకలూరిపేట, జనవరి3, ప్రభాతవార్త:** సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఎంఎస్ కళా ్యణమండపంలో జరిగిన సచివాలయ కన్వీనర్లు మరియు గ్రామ వాలంటీర్ల సమన్వయ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ వాలంటీర్లకు మంచి భవిష్యత్ ఉంటుందని, వాలంటీర్లకు వైసిపి ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. సచివాలయ కన్వీనర్లతో కలిసి వాలంటీర్లు పనిచేయాలని, సచివాలయ వ్యవస్థను మరింతగా ప్రజలకు చేరువ చేసేందుకు సిఎం జగనన్న వాలంటీర్లతోపాటు సచివాలయ కన్వీనర్లు, గృహసారధులను నియమిస్తున్నారని తెలిపారు. పట్టణ వాలంటీర్లు ఏటువంటి అపోహలకులోను కాకుండా సచివాలయ కన్వీనర్లు, రధసారధులతో కలిసి ప్రజలలోని ప్రభుత్వాన్ని, పార్టీని తీసుకువెళ్లేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పధకాలను ఎప్పటి కప్పుడు ప్రజలకు తెలియచేయాలన్నారు. అనేక సంక్షేమపధకాల లబ్ది నేరుగా ప్రజల ఖాతాలలోకి జమ అవుతున్నాయని, ఏలాంటి అవినీతి లేకుండా ప్రభుత్వ పధకాలు ప్రజలు పొందటం ఒక్క వైసిపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. అనంతరం మంత్రి విడదల రజినిని, ఇటీవల మూడు మండలాలకు నియ మితులైన అధ్యక్షులను వైసిపి పార్టీ నాయకులు, కౌన్సిలర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మూడు మండలాల అధ్యక్షులు, షేక్ దరియావలి, బేరింగ్‌మౌలాలి, వైసిపి పార్టీ కౌన్సిలర్లు పార్టీలో వివిధ హోదాలలో పనిచేసే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సుబ్బారావుకు తెదేపా నేత పట్టాభి నివాళి

**నాదెండ్ల, జనవరి3, ప్రభాతవార్త:** ప్రముఖ యూట్యూబ్ విశ్లేషకుడు కుండబద్దలు సుబ్బారావు మృతి చెందిన సంగతి విదితమే. కాగా మంగళవారం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ గణపవరంలోని కుండబద్దలు సుబ్బారావు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా టిడిపి నేత పట్టాభి మాట్లాడుతూ యూట్యూబ్ ఛానల్‌ద్వారా తను నిర్వహించే కార్యక్రమంలో నిరంతరం ప్రజా సమస్యలపై గళం వినిపించే కాటా సుబ్బారావు మృతిచెందటం భాదాకరమన్నారు. జగన్మోహన్‌రెడ్డి అనుసరిస్తున్నప్రజా వ్యతిరేక విధానాలను కుండబద్దలు కొట్టినట్లు వినిపించింది సుబ్బారావు మాత్రమేనని అన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, తదితర టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సుబ్బారావు బౌతిక కాయానికి నివాళులు అర్పించారు.



# తెదేపా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి

**చిలకలూరిపేట, జనవరి3, ప్రభాతవార్త:** పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సావిత్రిబాయిపూలే 192వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే సామాజిక విప్లవకారుడిగా ఘనతకెక్కిన జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయి పూలే కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురిఅవుతున్న నిమ్మజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కులకోసం పోరాడిందన్నారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహనికి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి షేక్ జరీనాసుల్తానా, మరియు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు బిట్రా శ్రీదేవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిసిసెల్ అధ్యక్ష, కార్యదర్శులు తస్నీరు పుల్లారావు, మూదుకూరి వెంకట శివరాం, నాయకులు మద్దిబోయిన శివ, యడ్లపాడు మండల అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, కంచర్ల శ్రీనివాసరావు, దామర్ల మనోహర్, కొండా వీరయ్య, తుపాకుల అప్పారావు, జంజనం వెంకటేశ్వరరావు, నిమ్మకాయల ప్రసాద్, గుమ్మా ప్రసాద్, పార్టీలో వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా పట్టణ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



# సిబిఎస్ఈ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన శ్రీలతకు అభినందన

**చిలకలూరిపేటటౌన్, జనవరి3, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన సిబిఎస్ఈ పరీక్షలలో నవోదయ పూర్వవిద్యార్ధిని, సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్ లో చదువుతున్న విద్యార్ధిని అయిన శ్రీలత 500 మార్కులకుగాను 486 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు సాధించారు. కాగా మంగళవారం ఆమెను సాదినేని చౌదరయ్య స్కూల్ డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, ముఖ్య అతిధిగా పాల్గొన్న ధనలక్ష్మీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరక్టర్ యం లింగయ్యచౌదరిలు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ భాష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఇచ్చినమాట నెరవేర్చే నేత సిఎం జగన్ : రజనీ

**యడ్లపాడు, జనవరి 3, ప్రభాతవార్త :** చెప్పిన మాట నెరవేర్చే నాయకుడు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అని, పాదయాత్రలో 2వేల నుండి 3వేల రూపాయల వరకు పించన్‌లు పంపిణీ



చేస్తానని చెప్పి నేడు 2750రూపాయలకు పెంచటం జరిగిందని రాష్ట్ర వైద్య అరోగ్య శాఖా మంత్రి విడదల రజని పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని టీటీడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నూతన పించన్ల పంపిణీ కార్యక్రమంలో అమె ముఖ్యఅతిధిగా పాల్గొన్ని నూతన పించన్ల పంపిణీ నిర్వహించి అనంతరం ప్రసంగించారు. ఎంపీపీ పిడదతల ఝాన్సీసాగర్, సర్పంచ్ కారుచోల హేమ, జడ్పీటీసీ ముక్తావాసు, ఎంపీటీసీ కీర్తి అరుణ్‌కుమార్, ఎంపీడీవో హనుమారెడ్డి, తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, మండల నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగునికి నూతన పెన్షన్ అందజేత

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగునికి నూతనంగా మంజూరైన పెన్షన్‌ను 12వ వార్డుకు చెందిన వాలంటీర్ క్రోసూరి రూపాదేవి మంగళవారం అందజేశారు. పట్టణంలోని 12వ వార్డులో నివాసం ఉండే ఈవూరి రత్నాకరరెడ్డి కదలలేని స్థితిలో ఉన్నారు. ఆయన గుంటూరులో చికిత్స పొందుతున్నారు. దివ్యాంగుని పెన్షన్‌కు ఇటీవల రత్నాకరరెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో జనవరి నెలలో ఆయనకు నూతన పెన్షన్ మంజూరైంది. వాలంటీర్ రూపాదేవి గుంటూరులో ఉన్నటువంటి రత్నాకరరెడ్డిని కలిసి నూతన పెన్షన్‌ను అందజేశారు. రత్నాకరరెడ్డి కుటుంబసభ్యులు మాట్లాడుతూ పెన్షన్ మంజూరు కావడంతో పాటు గుంటూరులో చికిత్స పొందుతున్న తమ కుటుంబసభ్యులు రత్నాకరరెడ్డికి ఎమ్మెల్యే గోపిరెడ్డి, వార్డు ఇన్‌ఛార్జి భూమిరెడ్డి కొండారెడ్డి పెన్షన్ మంజూరు చేయించారని తెలిపారు. ప్రభుత్వం తరపున పెన్షన్ అందజేసిన వారికి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఆత్మీయ సమావేశానికి హాజరైన మాజీమంత్రి కాసు

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** పట్టణంలోని 9వ వార్డులో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి హాజరయ్యారు. కట్టా రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని ఆయన సందర్శించారు. 35 మంది వృద్ధులకు దుప్పట్లు, చీరలు, చేతి స్టాండ్‌లు బహూకరించారు. వృద్ధుల వివరాలను అడిగి మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కపలవాయి శివప్రసాద్, కట్టా రమేష్, చల్లా శ్రీను, కరిముల్లా, జాన్‌పాల్, 157 కరిముల్లా, బోయిన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# యూనివర్శిటీ పోటీలలో విక్టరీ విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** యూనివర్శిటీ పోటీలలో విక్టరీ విద్యార్థులు విజయభేరి మోగించారు. వివరాలను మంగళవారం కళాశాల ఛైర్మన్ ఒద్దుల సుబ్బారెడ్డి తెలియజేశారు. విజేతలైన విద్యార్థులను ఆయన అభినందించారు. యూనివర్శిటీ ఆవరణలో అంతర్ కళాశాలల ఖోఖో పోటీలను మంగళవారం నిర్వహించారు. పురుషుల ఖోఖో పోటీలలో పాల్గొన్న విక్టరీ డిగ్రీ కళాశాల జట్టు మంచి ప్రతిభను చూపింది. పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచింది. క్రీడాకారులను అభినందించిన వారిలో ఛైర్మన్ ఒద్దుల సుబ్బారెడ్డితో పాటు ఎన్.కృష్ణంరాజు, ప్రిన్సిపాల్ ఎం.రాజశేఖరరెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.



# జిల్లా కలెక్టర్‌ను కలిసిన బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌ను మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో మంగళవారం కలిశారు. 2023 నూతన సంవత్సరం శుభాకాంక్షలను ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఆయన తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలో మెరుగైన సేవలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో అంకితభావం కలిగిన కలెక్టర్ తొలిసారిగా రావడం సంతోషమన్నారు. అదే విధంగా అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లా కలెక్టర్ ముందుకు వెళ్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ స్వచ్ఛంధ సంస్థలు, వ్యాపార సంఘాలు నిర్వహించే వివిధ కార్యక్రమాలలోనూ జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పాల్గొని ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. నూతన సంవత్సరంలోనూ జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అందించే మెరుగైన పాలన త్రికోటేశ్వరస్వామి చల్లని దీవెనలతో అందరికీ అందాలని ఈ సందర్భంగా కపలవాయి విజయ్‌కుమార్ ఆకాంక్షించారు.



# పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

**నరసరావుపేట టౌన్, జనవరి 3 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 9వతేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన జరుగుతుందని సంఘం నాయకులు ఆనందరావు, ఆంజనేయులు తదితరులు తెలియజేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ పెండింగ్ వేతనాల కొరకు 4,5,6,7 తేదీలలో కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు కె.సి.బాదుల్లా, వెంకటసుబ్బయ్య, హనుమంతు తెలియజేశారు.

# ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పి నాయకుల సమావేశం

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** స్థానిక ఎన్‌జిఓహోంలో మంగళవారం ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పి ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. జనవరి 11న బెంగుళూరులో జరిగే జాతీయ మహాసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.నగేష్, కూచిపూడి సత్యం, జి.ఆనంద్, కోటేశ్వరరావు, బాబు, నగేష్, కోటి, దేవదానం తదితరులు నాయకత్వం వహించారు. ఎంఎస్‌పి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# రూ.5 కోట్లతో కోటప్పకొండలో అభివృద్ధి

**నరసరావుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండను రూ.5 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే గోపిరెడ్డి పరిశీలించారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలకు టెంకాయ కొట్టి శంఖుస్థాపన చేశారు. దేవస్థానం పైన రేకుల షెడ్డు, ఘాట్ రోడ్డు మధ్యలో ఉన్న విగ్రహాలకు, దేవస్థానానికి పెయింటింగ్



వేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆనందవల్లి గెస్ట్‌హౌస్‌కు శంఖుస్థాపన చేశారు. ఈ ఏడాది కోటప్పకొండ తిరునాళ్ళకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కోటప్పకొండ చుట్టు పక్కల ఉన్న లింక్ రోడ్లను రూ.50 లక్షలతో మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. అదే విధంగా కోటప్పకొండపై షాట్ రూములు, అన్నదాన సత్రం తిరునాళ్ళ సమయానికి సిద్ధం చేస్తామన్నారు. కొండ దిగువ భాగాన ఆర్చి నిర్మాణం ఉంటుందన్నారు. 45 రోజులు ముందుగానే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. బస్సులకు వన్‌వే ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా పర్యాటక కేంద్రంలో బోటింగ్, పక్షుల కేంద్రాలు, సోలార్ లైట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. పాత కోటయ్యస్వామి వద్దకు వెళ్ళేందుకు నడక మార్గాన్ని ఇప్పటికే కొంతమేరకు అధికారులు సిద్ధం చేశారని తెలిపారు. పది నెలల్లో మెట్ల మార్గాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. యల్లమంద వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పనుల పరిశీలన అనంతరం ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలయ ఈఓ వేమూరి గోపి, ఎంపిపి మూరబోయిన సుబ్బాయమ్మ - శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అవినీతికితావు లేకుండా నేరుగా లబ్దిదారులకు సంక్షేమ పథకాలు: మంత్రి నాగార్జున

**బాపట్ల, జనవరి 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అవినీతికి తావు లేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లబ్దిదారులకు నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వైఎస్ఆర్ పింఛన్ కానుక పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా సిఎం వైఎస్ జగన్ ఫించన్‌లను అందినస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్థికపరిస్థితి బాగా లేనప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి



ప్రజలకులక్షల కోట్ల రూపాయలునేరుగా అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు ఇబ్బ ంది లేకుండా ప్రస్తుతం ఇస్తున్న రూ. 2500 ఫించన్‌ను రూ. 2750కు పెంచటం జరిగిందన్నారు. ప్రతి నెల 1వ తేదిన ఫించన్ దారుల ఇంటికి వెల్లి తలుపులు తట్టి డబ్బులు అవ్వాతాతలకు వాలంటీర్ల ద్వారా అందించటం జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లాలో 2లక్షల 29వేల మందికి రూ. 62.25కోట్ల రూపాయలు పంపిణి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైతులనుఅదుకోవాలని రైతు రుణమాఫీ అమలు చేశామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికిరైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం వైఎస్ ఆర్ ఫిచన్ కానుక నగదు చెక్కును ఎమ్మెల్సీ పోతుల సునీత, జిల్లా విజయకృష్ణన్‌తో కలిసి లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# లంకభూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ రాజకుమారి, సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ

**కొల్లివర, జనవరి 3 ప్రభాతవార్త:** లంక భూముల్లో ఏ, బి, సీ మూడు రకాలు ఉన్నాయని.. వాటిలో కొల్లివర మండలంలో ఉన్న లంక భూములు సీ కేటగిరీలో ఉన్నట్లు జాయింట్ కలెక్టర్ రాజకుమారి చెప్పారు. మంగళవారం మండల పరిధిలోని అన్నవరపులంక, బొమ్మువానిపాలెం కృష్ణానది పరివాహక ప్రాంతంలోని లంకభూములను జాయింట్ కలెక్టర్ రాజకుమారి, సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ పరిశీలించారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఎంత భూమి సాగులో ఉంది.. ఎంత మంది రైతులు ఇన్ని సంవత్సరాల నుండి ఏఏ పంటలు పండిస్తున్నారు. .పంటలు ముంపు కు గురైతే



రైతులకు నష్ట పరిహారం ఏమైనా ఇస్తున్నారా.. గతంలో ఈ భూములకు సంభందించిన అనుభవదారుల సర్వే నిర్వహించారా అని రెవిన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడకు వచ్చిన రైతులను కూడా గతంలో ఏమైనా పట్టాలు ఇచ్చారా అని అడిగారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఈ భూములను బీ కేటగిరీకు మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నట్లు చెప్పారు. అనుభవదారుల భూసర్వేను పునః పరిశీలించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్ నాంచారయ్య, ఎంపిడిఓ శ్రీనివాసులు, డిప్యూటి తహాశీల్దార్ బాలకృష్ణారెడ్డి, ఆర్ఐ శ్రీనివాసరావు, సర్వేయర్ వరప్రసాద్, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'వైయస్ఆర్ పెన్షన్ కానుక' గోడపత్రిక ఆవిష్కరణ

**దుర్గి, జనవరి 3, ప్రభాతవార్త :** వైయస్ఆర్ పెన్షన్ కానుక వాల్‌పోస్టర్‌ను మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్, ఎంపిడిఓ జి. యల్. లక్ష్మీనారాయణ గుప్తా, కార్యాలయ సిబ్బంది చేతుల మీదుగా పెన్షన్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.



# ఘనంగా సావిత్రిభాయి పూలె జయంతి

**దుర్గి, జనవరి 3, ప్రభాతవార్త :** సంఘ సంస్కర్త సావిత్రిభాయిపూలె 192వ జయంతి మంగళవారం దుర్గిలో ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ ఆవరణలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘ నాయకులు సావిత్రిభాయిపూలె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా డిబిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా ముటుకూరు మండలపరిషత్ పాఠశాలలో చర్మకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చర్మకారుల సంఘం నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, సావిత్రిభాయి పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏచూరి సునీతా సాయిశంకర్, మార్కెట్‌యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, దుర్గి సర్పంచ్ చాట్ల శాంత రమేష్, కటకం చిన్నవెంకటయ్య, ఎగటీల బుచ్చిబాబు, జంగా కొ ండలు, చెన్నుపాటి సీతారామయ్య, తోటకూర వెంకటేశ్వర్లు, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, డిబిఎఫ్ నాయకులు వడ్డె మధుసూదన్‌రావు, తిప్పాబత్తుల రాణి, చర్మకారుల సంఘం నాయకులు పులిమెల నాగేశ్వరరావు, గ్రంథాలయ అధికారి మాచర్ల మెర్సీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు వాలంటీర్ల సహకారంతో కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలి

**ఎ కొండూరు, జనవరి 3, ప్రభాతవార్త :** ప్రభుత్వం నియమించిన కన్వీనర్లు ప్రజా ప్రతినిధులను, వాలంటీర్లను సమన్వయం చేసుకొని ప్రజలకు తమ సేవలందించాలని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కె. రక్షణనిధి పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో పిఎ సిఎస్ నాగేశ్వరరావు (తిరువూరు) అధ్యక్షతన మంగళవారం అట్టహాసంగా జరిగిన వైఎస్సార్ పింఛను కానుక వారోత్సవాలను పురస్కరించుకొని నూతన సంవత్సరం సందర్భంగా అవ్వా, తాతలకు, అక్క, చెల్లెమలకు ప్రేమతో రూ. 250 మూడోసారి కలిపి రూ. 2,750 లబ్దిదారులకు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ మండలంలో 7,156 పాత పింఛన్‌లకు గాను రూ. 1.96.75 కోటి చెల్లిస్తున్నట్లు, ప్రభుత్వం కొత్తగా 260 నుండి లబ్దిదారులకు రూ. 7,26,500 చొప2న మంజూరు చేయబడినట్లు, కొత్త పింఛన్లు కలిపి మొత్తం 7,416 మంది లబ్దిదారులకు రూ. 2,04,01,500 కోట్లు చొప్పున ఈ నెల నుండి ప్రతి నెలా ఈ మండలంలో పెద్ద మొత్తంలో పింఛన్‌లు మంజూరు చేసి వృద్దాప్య, వితంతు, వికలాంగుల, కల్లుగీత, చర్మకారుల, డప్పుకళాకారుల, మత్సకారులకు పెన్షన్‌ల రూపంలో ఆర్థిక సాకారం అందించి వారి జీవితాల్లో వెలుగును ప్రసాదిస్తున్నట్లు ఎమ్మెల్యే రక్షణనిధి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్), మండల తహసీల్దార్, సిహెచ్ వెంకటేశ్వర్లు, మండల పిఆర్ ఎఇ సాంబశివరావు, వైస్ ఎంపిపిలు జి. శివారెడ్డి, ఎస్. పద్మ, సర్పంచ్‌లు వెంపాటి రజని, టి. సురేష్, కె. పుల్లమ్మ, భూక్యా ఝాన్సీ, జె. జమలమ్మ, పెద్దబాబు, బద్దునాయక్, వజ్రాల సత్యవేణి, చంటి, శ్రీను, కోలా శ్రీను, ఎల్. గీతా మహాలక్ష్మి మోర్ల లక్ష్మి, మండల వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూడు రవికుమార్, భూక్యా శ్రీను, బత్తుల ఆదిలక్ష్మి, వెంకయ్య, ఎంపిటిసిలు కోట పుల్లారావు, ఆంగోతు జానకి, మారేపోగు అనూష, మహేష్, వెంకటేష్ నాయక్, బి. కేశ్యా, పి. రజని, వెంపాటి కృష్ణవేణి, జడ్పీటిసి మెంబర్ బి. గనియా నాయక్, మోర్ల సాంబశివరావు, పిఎ సిఎస్ చైర్మన్‌లు పాలం ఆంజనేయులు, గుర్రాల వెంకటరావు, ఎ వెంకటరెడ్డి, తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి (ఇంజనీర్‌రెడ్డి), ఎమ్మెల్యే పిఎస్ దద్దనాల రాంబాబు, డి. సతీష్, జాలా ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# హరినామస్మరణతో మారుమ్రోగిన దేవాలయాలు

**చాట్రాయి, జనవరి3, ప్రభాతవార్త** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో పలుదేవాలయాలు హరినామ సంకీర్తనతో మారుమ్రోగాయి. తెల్లవారుజామున నాలుగు గంటల నుండే భక్తులు భక్తిశ్రద్దలతో దేవాలయానికి వచ్చి ప్రత్యేక పూజలు గావించటంతో పాటు చాలా గ్రామాలలో హరేరామ హరేరామ రామరామ హరే, హరే కృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరేహరే అంటూ ఏకనేమాన్ని చేశారు. అపర భద్రాద్రిగా పేరుగాంచిన చనుబండ శ్రీ కోదండ రామాలయంలో భక్తులతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయటంతో భక్తులు దర్శన శ్రీరామచంద్ర ప్రభువును దర్శించుకున్నారు. అదే విధంగా మండల కేంద్రమైన చాట్రాయిలో, ఆరుగొలనుపేట, చిత్తపూరు, సోమవరం, చీపురుగూడెం, కోటపాడు, తుమ్మగూడెం తదితర గ్రామాలలో కూడా భక్తులు విరివిగా పాల్గొని స్వామి వారి సంకీర్తన చేశారు.

# భారత ఆర్థిక వ్యవస్థ పోరాటం సాగించిన సంవత్సరం 2022

**గుంటూరు కల్చరల్, జనవరి 3, ప్రభాతవార్త :** 2020, 2021ల్లో తీవ్ర పతనంలో కూరుకుపోయి దాన్నుండి బయటకు రావడానికి భారత ఆర్థిక వ్యవస్థ పోరాటం సాగించిన సంవత్సరంగా 2022ని చెప్పుకోవచ్చని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన విశ్లేషణ కార్యక్రమంలో ఆలిండియా ప్రొగ్రెసివ్ ఫోరం జాతీయ కార్యదర్శి ఎస్. హనుమంతరెడ్డి మాట్లాడుతూ అన్నారు. సంస్థ కార్యాలయంలో జరిగిన విశ్లేషణ కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. విశ్లేషణలో ప్రముఖకాలమిస్ట్ హనుమంతరెడ్డి మాట్లాడుతూ పెరుగుతున ద్రవ్యోల్బణం నిరుద్యోగం, పారిశ్రామిక ప్రతిష్టంబన, ఆదాయ సంపదల్లో పెరుగుతున్న అసమానతలు ఇవన్నీ 2022లో స్పష్టమైన అంశాలుగా కనిపించయన్నారు. ఏడాది ముగిసే నాటికి నిరుద్యోగుల సంఖ్య ఐదుకోట్లకు పైగా చేరుకుందని, ఎక్కువ భాగం రిటైల్ ద్రవ్యోల్బణం 7శాతానికి పైగా నమోదైందన్నారు. కార్యక్రమంలో గూడవల్లి నాగేశ్వరరావు, హరి, తిరుపతయ్య తదితరులు ప్రసంగించారు.



# కొత్తపేట వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన రాజమండ్రి సీనియర్ ప్రిన్సిపాల్ జడ్జి తోట వరలక్ష్మీ

**గుంటూరు కల్చరల్, జనవరి 3, ప్రభాతవార్త :** తూర్పు గోదావరి జిల్లా రాజమ ండ్రి సీనియర్ ప్రిన్సిపాల్ జడ్జి తోట వరలక్ష్మీ, లక్ష్మీ కోటేశ్వరరావు దంపతులు కుమార్తె జిత్యతో కలసి మంగళవారం స్థానిక లాలాపేటలోని శ్రీపద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు అర్చకులు పూర్ణకుంభంతో సా ్వగతం పలికి పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.



# నకిలీ నోట్ల కేసులో నిందితుల అరెస్ట్

**గురజాల, జనవరి 3 ప్రభాతవార్త:** దొంగనోట్ల తయారీ కేసులో పోలీసులు నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరిని గతేడాది నవంబరు 17న అదుపులోకి తీసుకోగా, అతను ఇచ్చిన సమాచారం మేరకు మిగతా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ డీఎస్పీ జయరాం ప్రసాద్ కేసు వివరాలను



వెల్లడించారు. మండలంలోని చర్లగుడిపాడు చెందిన ఓ ఇంట్లో దొంగనోట్లు తయారు చేస్తున్నారనే సమాచారంతో పోలీసులు గతేడాది దాడులు జరిపారు. ఆ సమయంలో ఉద్దగిరి అలేఖ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలోనే దొంగనోట్ల ముద్రణకు వినియోగంచే పరికరాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. అలేఖ్యను విచారించిన అతను ఇచ్చిన సమాచారం మేరకు ఉడుతూరి వెంకటనారాయణరెడ్డి, సంకురాత్రి యలమంద, పెయ్యేటి శంకర్‌లను మంగళవారం పల్లెగుంత అడ్డరోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రూ. 48.50 లక్షల విలువైన దొంగనోట్లు స్వాధీనం చేసుకున్నారు. గతంలో అలేఖ్య వద్ద నుంచి రూ. 10.70 లక్షల విలువైన దొంగనోట్లను పట్టుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.

# ప్రతి ఇంటికి పెద్ద మనవడిలా సిఎం జగన్ సేవలు

-మున్సిపల్ చైర్మన్ పవన్మయి వీరారెడ్డి

**గురజాల, జనవరి 3 ప్రభాతవార్త:** అవ్వాతాతలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి మనవడిలా సేవలందిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ పవన్మయి వీరారెడ్డి అన్నారు. మంగళవారం నగర పంచాయతీలోని మూడో సచివాలయంలో పింఛన్లను అందించి మట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లను పెంచి అందిస్తున్నారన్నారు. పింఛన్‌దారులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు రవి, రమణ, చిన్న తదితరులు పాల్గొన్నారు.



# భారీగా గుట్కా నిల్వలు స్వాధీనం

**గురజాల, జనవరి 3 ప్రభాతవార్త:** పొందుగుల చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానంతో ఓ లారీని నిలిపారు. ఆ లారీలో భారీగా గుట్కా ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించి స్టేషన్‌కు తరలించారు. స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్ల విలువ సుమారు రూ. 25 లక్షల పైనే ఉంటుందని సమాచారం. ఈ లారీ హైదరాబాద్ నుంచి వస్తున్నట్లు సమాచారం.



# ప్రతి కుటుంబానికి అండగా ఉంటా: ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, జనవరి 3 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 7వ వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని శ్రమిస్తుందన్నారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు వైఎస్ఆర్ చేయూత, విద్యార్థులకు అమ్మఒడి, అర్హులకు నివేశిత కల్పించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. వార్డుకు వచ్చిన ఎమ్మెల్యే పీఆర్కేకు వార్డు ప్రజలు విశేషంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, తురకా కిషోర్, మారం ప్రసాద్, కొండలు, ఉప్పలపాడు జాని, అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే

**మాచర్ల, జనవరి 3 ప్రభాతవార్త:** సమాజంలో మహిళా విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యాన రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. కసిరెడ్డి శాంతిరెడ్డి, జక్కిరెడ్డి మర్రెడ్డి, యరబోతుల శ్రీనివాసరావు, తుమ్మా మర్రెడ్డి, జక్కిరెడ్డి చిన్నపురెడ్డి, కొణతం ఈశ్వరరెడ్డి, మోరా భాస్కరరెడ్డి, బ్రహ్మారెడ్డి, కసిరెడ్డి చిన్నపురెడ్డి, కోటేశ్వరరావు, ముత్యాల పాపిరెడ్డి, ఎనుగంటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని నెహ్రూనగర్ ఎంపీపీ పాఠశాలలో కూడా సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాదె కిరీటిరెడ్డి పాల్గొన్నారు.



# మేడ్ రాష్ట్ర కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**గుంటూరు, జనవరి 3, ప్రభాతవార్త :** స్థానిక ఓల్డుక్లబ్ రోడ్డులోని మేడ్ సంస్థ రాష్ట్ర కార్యాలయంలో భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి ఫూలే 192వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ సంఘ సంస్కర్త మహానీయుడు జ్యోతిరావు ఫూలే సహాయంతో విద్యనేర్చుకొని తాను ఉపాధ్యాయినిగా మారి విద్యకు దూరంగా ఉన్న మహిళలకు



మరిముఖ్యంగా అణగారిన వర్గాలకు అంటరాని వారిగా ఉన్న దళిత మహిళల కోసం మొదటి పాఠశాలను స్థాపించిన మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిభాయి ఫూలే అన్ని కొనియాడారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సావిత్రిభాయి ని ఆదర్శంగా తీసుకొని మహిళలందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గోకనకొండ శరత్‌బాబు, నర్రా వెంకటకోటయ్య, కొమ్ము లాజరు, షేక్ బుడే కోటేశ్వరరావు, పరిమి దానియేలు, దాసరి నాగేశ్వరరావు, వాడపల్లి రమేష్ , కొలగాని జోషి, షేక్ మస్తాన్, మేకల యేసుదానం, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టికృషితోనే దళిత హక్కుల సాధన

**గుంటూరు విద్య, జనవరి 3, ప్రభాతవార్త :** కులవ్యవస్థ, దుర్మార్గపు అణచివేత వివక్ష, అంటరానితనం నుంచి విముక్తి పొందడానికి మహార్ పీడిత కులానికి చెందిన 500మంది సైనికులు 1818జనవరి 1న బ్రిటిష్ ఈస్ట్ ఇండియా తరుపున రెండవ బాజీరావు పీష్వా సైన్యంతో భీమానది ఒడ్డున వీరోచితంగా పోరాడి విజయం సాధించారని అలాంటి స్ఫూర్తితో ముందుకు వెళితేనే హక్కులు సమానత్వం దక్కుతాయని ఎస్సీ, ఎస్టీ, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మేడికొండ సునీల్ అన్నారు. మహార్



మూలవాసుల విజయాన్ని స్మరించుకుంటూ జరిగిన కార్యక్రమంలో భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతలు సక్రమంగా నిర్వహించుకుంటూ ముందుకు వెళితే కుటుంబాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి భీమా కోరేగావ్ విజయాన్ని స్మరించుకున్నారు.

# అక్షరమే ఆయుధంగా చేసుకొని సామాజిక ఉద్యమానికి పిలుపునిచ్చిన సావిత్రిబాయి పూలే

**గుంటూరు విద్య, జనవరి 3, ప్రభాతవార్త :**

సమాజంలోని అసమానతలను రూపుమాపుటకు నిరంతరం అక్షర ఉద్యమానికి పిలుపునిచ్చిన సావిత్రిబాయి ఫూలే అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ ్ళ ప్రకాష్ తెలిపారు. స్థానిక అరండల్‌పేటలోని భీమ్ భారత్ జిల్లా నాయకులు రావినూతల కమలకుమారి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ ్ళ ప్రకాష్ మాటా ్లడుతూ బడుగు, బలహీన వర్గాలను చైతన్య పరచుటకు నిరంతరం



కృషిచేసిన మహానీయులు సావిత్రిభాయి ఫూలే మహారాష్ట్రలో జనవరి 3న జన్మించిందని తెలిపారు. 9ఏండ్ల వయస్సులో సావిత్రి బాయికి మహాత్మా జ్యోతిరావు ఫూలేతో వివాహం జరిగింది. 1848లో 17ఏళ్ళ వయస్సులో ఆమె ఈ దేశ తొలి మహిళా టీచర్‌గా తాను నిరి ్మంచిన ఒక పాఠశాలలో బాలికల విద్యకోసం నిరంతరం కృషిచేసిన మహానీయురాలు సావిత్రిభాయి ఫూలే అని కొనియాడారు. తనభర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే ప్రోత్సాహంతో స్త్రీ విద్యకోసం కృషిచేసినా మహాయోదురాలు సావిత్రభాయి ఫూలే దంపతులు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముందుగా సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో దొడ్డప్రసాద్, జెల్ది మోహన్, కె. ఎస్. బాజి. సిహెచ్ కోటేశ్వరమ్మ, కె. లక్ష్మి, ఉప్పలపాటి ముని, యరగుట్ల సుజాతరావు, పసుమర్తి రమేష్, ఆనంద్, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఐపిఎం ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**గుంటూరు విద్య, జనవరి 3, ప్రభాతవార్త :** గుంటూరు రీజనల్ ల్యాబోరేటరీ ఐపిఎం ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్య శాఖలో ఎంతో ప్రాధాన్యత కల్గిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్(ఐపిఎం) డైరెక్టరేట్ ఉద్యోగుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటాల ద్వారా అనతికాలంలోనే అనేక సమస్యలు పరిష్కరించామని వినుకొండ రాజారావు పేర్కొన్నారు. మరికొని ్న సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని



ఆ మేరకు ఐపిఎం డైరెక్టర్ నూతలపాటి పూర్ణచంద్రరావు హామీ ఇచ్చారని, అన్ని సమస్యలను పరిష్కరించబడతాయని ఆశాభావం వ్యక్తంచేస్తున్నామని సంఘం అధ్యక్షులు వినుకొండ రాజారావు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు రీజనల్ ల్యాబోరేటరీ సివిల ్ సర్జన్ బ్యాక్టిరియాలజిస్ట్ డాక్టర్ శారద, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వి. సోమశేఖర్, సంఘం కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ సేన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

**గుంటూరు విద్య, జనవరి 3, ప్రభాతవార్త :** సావిత్రిబాయి ఫూలే 192వ జయంతి వేడుకలు బీమ్ సేన్ రాష్ట్ర అధ్యక్షులు నీలాంబరం నల్లపు ఆధ్వర్యంలో పలు ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మున్సిపల్ ట్రావెలర్ బంగ్లా ప్రాంగణంలో ఉన్న జ్యోతిబా ఫూలే విగ్రహం ఎదుట సావిత్రిబాయి ఫూలే చిత్రపటాన్ని పెట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర ్భంగా నీలాంబరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. భారతరత్న అవార్డును సావిత్రిబాయి ఫూలేకి ప్రకటించాలని ఆయన కోరారు. మహారాష్ట్రలో జనవరి 3న జన్మించిన ఆమెకి 9ఏళ్ళ వయస్సులో మహాత్మా జ్యోతిరావు ఫూలేతో వివాహం జరిగిందని 1848లో 17ఏళ్ళ వయస్సులో ఆమె ఈ దేశ తొలి మహిళా టీచరుగా తాను నిర్మించిన ఒక పాఠశాలలో బాలికల విద్యకోసం నిరంతరం కృషిచేసిన మహానీయురాలు అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జూపూడి శ్రీనివాసరావు, గంట ప్రభుదాసు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**గుంటూరు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త :** బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీపతి, కొప్పర్తి సీతా రమేష్ సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం బ్రాడీపేటలోని బ్రాహ్మణ సేవా సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ బ్రాహ్మణ సేవా సమితి నూతన భవనంలో వృద్ధాశ్రమం మరియు విద్యార్థి వసతి గృహం ఉందని, ఇందులో పదిమంది వృద్ధులకు 50మంది విద్యార్థులకు వసతి ఏర్పాటు జనవరి నెలాఖరుకు మొదలవుతుందని తెలిపారు. బ్రాహ్మణ స్త్రీ సాధికారిత కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందులో భాగంగా రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బ్రాహ్మణ స్త్రీలకు 8వ తేది మధ్యాహ్నం ముగ్గుల పోటీలు ఏర్పాటుచేశామని తెలిపారు. అలాగే మార్చి 1న బ్రాహ్మణ పిల్లలకు ఉచిత సామూహిక ఉపనయనములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు కర్లపాలెం బాలకృష్ణ, గొల్లపూడి రామకృష్ణారావు, జాయింట్ సెక్రటరీ రవికుమార్, కార్యనిర్వాహక సభ్యులు రాంగోపాల్, శ్రీనాద్, రాధాకృష్ణ, సాయిబాబు శర్మ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో స్కూటీ ప్రమాదం కేసు

## బాధితురాలితో పాటు వాహనంపై మరో యువతి!

### పోలీసుల చేతిలో పోస్టు మార్టం నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 3:** దేశ రాజధాని ఢిల్లీలో సంచలనం సృష్టించిన యువతి యాక్సిడెంట్ కేసులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ప్రమాదం జరిగిన సమయంలో స్కూటీపై బాధితురాలిలో పాటు మరో యువతి కూడా ఉందని సిసిటివి ఫుటేజీ పరిశీలనలో బయటపడింది. ఓ హోటల్‌లో జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న స్నేహితులు ఇద్దరూ అర్ధరాత్రి దాటాక 1:45 గంటలకు స్కూటీపై బయలుదేరడం కనిపించిందని పోలీసులు చెబుతున్నారు. హోటల్ ముందున్న సిసిటివి కెమెరాల్లో వాళ్లు స్కూటీపై బయలుదేరడం రికార్డయిందని చెప్పారు. ఆదివారం తెల్లవారుజామున స్కూటీని ఢీ కొట్టిన కారు, ఓ యువతిని 12 కిలోమీటర్ల మేర లాక్కెళ్లిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో చనిపోయిన యువతిని అంజలి సింగ్‌గా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన సమయంలో అంజలితో పాటు ఆమె స్నేహితురాలు నిధి కూడా ఉందని, స్వల్ప గాయాలతో బయటపడ్డ నిధి, భయంతో అక్కడి నుంచి వెళ్లిపోయిందని చెప్పారు. స్నేహితురాళ్లు ఇద్దరూ ఓ హోటల్‌లో జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొని తిరిగొస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని చెప్పారు. హోటల్ దగ్గర బయలుదేరినప్పుడు స్కూటీని నిధి నడుపుతోందని మధ్యలో వాళ్లిద్దరూ తమ సీట్లు మార్చుకున్నారని వివరించారు. కాగా నిధి జాడ కనుకున్నామని, ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై తనను ప్రశ్నిస్తామని పోలీసులు చెప్పారు. మరోవైపు ప్రమాదానికి కారణమైన కారులో ఐదుగురు యువకులు ఉన్న విషయం విదితమే. ప్రమాదం జరిగినప్పుడు తాము మద్యం మత్తులో ఉన్న విషయం నిజమేనని వాళ్లు ఒప్పుకున్నట్లు తెలిసింది. కారు కింద ఏదో చిక్కుకున్నట్లు తనకు అనిపించిందని ప్రమాద సమయంలో డ్రైవింగ్ చేస్తున్న దీపక్ ఖన్నా విచారణలో చెప్పినట్లు సమాచారం. అయితే మిగతా నలుగురు తన మాటలను కొట్టిపారేయడంతో కారును ఆపకుండా తీసుకెళ్లినట్లు దీపక్ వివరించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అనంతరం మరో వ్యక్తికి కారు కింద చేయి కనిపించడంతో వెంటనే కారు ఆపేశారని, దాంతో యాక్సెల్ నుంచి బాడీ ఊడిపడిందని, ఆ వెంటనే నిందితులు అక్కడి నుంచి పారిపోయారని చెప్పారు. ఇదిలా ఉండగా, మృతురాలి శరీరం పూర్తిగా నగ్నంగా ఎందుకు ఉందని, ఇది ఏ తరహా ప్రమాదమని కుటుంబసభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని సరిగా చూపించడం లేదని, తమ బిడ్డకు న్యాయం జరగాలని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ ఘటనపై కేంద్ర హోం శాఖ సవివర నివేదిక కోరింది. ఈ క్రమంలో బాధితురాలి జననాంగాలపై ఎలాంటి గాయాల్లేవని వెల్లడి కావడం విశేషం.


మౌలానా అజాద్ మెడికల్ కాలేజీ వైద్యుల బృందం ఈ పోస్ట్ మార్టమ్ నిర్వహించింది. ఈ నివేదిక ఈ రోజు పోలీసులకు అందనున్నట్లు తెలిసింది. అవసరమైతే మళ్లీ పరీక్షించేందుకు వీలుగా కొన్ని నమూనాలను భద్రపరిచారు. బాధితురాలిపై లైంగికదాడికి సంబంధించి ఎలాంటి ఆధారాల్లేవని పోలీసులు లోగడే ప్రకటన చేశారు.



## 27 మందికి ప్రవాస భారతీయ సమ్మాన్ పురస్కారాలు

**న్యూఢిల్లీ,జనవరి 3:** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వివాదాస్పద మూడు రైతు చట్టాలను రద్దు చేయాలని కొనసాగించిన ఉద్యమంలో రైతులకు మద్దతిచ్చిన బిలియనీర్‌కు ఇపుడు ప్రవాసభారతి సమ్మాన్ పురస్కారంతో కేంద్రం సత్కరిస్తోంది. ఆనాడు రైతులకు లంగార్ అందించేందుకు ఆర్థిక సాయం చేస్తున్నారన్న విమర్శలతో దర్శన్‌సింగ్ ధలివాల్‌అనే ప్రవాసభారతీయుడు భారత్‌కు వస్తున్నట్లు తెలుసుకున్న కేంద్రం ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టులో దిగగానే ఆయన్ను మళ్లీ వెనక్కు పంపించివేసారు. అదే బిలియనీర్‌కు ఇపుడు ఈనెల 8నుంచి 10 తేదీలమధ్య మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగే ప్రవాసభారతీయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారాన్ని అందచే స్తున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న ధలివాల్ పంజాబ్ అకాలిదళ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సుర్జిత్‌సింగ్ రాఖ్రా తమ్ముడు. ఢిల్లీ సరిహద్దుల్లోని రైతులకు లంగార్ అందచేసినట్లు ఆయనపై అప్పుడు విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్న లక్ష్యంతో కేంద్రం ఆయన్ను ఢిల్లీకి వచ్చీరాగానే వెనక్కిపంపించివేసింది. 2021 అక్టోబరు 23,24 తేదీల్లో ఈసంఘటన జరిగింది. అప్పటినుంచి మళ్లీ దర్శన్‌సింగ్ ఇక్కడకు రాలేదు. ఇపుడు ప్రవాసభారతీయులకు ప్రభుత్వం ఇస్తున్న అత్యున్నత పురస్కారాలు ప్రకటించిన 27 మంది జాబితాలో దర్శన్‌సింగ్ ధలివాల్‌పేరుకూడా ఉంది. వాణిజ్యం, సామాజిక సంక్షేమం కేటగిరీలో ధలీవాల్‌పేరును ఎంపికచేసారు. ఆయనతోపాటు గుయానాఅధ్యక్షుడు మహ్మద్ ఇర్ఫాన్ ఆలీ కూడా ఉన్నారు. డిఎస్‌బి గ్రూప్ సిఇఒ పియూష్ గుప్తాలతోపాటు ఫెడెక్స్ ఛైర్మన్ కూడా ఉన్నారు. 42 ఏళ్ల ఇర్ఫాన్ ఆలీ గుయానాకు తొమ్మిదవ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఇండోగుయానా ముస్లిం కుటుంబనుంచి ఆయన అంచలంచలెగా ఎదిగారు. ఇండోర్‌లోజరిగే కన్వెన్షన్‌కు ఆయనే ముఖ్యఅతిథిగా వస్తున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. వీరితోపాటే పోలండ్ కేంద్రంగా ఉన్న అమిత్‌కైలాష్ చంద్ర లాథ్‌కు సైతం ఈ పురస్కారం లభిస్తోంది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర సమయంలో ఆయన అక్కడ ఉన్న భారతీయులను విద్యార్థులను తరలించడంలో కీలకంగా వ్యవహరించారు. వీరితోపాటు ఫెడెక్స్ సిఇఒ రాజేష్ సుబ్రహ్మనియన్, భారత ఆస్ట్రేలియా ఆర్థికవేత్త చెన్నుపాటి జగదీశ్, ఇథియోపియా కేంద్రంగా ఉన్న వొలేగా యూనివర్సిటీ ప్రొఫెసర్ కన్నమ్ అంబలంలకు ఈ పురస్కారాలు లభిస్తున్నాయి. అలాగే ఇజ్రాయిల్‌కేంద్రంగా ఉన్న రెస్టారెంట్ చీఫ్ రీనావినోద్ పుష్కర్ణకు కూడా పురస్కారం లభిస్తోంది.

ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీకి ప్రత్యేక వంటకాలను ఆమె రుచి చూపించారు. 2017లో మోడీ ఇజ్రాయిల్ పర్యటనలో ఆయన వెంటనే ఉన్నారు. ఈ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతులమీదుగా ఉంటుంది. ప్రవాస భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు, సంస్థలు, ఎన్‌ఆర్‌ఐలు, లేదా పిఐఒలు స్థాపించిన సంస్థలను నడుపుతున్న వారికి వారుచేసిన కృషికిగాను ఈ పురస్కారాలు అందిస్తారని విదేశాంగశాఖ వెల్లడించింది.



## భారీ బందోబస్తు మధ్య అంజలిసింగ్ అంత్యక్రియలు

ఢిల్లీనగరంలో ముందురోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన 20 ఏళ్ల యువతి అంజలికి భారీ ఎత్తున జనసమూహం ర్యాలీగా రాగా భారీ బందోబస్తుమధ్య అంత్యక్రియలను ముగించారు. ఢిల్లీలో ఐదుగురు యువకులున్న కారు అమెను ఢీకొట్టి ఈడ్చుకెళ్లడంతో ఆమె తీవ్రగాయాలపాలయి మృతిచెందిన సంగతి తెలిసిందే. అంజలికి న్యాయం చేయాలి అంటూ ప్లకార్డులుచేతబూనిని వందలాదిమంది యువకులు, ప్రజలు మహిళలు యువతి మృతదేహంతో పాటు ర్యాలీగా శ్మశానవాటికవరకూ నడిచారు. నిందితులను ఉరితీయాలని వారు నినాదాలుచేసారు. అంజలిసింగ్‌ను కొత్త సంవత్సరం తెలవారుతున్న సమయంలోనే తన స్కూటీపై ఇంటికి వస్తుండగా ఒక కారు ఢీకొని ఆమెను 12 కిలోమీటర్లదూరం ఈడ్చుకెళ్లి పోయింది ఆ తర్వాత ఆమె మృతదేహం ఖంజా వాలాలో పడేసారు. ఈ ప్రమాదానికి బాధ్యులుగా ఉన్న ఐదుగురిని అదుపులోనికి తీసుకున్నారు. మూడు రోజులపాటు పోలీసు కస్టడీలో వారిని విచారణచేయనున్నారు. కాగా పోస్టుమార్టం తర్వాత అంజలి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మౌఇలానా ఆజాద్ వైద్య కళాశాలలో అంజలి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. షాక్‌కారణంగా మెదడులో రక్తం గడ్డకట్టింది. తలకు బలమైన గాయం అయి రక్తంకూడా గడ్డకట్టినట్లు గుర్తించారు. వెన్నెముక, కిందిబాగంలోని అవయవాలు పూర్తిగా దెబ్బ తినడంతో అంజలిసింగ్‌మృతిచెందినట్లు వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే ఆమెపై ఎటువంటి లైంగిక దాడి జరగలేదని గుర్తించారు. అంత్యక్రియలసందర్భంగా అవాంఛిత సంఘటనలు లేకుండా బందోబస్తు ఏర్పాటుచేసారు.

## చిన్నదేశాలను హడలెత్తిస్తున్న మహమ్మారి కరోనా

### 66.57 కోట్లకు వైరస్‌కేసులు..67 లక్షల మంది మృతి

**జెనీవా, జనవరి 3:** ప్రపంచదేశాలను మహమ్మారి కరోనా ఇప్పటికీ హడలెత్తిస్తోంది. రోజురోజుకూ కొత్తకేసులతో చిన్నదేశాలయితే మరీ సతమతం అవుతున్నాయి. మంగళవారంనాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 66.57 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 67 లక్షలమంది చనిపోయారు. మరో 41,653 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 63.77 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.12కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో బాధపడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.31 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.82 లక్షలమందిచనిపోయారు. మరో 7517 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 23.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.14 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.15 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.79 లక్షలమంది చనిపోయారు. మరో 9745 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.39 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతూనే ఉన్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.76 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.13 లక్షలమందిచనిపోయారు. మరో 13,067 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.22 కోట్లమంది ఇప్పటికీ మహమ్మారితో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.70 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.42 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.18లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు



## 'నా అన్నను ఎవరూ కొనలేరు' ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ, జనవరి 3: తన సోదరుడు రాహుల్ గాంధీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నిస్తోందని అయినా తను వెనకడుగు వేయడం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం భారత్ జోడో యాత్ర ఢిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా రాహుల్‌కు స్వాగతం పలికిన ప్రియాంక గాంధీ, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ ప్రతిష్టతను దెబ్బతీసేందుకు కేంద్రప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రాహుల్ ఎక్కడా వెనక్కి తగ్గలేదన్నారు. అదానీ, అంబానీలు రాహుల్ గాంధీని తప్ప అందరిని కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. పిఎస్‌యులు, మీడియాను కూడా కొనుగోలు చేశారని, కానీ నా సోదరుడిని కొనుగోలు చేయలేకపోయారని అన్నారు. రాహుల్‌ను చూసి తాను గర్వపడుతున్నానని చెప్పారు. రాహుల్ సత్య మార్గాన్ని అనుసరిస్తున్నందుకు ఆనందంగా ఉందని ఈ యాత్రలో పాల్గొనే వారు దేశంలోని అన్ని ప్రాంతాలకు ఐక్యత, ప్రేమ, గౌరవం వంటి సందేశాలను తీసుకువెళ్లాలన్నారు. తొమ్మిది రోజుల విరామం తర్వాత మంగళవారం ప్రారంభమైన భారత్ జోడో యాత్ర ఢిల్లీ నుంచి యూపిలో ప్రవేశించింది. మరో మూడు రోజుల పాటు యుపిలో ఈ యాత్ర కొనసాగనుంది. జనవరి 6న హర్యానాలో ప్రవేశిస్తుంది. జనవరి 11 నుంచి 20 వరకు పంజాబ్‌లో కొనసాగనుంది. జనవరి 19న హిమాచల్ ప్రదేశ్‌లో ఒక రోజు ఉండే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో యాత్ర మార్గం పంజాబ్‌తో పంచుకునే సరిహద్దుల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల గుండా వెళ్లే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.



## రాహుల్ గాంధీకి అయోధ్య రామజన్మ భూమి ప్రధాన పూజారి లేఖ

**న్యూఢిల్లీ, జనవరి 3:** భారత్ జోడో యాత్రలో బిజీగా ఉన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అయోధ్య రామజన్మభూమి ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ లేఖ రాశారు. రాముడి ఆశీస్సులు రాహుల్‌కు లభించాలన్నారు. దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు రాహుల్ చేపట్టిన యాత్ర ఉద్దేశం ఫలవంతం కావాలని ఆకాంక్షించారు. మీరు ప్రజల సుఖం, సంతోషం కోసం ఉత్తమమైన లక్ష్యం దిశగా పనిచేస్తున్నారు. మీకు రాముడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అని తన సందేశంలో సత్యేంద్ర దాస్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అయోధ్య జిల్లా ప్రతినిది సునీల్ కృష్ణ గౌతం మాట్లాడుతూ సత్యేంద్ర దాస్ ఈ యాత్రలో పాల్గొనాలనుకున్నారు. ఆయన ఆరోగ్యం సహకరించకపోవడంతో రావడం లేదు. ఆయన నైతిక మద్దతును లేఖ ద్వారా వెల్లడించారు అని పేర్కొన్నారు. దాదాపు తొమ్మిది రోజుల విరామం తర్వాత భాత్ జోడో యాత్ర ఢిల్లీలో మంగళవారం పునఃప్రారంభమైంది. ఇప్పటికే ఈ యాత్ర 110 రోజుల్లో దేశవ్యాప్తంగా 3,000కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. సెప్టెంబరు 7వ తేదీన కన్యాకుమారీలో మొదలైన యాత్ర తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, హరియాణలను దాటింది. జనవరి 26 శ్రీనగర్‌లో ఈ యాత్ర ముగియనుంది.

## ఢిల్లీ మద్యం కేసులో నిందితులకు బెయిల్

**న్యూఢిల్లీ, జనవరి 3:** ఢిల్లీ మద్యం కేసులో నిందితులైన ఎక్సైజ్ శాఖ మాజీ అధికారులు కుల్దీప్‌సింగ్, నరేందర్‌సింగ్‌తో పాటు ముత్తా గౌతమ్, అరుణ్ పిళ్లై, వ్యాపారవేత్త సమీర్ మహేంద్రులకు బెయిల్ మంజూరైంది. సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై విచారణ సందర్భంగా రౌస్ అవెన్యూ కోర్టు వారికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరికి రూ.50వేల పూచీకత్తుపై బెయిల్ ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను జనవరి 24కి వాయిదా వేసింది. మరోవైపు నిందితుల రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై సిబిఐకి న్యాయస్థానం నోటీసు ఇచ్చింది. ఇప్పటికే మరో ఇద్దరు నిందితులు విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లికి సిబిఐ నమోదు చేసిన కేసులో ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. నవంబరు 25న 10వేల పేజీలతో ఏడుగురిని నిందితులుగా పేర్కొంటూ తొలి ఛార్జిషీట్‌ను సిబిఐ దాఖలు చేసింది.

## తల్లులు చేసిన నేరానికి పిల్లలకూ జైలు శిక్ష!

### మొరాదాబాద్ జైలులో పిల్లల సంక్షేమంపై ఫోకస్

**లక్నో, జనవరి3:** ఉత్తరప్రదేశ్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. మొరాదాబాద్ జిల్లా జైలులో మొత్తం 3849 మంది ఖైదీలు ఉండగా, జైలులో ఉండే ఖైదీల సామర్థ్యం 717 మంది మాత్రమే. మొరాదాబాద్ జిల్లా జైలులో మొత్తం 2032 మంది ఖైదీలు ఉన్నారు. వారిలో 1970 మంది పురుష ఖైదీలు, 62 మంది మహిళా ఖైదీలు ఉన్నారు. వీరిలో 15 మంది మహిళా ఖైదీల పిల్లలు తమ తల్లులతో నివసిస్తున్నారు. వారి చదువు, సంరక్షణ బాధ్యతలను జైలు యంత్రాంగం చేసుకుంటోంది. ఈ 15 మంది పిల్లలు అమాయకులు అయినప్పటికీ వారి తల్లి చేసిన నేరాలకు శిక్షను అనుభవించవలసి వస్తుంది. ఇక్కడ జైలు పరిపాలనా విభాగం అధికారులు ఈ పిల్లల సంరక్షణ, పోషణల బాధ్యతలను చూసుకుంటున్నారు. జైలు మాన్యువల్ ప్రకారం 6 సంవత్సరాల లోపు పిల్లలను తల్లి తన వద్ద ఉంచుకోవచ్చు. ఈ క్రమంలో 1 నుంచి 6 ఏళ్లలోపు 15 మంది పిల్లలు తల్లులతో కలిసి జైలు ఉంటున్నారు. శీతాకాలపు బట్టలు, ఆహారం, పానీయాల కోసం జైలు పరిపాలనా ప్రత్యేక ఏర్పాటు చేస్తోంది. నలుగురు మహిళలు జైలు వచ్చేనాటికి గర్భవతులు. వారు జైలులోనే బిడ్డలకు జన్మనిచ్చారు. పిల్లలకు ప్రాథమిక విద్యకోసం జైలు అధికారులు ఒక మహిళను నియమించారు. ఆమె నిత్యం ఇక్కడికి వచ్చి పిల్లలకు బోధిస్తారు. అంతేగాక 18 నుంచి 21 ఏళ్లలోపు బాల ఖైదీలకు బోధించేందుకు ప్రాథమిక విద్యాశాఖకు చెందిన పురుష ఉపాధ్యాయులు కూడా వచ్చి బోధిస్తారు. జైలులోకి ఎలాంటి వైరస్‌లు ప్రవేశించకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## రాజస్థాన్‌లో పట్టాలు తప్పిన రైలు - 26మందికి గాయాలు

**జైపూర్, జనవరి 3:** రాజస్థాన్‌లో ఓ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో 26మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పాలీ ప్రాంతంలో బాంద్రా నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న సూర్యనగరి ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. దాంతో, 13 బోగీలు పక్కకు జరగ్గా, మూడు బోగీలు బోల్తా పడ్డాయి. ప్రమాద సమయంలో చాలామంది ప్రయాణికులు నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. రైలులో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 150మంది సౌట్లు ఉన్నారు. ఈ ఘటనతో ఆ మార్గంలో వెళ్లే నాలుగు ప్యాసెంజర్ రైళ్లను రద్దు చేయగా, ఒకదానిని దారిమళ్లించారు.



## రష్యా సైనికులపై ఉక్రెయిన్ రాకెట్లతో దాడి

### హతమైన 400 మంది, మరో 300 మందికి గాయాలు

**కీవ్, జనవరి3:** ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ప్రత్యర్థి దాడిలో పెద్ద ఎత్తున ప్రాణనష్టాన్ని చవిచూసింది. తూర్పు డొనెట్స్క్ ప్రాంతంలో రష్యా సైనికులు బసచేసిన శిబిరంపై జెలెన్‌స్కీ సేన అమెరికా తయారీ హిమార్స్ రాకెట్లతో విరుచుకుపడింది. ఈ ఘటనలో 400 మంది రష్యా సైనికులు హతమయ్యారని, మరో 300 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ ప్రకటించింది. వీరంతా డొనెట్స్క్ ప్రాంతంలోని మకివ్కాలో ఒక వృత్తి విద్యా పాఠశాలలో బసచేసి ఉండగా దాడి జరిగింది. తమకు నష్టం జరిగిన మాట వాస్తవమేనని, మృతిచెందింది 63 మంది అని రష్యా రక్షణ శాఖ సైతం అంగీకరించింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రష్యా అధ్యక్షుడు పుతిన్ జాతిని ఉద్దేశించి ప్రసంగించిన కొద్ది సేపటి తర్వాత ఈ దాడి జరిగినట్లు సమాచారం. రష్యా వైపు ఎంతమంది చనిపోయారన్న దానిపై స్వతంత్ర సంస్థల నుంచి ధృవీకరణ లేదు. లక్ష్యాలను అత్యంత ఖచ్చితత్వంతో తాకడంలో హిమార్స్ రాకెట్లకుతిరుగులేదు. వీటి సాయంతో జెలెన్‌స్కీ సేన కొంతకాలంగా రష్యా స్థావరాలపై విరుచుకుపడుతోంది. మకివ్కాలో రష్యా సైనికులు బస చేసిన స్థావరం పక్కనే భారీ మందుగుండు నిలువ కేంద్రం ఉందని కొన్ని వర్గాలు పేర్కొన్నాయి. ఉక్రెయిన్ రాకెట్ దాడి వల్ల అది విస్ఫోటం చెందిందని వివరించాయి. ఉక్రెయిన్‌పై మరోసారి డ్రోన్లతో రష్యా దాడికి దిగింది.

కీవ్ దిశగా దాదాపు 40 డ్రోన్లు దూసుకొచ్చాయని నగర మేయర్ విటాలీ తెలిపారు. వాటన్నింటినీ తమ సైనిక దళాలు కూల్చేశాయని పేర్కొన్నారు. కీవ్‌లో ఒకచోట జరిగిన పేలుళ్ల వల్ల ఇంధన మౌలిక వసతులు దెబ్బతిన్నాయని చెప్పారు. ఇవి డ్రోన్ల కారణంగా జరిగాయా లేక శతఘ్ని గుళ్ల వల్ల చోటుచేసుకున్నాయా అన్నది వెల్లడి కాలేదు. ఈ పేలుళ్ల కారణంగా ఓ యువకుడు గాయపడ్డాడని విటాలీ తెలిపారు.

## పాక్‌లో విద్యుత్ ఆదాకు మార్కెట్ల మూసివేత!



**ఇస్లామాబాద్, జనవరి 3:** పాకిస్థాన్‌లో తీవ్రమైన విద్యుత్‌కొరత ఏర్పడుతుండటంతో అన్ని మార్కెట్లు, షాంపింగ్‌మాల్స్‌ను రాత్రి 8.30 గంటలకల్లా మూసివేయాలని ఉత్తర్వులు జారీచేసింది. కొత్త ఇంధన సంరక్షణ కార్యాచరణకింద రక్షణమంత్రి మంగళవారం ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. దేశం ప్రస్తుతం ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటున్నదని, అన్నిరంగాల్లోను పొదుపు అవసరమని భావించిన ప్రభుత్వం ఇంధన వ్యయాన్ని అదుపుచేసేందుకు ముందు ఇంధన సంరక్షణను పాటిస్తోంది. ఇందులోభాగంగానే రాత్రిపూట 8.30 గంటలు దాటితే మొత్తం విద్యుత్, ఇతర ఇంధన వనరులను నిలిపివేయాలని ఆదేశించింది. అంతేకాకుండా భారీ ఎత్తున ఇందన వనరులు విదేశాలనుంచి దిగుమతులను కూడా తగ్గించేందుకు యోచిస్తోంది. దేశ విదేశీ కరెన్సీ ఖజానా రానురాను మరింత కుచించుకు పోతోంది. దిగుమతులకు చెల్లింపులు చేసేందుకు డాలర్లు తగ్గుతున్నాయి. ఐఎంఎఫ్ ఆర్థికసాయం మరింత జాప్యం జరిగే అవకాశం ఉన్నందున ఇంధన వనరుల సంరక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తోంది. ఈ ఆదా చర్యలను కేబినెట్ ఆమోదించిందని, దీనివల్ల నగదు ఎదుర్కొంటునన దేశంలో 62 బిలియన్ పాకిస్తానీ రూపాయలు ఆదా అవుతాయని అంటే డాలర్లలో 273.4 మిలియన్ డాలర్లు పొదుపుచేసినట్లవుతుందని రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ వెల్లడించారు. అలాగే తక్షణమే రాత్రి పది గంటలకల్లా అన్ని వెడ్డింగ్ హాల్స్, కళ్యాణ మండపాలను కూడా మూసివేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయన్నారు. కొందరు మార్కెట్‌ప్రతినిదులు సుదీర్ఘకాలం పాటు తెరిచి లావాదేవీలు నిర్వహిస్తున్నారని, అయితే ప్రభుత్వం వీటన్నింటినీ ముందునే ఏకకాలంలోమూసివేయాలని నిర్ణయించిందన్నారు ప్రధాని షెబాజ్ షరీఫ్ అన్ని ప్రభుత్వశాఖలు కూడా విద్యుత్ వినియోగాన్ని 30శాతం తగ్గించుకోవాలని ఆదేశించారని మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 134

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,78,956

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 134కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,78,956 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,45,667మంది కోలుకోగా 2582 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,707కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,687కి చేరగా,79,88,111మంది వరకు కోలుకున్నారు. 1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,566కి చేరింది.అందులో 67,55,573మంది కోలుకున్నారు. 71,558మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,091 చేరింది.అందులో 40,31,488మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,456కి చేరింది. అందులో 35,56.318 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## సరిహద్దులను మరింత పటిష్టంచేస్తున్న బిఎస్‌ఎఫ్

### గుజరాత్‌లో సర్‌క్రీక్, హరామి సరిహద్దుల్లో బంకర్ల ఏర్పాటు

**న్యూఢిల్లీ, జనవరి 3:** సరిహద్దులను పరిరక్షిస్తున్న బిఎస్‌ఎఫ్ దేశంలోని అన్ని సరిహద్దుల్లోను ఔట్‌పోస్టులను మరింతగా పెంచుతోంది. మొట్టమొదటిసారిగా బిఎస్‌ఎఫ్ గుజరాత్‌లోని భుజ్ సెక్టార్‌లోని పాకిస్థాన్ సరిహద్దు వెంబడి బంకర్లను నిర్మిస్తోంది. సర్‌క్రీక్, హరామి నల్లా ప్రాంతంలో మరింతగా శాశ్వత చెక్‌పోస్టులను నిర్మించేందుకు గుజరాత్ రాష్ట్ర బిఎస్‌ఎఫ్ విభాగంనిర్ణయించింది. ఇండోపాకిస్థాన్‌లమధ్య 826 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. రాజస్థాన్‌లోని బార్మర్‌నుంచి గుజరాత్‌లోని కచ్, అండ్‌క్రీక్ ప్రాంతంలోని రణ్‌వరకూ ఈ సరిహద్దు ఉంది. ఈ సరిహద్దులో 85 కిలోమీటర్లు కోస్తాప్రాంతం కూడా ఉంది. అంతేకాకుండా 2022 సంవత్సరంలో భారీ ఎత్తున ఇక్కడే పలువురినిఅదుపులోకి తీసుకోవడం, డ్రగ్స్‌ను స్వాదీనంచేసుకోవడంకూడా జరిగింది. కాశ్మీర్, సియాచెన్‌లతోపాటే సర్‌క్రీక్ ప్రాంతం కూడా 1947నుంచి సరిహద్దులు ఏర్పడకుండా అస్పష్టంగా ఉంది. దీనివల్లనే పాకిస్థాన్‌లోని సింధ్ వైపున, గుజరాత్‌రాష్ట్రం వైపున సరిహద్దులు మార్కింగ్‌చేయాలని వివాదం కూడా నడుస్తోంది. రెండుదేశాలమధ్య 98 కిలోమీటర్ల పొడవున ఉన్న



ఇరుకైన నది రణ్,కచ్‌ప్రాంతంమీదుగా అరేబియా సముద్రంలోకలుస్తుంది. ఈ ప్రాంతం అత్యంత శీతలప్రాంతంగా నిలుసప్తుంది. ఈ పొదలు విషపూరితమైన పాములు, తేళ్లకు నిలయంగా ఉంటుంది. 1967 యుద్ధంలో రెండుదేశాల సైన్యం ఈ ప్రాంతంలో ఘర్షణకు దిగాయి. ఈ సరిహద్దును బిఎస్‌ఎఫ్ పర్యవేక్షిస్తోంది. 2022లో బిఎస్‌ఎఫ్ సిబ్బంది 22 మంది పాకిస్థానీ మత్స్యఆకరులను అరెస్టుచేసి 79 పాకిస్థానీ చేపలపడవలను కూడా స్వాధీనంచేసుకుంది.

అలాగే 250 కోట్లవిలువైన 50 ప్యాకెట్ల గంజాయి, 61 ప్యాకెట్ల నల్లమందు 2.49 కోట్లవిలువైన ఉత్పత్తులను స్వాధీనంచేసుకున్నారు. బార్మర్‌సెక్టార్‌లోకూడా 14 ప్యాకెట్ల హెరాయిన్ 70 కోట్ల విలువైన మత్తు పదార్థాలను స్వాధీనంచేసుకున్నారు. స్మగ్లర్లనుంచి 12.05 లక్షలసొమ్మును కూడా రివరీచేసుకున్నారు.సరిహద్దుల్లో అక్రమ కార్యకలాపాలకింద 22 మంది భారతీయులు, నలుగురు పాకిస్థానీలు, ఇద్దరు బంగ్లాదేశీయులు, ఇద్దరు కెనడా దేశస్తులు, ఒక రోహింగ్యాను కూడా ఈప్రాంతంలో అరెస్టులుచేసారు. గుజరాత్ బిఎస్‌ఎఫ్ 2021:22 సంవత్సరంలో అశ్విని ట్రోఫీని అందుకుంది. సేఉమారు 350 మంది మహిళాప్రహారీలు కూడా బిఎస్‌ఎఫ్ గుజరాత్‌లో పనిచేస్తున్నారు.

# సామాజిక పింఛన్ వృద్ధులకు భరోసా

**- పెంచిన నగదుతో పింఛన్లు పంపిణీ చేసిన రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి**

**రాజుపాలెం, జనవరి 3 ప్రభాతవార్త :** వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, ఇతర వ్యక్తులకు ప్రతి నెల఼ ఠంచనుగా అందిస్తున్న పింఛన్ వారి జీవనానికి భరోసా కల్పిస్తుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పింఛన్ వారోత్సవాల సందర్భంగా నూతనంగా మంజూరైన పింఛన్లను పెంచిన నగదుతో కలిపి ఆయన అందించారు. మండల వ్యాప్తంగా గత నెలలో 6617 పింఛన్లు ఉండగా ఈ నెలలో 204 పింఛన్లు నూతనంగా మంజూరయ్యాయని, మొత్తం 6821 మందికి రూ.2750ల చొప్పున



అందించనున్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రస్థానంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ మడమ తిప్పకుండా మాట తప్పకుండా మూడవ విడత పింఛన్లు పెంపుదల చేశారన్నారు. ఎన్నికలకు వెళ్ళే ముందు మిగిలిన రూ.250లు కూడా పెంచి మొత్తం రూ.3 వేలు అందిస్తారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల పరిపాలనకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ, పారదర్శకత సుపరిపాలనకు ప్రజలకు భేరీజ్ వేసుకొని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, బాసు లింగారెడ్డి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, తోట లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ శ్రీనివాసరావు, పులిబండ్ల అశోక్, అంచుల రామాంజనేయులు, వల్లాల నాగరాజు, పత్తిపాటి దీనమ్మ, ఒర్సు వెంకటపతి, నాయకులు పాలవాయి ఆదినారాయణ, గౌతకట్ల గురవయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ స్వామి సాయిబాబా నందీశ్వరుడు శివలింగం ప్రతిష్ఠ మహోత్సవం

**పెదకూరపాడు, జనవరి 3 ప్రభాతవార్త :** భక్తి శ్రద్ధలతో అయోధ్యస్వామి ఆశ్రమంలో గురు చరిత్ర పారాయణం ఈ నెల 26వతేదీన అవధూత అయోధ్యస్వామి దత్తాత్రేయ స్వామి, సాయిబాబా, నందీశ్వరుడు, శివలింగం ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 21 రోజులు భక్తులచే భక్తి శ్రద్ధలతో 24 గంటలు గురు చరిత్ర పారాయణం



నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తాటి రామకృష్ణ కోటేశ్వరమ్మ తెలిపారు. గుంటూరు సాయి సమాజంచే మంగళవారం గురు చరిత్ర పారాయణం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# 5న నూతన పెన్షన్ల పంపిణీ

**క్రోసూరు, జనవరి 3 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 5వ తేదీ గురువారం నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరగనుంది. కార్యక్రమానికి పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ముఖ్యఅతిథిగా హాజరైన నూతనంగా పెన్షన్ మంజూరైన వారికి పెన్షన్ అందించనున్నారు. ఈ కార్యక్రమానికి పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, వాలంటీర్లు, పెన్షన్‌దారులు హాజరు కావాలన్నారు.

# పార్టీలో గుర్తింపు కోసమే వారి ఆరాటం : ఎంపిపి

**బెల్లంకొండ, జనవరి 3 ప్రభాతవార్త :** పార్టీలో గుర్తింపు కోసమే వారు ఆరాటపడుతున్నారని ఎంపిపి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాపాయపాలెం నాయకులు ఎప్పుడైనా ఎమ్మెల్యే పార్టీ కార్యక్రమాలకు హాజరయ్యారా అని ప్రశ్నించారు. అసమ్మతి ఉంటే మండలంలోని అన్ని



గ్రామాల్లో ఉండాలి కాని ఒక్క గ్రామంలోనే ఇద్దరు ముగ్గురు వారి వ్యక్తిగత విషయాల కోసం పార్టీపై విమర్శలు చేయడం తగదన్నారు. తెలుగుదేశం పార్టీలోకి వెళ్ళేందుకు ప్రయత్నిస్తూ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా దిగజారుడు వ్యాఖ్యలను మానుకోవాలని, తెలుగుదేశం పార్టీ నుండి వైకాపాలోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇచ్చామనేది అవాస్తవమన్నారు. మట్టి, మద్యం అమ్మకాల్లో ఆధారాలు ఉంటే బయటపెట్టాలన్నారు. పార్టీపై ఆరోపణలు చేసిన వారిపై పార్టీ పెద్దలు చర్యలు తీసుకుంటారని ఎంపిపి అన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 192వ జయంతి

**అచ్చంపేట, జనవరి 3 ప్రభాతవార్త :** సావిత్రిబాయి పూలే 192వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చారి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తిరువయపాటి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వక్తలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా



సావిత్రిబాయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లీపు సంస్థ అధ్యక్షులు శిఖ నరసింహారావు, చిలుక విజయ్ నందమూరి, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల జీవితాల మార్పుకు సావిత్రిబాయి పూలే కృషి

**అచ్చంపేట, జనవరి 3 ప్రభాతవార్త :** భారతదేశంలో మహిళల బతుకులు సమూలమైన మార్పుకు సావిత్రిబాయి పూలే కృషి చేశారని కస్తూరిబాగాంధీ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జోస్న దీప్తి అన్నారు. స్థానిక కళాశాలలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దళిత బహుజన రీసోర్స్ సెంటర్ మండల కన్వీనర్ సందెపోగు అశోక్, మల్లెల చిన్నప్ప పాల్గొని మాట్లాడారు. దేశంలో



మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. బాలికల పాఠశాలను పట్టణంలో 1848లో మహారాష్ట్రలోని పూణేలో ప్రారంభించారని తెలియజేశారు. మహిళలకు చదువుకునే హక్కును కల్పించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 'గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే'

**యడ్లపాడు, జనవరి 3, ప్రభాతవార్త :** మహిళా ఉపాధ్యాయురాలిగా సంఘ సంస్కర్తగా అనేక సేవలు అందించిన జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రీభాయి పూలే 191జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజని పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలో నూనత పించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా అమె సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపీపీ పిడదతల ఝూన్సీ సాగర్, సర్పంచ్ కారుచోల హేమ, జడ్పీటీసీ ముక్తావాసు, ఎంపీటీసీ కీర్తి



అరుణ్‌కుమార్, ఎంపీడీవో హనుమారెడ్డి, తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, మండల నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# వివక్షతలేని సంక్షేమం - సంస్కరణల్లో దార్శనికత్వం

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :** వివక్షతలేని సంక్షేమం, సంస్కరణల దార్శనికత్వంతో యువ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన జనరంజకంగా సాగుతోందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని 11వ సచివాలయం పరిధిలో 20వ వార్డులో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్ళలో ఎన్నో సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా రూ.8.12 కోట్ల సంక్షేమ సాయం అందిందన్నారు. వీటిలో సంక్షేమ పథకాలకు రూ.7.80 కోట్లు, అభివృద్ధి పనులకు రూ.32.98 లక్షలు మంజూరయ్యాయని వివరించారు.

**రూ.7.80 కోట్ల సంక్షేమ సాయం...**

రైతు భరోసా ద్వారా 120 మందికి రూ.3.85 కోట్లు, అమ్మఒడి ద్వారా 365 మందికి రూ.91.4 లక్షలు, వైఎస్సార్ చేయూత ద్వారా 165 మందికి రూ.51.7 లక్షలు, జగనన్న తోడు ద్వారా 53 మందికి రూ.10.60 లక్షలు, వైఎస్సార్ ఆసరా ద్వారా 361 మందికి రూ.57.5 లక్షలు, డ్వాక్రా సున్నా వడ్డీ రుణాల ద్వారా 441 మందికి రూ.11.82 లక్షలు, కాపు నేస్తం ద్వారా 57 మందికి రూ.14.2 లక్షలు, వాహన మిత్ర ద్వారా 8 మందికి రూ.1.8 లక్షలు, విద్యాదీవెన ద్వారా 224 మందికి రూ.58.93 లక్షలు, వసతి దీవెన ద్వారా 132 మందికి రూ.17.4 లక్షలు, వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 552 మందికి రూ.3.851 కోట్లు, వైఎస్సార్ ఈబిసి ద్వారా 34 మందికి రూ.5.1 లక్షలు, జగనన్న చేదోడు



ద్వారా 32 మందికి రూ.5.6 లక్షలు, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా 1 మెంబర్స్‌కి రూ.15060, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా 26 మందికి రూ.1.53 లక్షలు, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా 47 మందికి రూ.14.5 లక్షలు, వైఎస్సార్ భీమా ద్వారా 10 మందికి రూ.13.20 లక్షలు, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు 14 మందికి రూ.41856, వైఎస్సార్ ఉచిత పంటల భీమా ద్వారా 2 మందికి రూ.9522, వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా 2 మందికి రూ.96000ల లబ్ధి జరిగిందన్నారు.

**రూ.32.98 లక్షలతో అభివృద్ధి పనులు...**

సంక్షేమంతో పాటు వార్డుల్లో సమస్యల పరిష్కారానికి, వసతుల కల్పనకు అనేక నిధులు వెచ్చించామన్నారు. 14వ ఆర్థిక సంవత్సరంలో సి.సి.రోడ్ల పనులకు రూ.13.97 లక్షల పనులు, 15వ ఆర్థిక సంవత్సరంలో సి.సి.రోడ్డుకు రూ.4.6 లక్షల పనులు, 15వ ఆర్థిక సంవత్సరంలో సి.సి.డ్రైన్ల నిర్మాణంకు రూ.3.4 లక్షలు, సాధారణ నిధుల నుంచి సి.సి.డ్రైన్స్ నిర్మాణంకు రూ.4.06 లక్షలు, సాధారణ నిధుల నుంచి సి.సి.రోడ్ల కొరకు రూ.3.95 లక్షలతో పనులు చేయడం జరిగిందని మంత్రి అంబటి రాంబాబు వివరించారు. కార్యక్రమంలో ముందుగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను అందించారు. సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. వాలంటీర్ల సేవలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, స్థానిక కౌన్సిలర్ కూకుట్ల లక్ష్మి, కమిషనర్ షమ్మీ, మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు షేక్.నాగూర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, యువజన నాయకులు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, కూకుట్ల శ్రీను, చిట్టా విజయభాస్కరరెడ్డి, పెండెం బాబూరావు, జొన్నలగడ్డ ఆనంద్, వెలుగూరి శరత్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**చిలకలూరిపేట, జనవరి3, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో సావిత్రిబాయిపూలే 192వ జయంతి వేడుకలను పలు రాజకీయపార్టీలు, స్వచ్ఛందసేవాసంస్థలు, బిసి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఉప్పుటూరిఅనిల్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యం ప్రసన్న, తదితర నాయకులు ఆధ్వర్యంలో పట్టణంలో కస్తూరిబా రోడ్‌లో ఉన్న మహాత్మాజ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ మాట్లాడుతూ సరస్వతి పుత్రిక, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని, అగ్రవర్ణాల అణచివేతకు గురిఅవుతున్న మహిళల జీవితాలలో విద్యద్వారా జ్ఞానప్రకాశం ప్రసాదించిన అమృతమూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిదంగా భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు డి పుల్లయ్య, దండా పవన్‌కుమార్, మాలెంపాటి శ్రీనివాసరావు, జి అశోక్, మల్లెల శివనాగేశ్వరరావులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తాడిపర్తి జయరామిరెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే మహిళా విద్యాప్రధాత, భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అన్నారు. 1851లో పూణెలో మహిళల కొరకు స్కూల్ ప్రారంభించి ఆదర్శమూర్తిగా నిలిచిందన్నారు. అదేవిధంగా పట్టణంలోని 6వ వార్డులో బిజెపి ఓబిసి మోర్చా బూత్‌కమిటి సభ్యులు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఓబిసి మోర్చా జిల్లా ప్రధానా కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి పాల్గొని సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తన సేవలు అందిస్తూ సమాజంలో గల అసమానతలనను గుర్తించి వాటిపై పోరాడిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటి సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పోతవరం గ్రామంలో కస్తూరిబా గాంధి బాలికోన్నత పాఠశాలలో సావి త్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘ నాయకులు ముందుగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.





నియోజకవర్గ అధ్యక్షుడు కాకుమాను రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రూపేష్‌కుమార్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ అఫ్రుఫున్, విద్యార్థినీలు పాల్గొన్నారు. అదేవిధంగా నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో రాజీవ్‌గాంధి కాలనీలో ఉన్న ఆదర్శప్రాథమిక పాఠశాలలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు దార్లబుజ్జిబాబు, ముఖ్య అతిధి డాక్టర్ పివి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు అవనిగడ్డ గురులింగం, ఉపాధ్యయులు ముందుగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయినీలుగా పనిచేస్తున్న మల్లీశ్వరి, ఝాన్సీ రాణి, శివకుమారిలను ఘనంగా సత్కరించారు. శ్రీ మహాత్మాజ్యోతిరావుపూలే చైతన్య సేవా సంఘం







ఆధ్వర్యంలో పట్టణంలో కస్తూరిబా రోడ్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలే విగ్రహాలకు అధ్యక్షుడు ఉప్పాల భాస్కరరావు, నాయకులు మద్దుల వెంకటకోటయ్య, గోరంట్ల నారాయణ, కస్తూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, తుపాకుల అప్పారావు, దాసరి శ్రీనివాసరావు, పుల్లయ్య, గుంజి పద్మావతి, తెప్పలికాసులు, ఉండవల్లి కోటేశ్వరరావు తదితర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. సేవా సంఘ సభ్యులు, బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# 'వార్త'-2023 క్యాలెండర్ ఆవిష్కరణ

**విజయపురిసౌత్, జనవరి 3 ప్రభాతవార్త :** వార్త దినపత్రిక 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఎంపిపి బూడిద శ్రీను, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వచ్చే పలు రకాలైన సమస్యలను ఎత్తి చూపి సమాజానికి ఒక వారధిలా పనిచేసేది పత్రికలని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ వైకాపా అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, మానవ ఆదరణ సేవ సమితి అధ్యక్షులు పలుకూరి జోసెఫ్‌బాబు, మత్స్యకారుల మాజీ ప్రెసిడెంట్ నూకరాజు, మల్లె శ్రీను, అప్పలరాజు, బాలరాజు, బాషా, అనుక్ పాల్గొన్నారు.

# సుబ్బారావుకు 'నవతరం' నేత 'రావు' నివాళి

**నాదెండ్ల, జనవరి3, ప్రభాతవార్త:** ప్రముఖ యూట్యూబ్ విశ్లేషకులు, జర్నలిస్ట్, రచయిత కాటా సుబ్బారావు ఎలియాస్ కుండబద్దలు సుబ్బారావు మృతిచెందిన సంగతి విదితమే. కాగా మంగళవారం నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం గణపవరం గ్రామంలో ఉన్న కుండబద్దలు సుబ్బారావు నివాసానికి వెళ్ళి ఆయన



భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# మృతులకు ఎమ్మెల్యే 'పిన్నెల్లి' నివాళి

**విజయపురిసౌత్, జనవరి 3 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ చింతలతండా గ్రామానికి చెందిన కేతావత్ చంద్రు కుమారుడు కేతావత్ శివ నాయక్ సోమవారం తెల్లవారుజామున ఒంగోలులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం వారి స్వగృహానికి వెళ్ళి శివ నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివనాయక్ మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని కుటుంబానికి రూ.10 వేలను మట్టి ఖర్చుల నిమిత్తం అందించారు. అదే విధంగా గ్రామానికి చెందిన రమావత్ చిన్నకోటి నాయక్ కుమారుడు రమావత్ లచ్చి రామ్ నాయక్ సోమవారం



మృతిచెందారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఎమ్మెల్యే పిన్నెల్లి వెంట ఎంపిపి బూడిద శ్రీను, వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి, సర్పంచ్ శ్రీను నాయక్, వైకాపా అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, ఎంపిటిసి సీత బుజ్జి నాయక్, సర్పంచ్‌లు నోముల కృష్ణ, రామావత్ లచ్చు నాయక్, హనుమ, మాణిక్యం తదితరులు ఉన్నారు.

# పండుగలా నూతన పింఛన్ల పంపిణీ

**దుర్గి, జనవరి 3, ప్రభాతవార్త :** నూతనంగా మంజూరైన సామాజిక పింఛన్లను మంగళవారం పండుగ వాతావరణంలో పంపిణీ జరిగింది. మొత్తం మండలానికి 366 నూతన పింఛన్లు మంజూరయ్యాయి. వాటిని



ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు అందచేశారు. దుర్గి, ఓబులేశునిపల్లె, ధర్మవరం, ముటుకూరు గ్రామాలలో జరిగిన పింఛన్ల పంపిణీలో ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్‌లు పాల్గొని లబ్ధిదారులకు అందచేశారు. నిన్న మొన్నటి వరకు రూ.2,500 ఉండే పింఛన్‌ను నూతన సంవత్సరం కానుకగా మరో రూ.250లు పెంచి లబ్ధిదారులకు అందించారు. వైసిపి నాయకులు కటకం చిన్నవెంకటయ్య, ఎగటీల బుచ్చిబాబు, గ్రామ సర్పంచ్ చాట్ల శాంతరమేష్, ఎంపిటిసి కటకం గోపాల్, తోటకూర వెంకటేశ్వర్లు, చెన్నుపాటి సీతారామయ్య, జంగా కొండలు, ధర్మవరం సర్పంచ్ గంగవరపు లక్ష్మీవెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ రహ్మతుల్లా, ఓబులేశునిపల్లె సర్పంచ్ ఉన్నం రమణావెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శులు వెంకటేష్, హాఫీజుద్దీన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పతిపక్షాలు ఓర్వలేక ప్రభుత్వంపై బుదరజల్లే యత్నం : మంత్రి రజని

**యడ్లపాడు, జనవరి 3, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి రోజు రోజుకు పెరుగుతున్న జనాదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తమ ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ వైద్య అరోగ్య శాఖా మంత్రి విడదల రజని మండిపడ్డారు. యడ్లపాడు గ్రామంలో



మంగళవారం నిర్వహించిన నూతన పించన్‌ల పంపిణీ కార్యక్రమంలో అమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అధికార దాహంతో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే ముఖ్యమంత్రిపై అబాండాలు వేయడం తగదన్నారు. పించన్ దారుల్లో కలవరం కలిగించిన పాపం టీడీపీ వర్గీయుల అసత్యపు ప్రచారమేనని, సోషల్ అడిట్ భాగంగానే పించన్ల అర్హత పరిశీలన చేయడం జరిగిందని, కులం, మతం, పార్టీ భేదాలు చూసి పథకాలు పంపిణీ చేసే ప్రభుత్వం తమది కాదన్నారు. ఈ ఏడాది జనవరిలో మరో 261 నూతనంగా మంజూరు చేయగా 8241పించన్లకు 2.02కోట్లకు ప్రతినెలా చెల్లింపులు చేస్తున్నామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పించన్‌దారులతో కలసి మంత్రి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పిడతల ఝూన్సీసాగర్, సర్పంచ్ కారుచోల హేమ, జడ్పీటీసీ ముక్తావాసు, ఎంపీటీసీ కీర్తి అరుణ్‌కుమార్, ఎంపీడీవో హనుమారెడ్డి, తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, మండల నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# శాఖా గ్రంధాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**యడ్లపాడు, జనవరి 3, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని శాఖా గ్రంధాలయంలో మంగళవారం జ్యోతి రావుపూలే 191వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించటం జరిగిందని గ్రంధాలయాధికారి సిహెచ్ అంజమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వివరిస్తూ భారత తొలి మహిళా సంఘ సంస్కర్త, సమాజిక విప్లవ మాతృమూర్తి



తొలి మహిళా ఉపాధ్యాయురాలని కొనియాడారు. జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి నాగేశ్వరరావు, వై సంజీవరావు, వెంకట్రావు, ఐఎస్ కుమారి, షేక్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రజ్ఞ స్కూల్ నందు సావిత్రిబాయి 192వ జన్మదిన వేడుకలు బిసి సంఘ నాయకులు కంటూ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంఘాల నాయకులు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కుల,మత,బేదాలకు



అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హరేకృష్ణ, దుగ్గి భద్రయ్య, తులసిరామ్, శ్రీను, చిన్నషరీఫ్, ధర్మారావు, పుల్లారావు, కుమార్, చిరంజీవి, అంకమ్మరావు, విజయ్, గోవిందు, కొండలు, దస్తగిరి, ప్రజ్ఞ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, లక్ష్మిప్రియ, హరే రాంబాబు, ఉపాధ్యాయ ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.

# ఫణిదంలో కోడెల మొబైల్ అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :** నిరుపేదలు ఎక్కడైతే ఉంటారో అక్కడికి మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ తెలిపారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్, ఇస్కాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో యువనేత డాక్టర్ కోడెల శివరామ్ నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ మంగళవారం సత్తెనపల్లి రూరల్ మండలంలోని ఫణిదం గ్రామంలో అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ ఆశయసాధన కోసం నారా చంద్రబాబునాయుడు సంకల్పం కోసం నిరుపేదలు నివసిస్తున్న చోట వారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కొమ్మిశెట్టి

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :** ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ ఆశీస్సులతో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఫుడ్ కుకింగ్ చానల్ పేరుతో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో చేస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి రైల్వేస్టేషన్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని స్థానిక న్యాయవాది, గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి



కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్మిశెట్టి నిర్వాహకులు, అభిమానులు రామాంజనేయులు, ఇతర సభ్యులను అభినందిస్తూ పవన్‌కళ్యాణ్ పేరిట చేపట్టిన ఈ సేవా కార్యక్రమం మరింత విస్తృతపరచాలని అందుకు తనవంతు సహకారాన్ని అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల సాంబశివరావు, శ్రీకాంత్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి కక్ష్య సాధింపు చర్యలు మానుకో

**: టిడిపి నాయకుల డిమాండ్**

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్‌షోలు జరపకూడదని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇవ్వడం దుర్మార్గమని టిడిపి నాయకులు అన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటనలకు, రోడ్‌షోలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో వైకాపా ప్రభుత్వానికి వణుకు పుడుతుందన్నారు. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో గుంటూరులో జరిగిన చంద్రబాబు సభలో ఒక పథకం ప్రకారం జగన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిల డైరెక్షన్‌లో కొంత మందిని ముందుగానే సెట్ చేసి వచ్చిన



కిరాయి గుంపు, అక్కడ ఉన్న లబ్దిదారులకు కానుకలు అందవని భ్రమ కల్పించి తొక్కిసలాట జరిగే విధంగా ప్లాన్ చేశారన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే పెటియం బ్యాచి సోషల్ మీడియాలో వ్యతిరేక ప్రచారాలు చేసి వెంటనే మంత్రి, ఎమ్మెల్యేలు ఒకరి వెంట ఒకరు వచ్చి మీడియాలో ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం దేనికి సంకేతమని టిడిపి నాయకులు ప్రశ్నించారు. ఈ సంఘటనలో వైకాపా ప్రమేయం ఉందని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. సమావేశంలో సయ్యద్ పెద్ద కరిముల్లా, పూజల వెంకటకోటయ్య, షేక్.మస్తాన్‌వలి, ఆతుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరిన ధూళిపాళ్ళ మాజీ సర్పంచ్ సత్యం

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో ధూళిపాళ్ళ మాజీ సర్పంచ్, రాష్ట్ర దళిత నాయకులు చిలకా సత్యం మంగళవారం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కొణిదెల నాగబాబు సమక్షంలో సత్యం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన



సత్యంకు నాగబాబు పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సత్యం మాట్లాడుతూ జనసేన పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.

# ప్రమాద భరితంగా వాహనాలు నడపొద్దు

**పెదకూరపాడు, జనవరి 3 ప్రభాతవార్త :** వాహనాలు నడిపేటప్పుడు అవగాహన కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్.ఐ. కృష్ణారావు తెలిపారు. మండల పరిధిలోని ఆటో యూనియన్ సభ్యులను మంగళవారం స్టేషన్‌కు పిలిపించి అవగాహన కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ రోడ్లపై వాహనాలను పార్కింగ్



చేయరాదని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు మాత్రమే ఆటోలను నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో రైటర్ రోశయ్య, పీసీలు మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :** ఎస్‌టియు సత్తెనపల్లి శాఖ తరపున మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద సత్తెనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి వి. వెంకటేశ్వరరావును, మండల విద్యాశాఖాధికారి ఎ.శ్రీనివాసరావుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



అనంతరం ఎస్‌టియు డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం సుభాని, సత్తెనపల్లి మండల శాఖ అధ్యక్షులు ఎస్ఎం రహమాన్, ప్రధాన కార్యదర్శి కె.సురేష్, సాల్మన్‌రాజ్, రాజు, చిన్న సుభాని, ప్రేమ్‌కుమార్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

**- ఉప సర్పంచి కందుల వెంకట సుబ్బారావు**

**పొన్నూరు, జనవరి 3,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితోనే సాధ్యమైందని ఉప సర్పంచి కందుల వెంకట సుబ్బారావు అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో మంగళవారం నూతనంగా మంజూరైన, నగదు పెంచిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రతి సంవత్సరం రూ.250చొప్పున పెంచుతున్నార న్నారు. అందులో భాగంగానే ఈ నెల నుంచి



రూ.250పెంచి మొత్తం 2,750అందజేస్తున్నట్లు చెప్పారు. గతంలో రూ.200మాత్రమే ఉండేదని, ఆ తర్వాత ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు కంటితడుపు చర్యగా రూ.వెయ్యి చేశారన్నారు. జగన్మోహనరెడ్డి అవ్వా,తాతయ్యలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రతి సంవత్సరం రూ.250పెంచుకొం టూ పోతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్ళలోనే 98శాతం హామీలను నెరవేర్చడంతో ప్రజలంతా జగన్మోహనరెడ్డికి అండగా నిలిచేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ములుకుదుటి రఘురాం విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యాలయంలో సావిత్రి భాయి పూలే జయంతి

**దాచేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త:** గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 192వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల తేదేపా మహిళా నాయకురాళ్ళు పాల్గొని సావిత్రి భాయి పూలే చిత్రపటానికి,తేదేపా వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయని అని మహిళల విద్య అభివృద్ధి కోసం,మహిళల సకల హక్కుల కోసం ఆవిడ చేసిన కృషిని గుర్తుచేసుకొన్నారు.ఇప్పుడు వున్న ప్రతి మహిళా ఉపాధ్యాయునిక ఆవిడ ఆదర్శమన్నారు.ఈ సందర్భంగా తేదేపా నేతలు మాట్లాడుతూ మహిళల కోసం మొదటి పాఠశాల స్థాపించిన గొప్ప సంఘ సంస్కర్త అని కోనియాడారు.ఈ కార్యాక్రమంలో తేదేపాలో వివిధ హోధల్లో వున్న నాయకులు జాతీయ,రాష్ట్ర పార్లమెంటు,వివిధ హోదాల్లో వున్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా“ డే”

**దాచేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త:** స్దానిక ప్రాధమిక కేంద్రంలో మంగళవారం ఆశా డే సందర్భంగా మండలంలోని ఆశా వర్కర్ల తో సమావేశం ఏర్పటు చేయడం జరిగింది.ఈ సమాశేశంలో ఆశా లు కూర్చోడానికి కనీసం కూర్చిలు లేక పలువురు ఆశా వర్కర్లు ఆరు బయట కొందరు కూరోచని మరికింతమంది నిలుచొని వైధ్యాధికారులు సమావేశంలో మాట్లాడుతున్న అంశాలను వింటున్నారు.ఈ సందర్బంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారులు ఆశాలకు కనీసం విలువ ఇవ్వకుండా వారికి కనీసం కుర్చీల సౌకర్యం కూడా లేకుండా గంటల తరబడి



నిల్చోచని ట్యూటి చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు.వారికి టాయిలెట్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని,కొన్ని పిహెచ్‌సిఎల్‌లో ఆశాల సమస్యలపై మాట్లాడుతున్నారనే ఉద్దేశ్యంతో ఆశా డే రోజు మాట్లాడే అవకాశం అధికారులు యూనియన్ నాయకులకు ఇవ్వడం లూదపి వాక్ స్వాతంత్రపు హాక్కు రాజ్యాంగం కల్పించిన హాక్కని దీన్ని ఎవరు కాలరాయరాదని ఆయన డిమాండ్ చేసారు.తప్పని సరిగా అన్ని ఆరోగ్య కే ంద్రాలలో టాయిలెట్స్,ఆశా వర్కర్ల సమావేశం ఉన్నప్పుడు తగిన టెంట్లు,కుర్చీలు సమకూర్చాలని డిమాండ్ చేసారు.

# ఉత్తమ అవార్డు గ్రహీత శ్రీనివాసరెడ్డికి ఘనసత్కారం

**పెదకూరపాడు, జనవరి 3 ప్రభాతవార్త :** రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన మునుగోడు సూ ్కల్ కాంప్లెక్స్ ఛైర్మన్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డికి మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బిసి జూపూడి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు బొకేలు, స్వీట్లు అందజేసి పూలమాలలు వేసి దుశ్శాలువాతో సత్కరించారు. ఆయన వివిధ రంగాల్లో సేవలందించి రాష్ట్ర, అనతి కాలంలో జాతీయ స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయ



అవార్డులు అందుకోవడం అమరావతి మండలానికే గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు బలుసుపాటి సత్యనారాయణ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని యం.డి.గౌసియా, సుల్తానా, విద్యార్థులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 192వ జయంతి

**క్రోసూరు, జనవరి 3 ప్రభాతవార్త :** సావిత్రిబాయి పూలే 192వ జయంతిని కస్తూరిభాగాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సి.హెచ్.ఇందిరా ప్రియదర్శిని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ మొట్టమొదటి ఆధునిక స్త్రీ వాదులలో ఒకరిగా సావిత్రిబాయి కీర్తించబడ్డారన్నారు. ఆమె మహిళా హక్కుల కోసమే కాకుండా అవినీతి, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ చదువు పట్ల ఆసక్తి కనపరచాలన్నారు. ఈ జయంతి వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జోరుగా రియల్ దందా

**- పట్టించుకోని పురపాలక శాఖ అధికారులు**

**సత్తెనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త :**

సత్తెనపల్లి పురపాలక శాఖ పరిధిలో రియల్‌ఎస్టేట్ దందా జోరుగా సాగుతోంది. కొంత మంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు స్థానిక నాయకులతో చేతులు కలిపి ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండా వెంచర్లు వేస్తున్నారు. ఈ దందా నియోజకవర్గం మొత్తం కొనసాగుతుంది. పట్టణంలోని నరసరావుపేట రోడ్డు, మాచర్ల రోడ్డు, రఘురాంనగర్, అబ్బూరు రోడ్డు, ఫణిదం రోడ్డులలో అక్రమంగా వెంచర్లు వేస్తున్నారు. ఈ అక్రమ లేఅవుట్‌ల గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యారు. నాలుగు ప్రాంతాలలో వేసిన లే అవుట్‌లలో ఒక లే అవుట్‌లో రోడ్డు వివాదం ఉన్నప్పటికీ ప్లాట్‌లను విక్రయిస్తున్నట్లుగా తెలుస్తోంది. అనుమతుల కోసం దరఖాస్తు చేయడం, అవి రాక ముందే ప్రజలకు అనుమతులు ఉన్నాయంటూ మోసగించి ప్లాట్‌లను అంటగడుతున్నారు. వ్యవసాయ భూములను ప్లాట్‌లుగా మార్చాలంటే ప్రభుత్వానికి చెల్లించాల్సిన కన్వర్షన్ ఫీజు కూడా చెల్లించడం లేదు. సత్తెనపల్లి చుట్టూ వెలుస్తున్న ఈ వెంచర్లు రెవిన్యూశాఖలో పని చేస్తున్న కొంత మందికి కాసుల వర్షం కురిపిస్తుంది. పట్టణ ప్రణాళికా విభాగం అనుమతులు లేకుండానే అక్రమ లే అవుట్‌లు వేసి విక్రయాలు చేస్తూ అధికారులు, రాజకీయ నాయకులకు ఎకరానికి ఇంత అని రేట్లు ఫిక్స్ చేసి కలెక్షన్లు వసూలు చేస్తున్నట్లు రియల్‌ఎస్టేట్ వ్యాపారులలో ప్రచారం ఉంది. ఎకరాకు రూ.5 లక్షల చొప్పున వసూలు చేస్తున్నట్లు, భూమి కొనుగోలు, దానికి వెంచర్ వేసిన ఖర్చు, అధికారుల మాముళ్ళు అన్నీ కలిపి రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఆ భారాన్ని కొనుగోలుదారులపై మోపుతున్నారు. ఇది తెలియక సామాన్య ప్రజలు తీవ్ర నష్టాలపాలవుతున్నారు. అధికారులు కూడా రియల్‌ఎస్టేట్ వ్యాపారుల నుండి మాముళ్ళు తీసుకొని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ లే అవుట్‌లపై దృష్టి సారించి విక్రయాలు చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే కిలారికి బంధువుల ప్రయోజనాలే ముఖ్యమా..!

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, జనవరి 3,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పార్టీ కార్యాలయం చుట్టూ లైటింగ్ ఉంటే సరిపోదని, కార్యాలయం చుట్టు ప్రక్కల కుటుంబాలకు కూడా విద్యుత్ వెలుగులు ఇచ్చిప్పుడు సుపరిపాలన అందించినట్లని, ఆ విషయాన్ని ఎమ్మెల్యే కిలారి మరిచారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆరోపించారు. స్థానిక ఒకటో వార్డులో మంగళవారం రాత్రి జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డులోని ప్రజలు విద్యుత్



సక్రమంగా సరఫరా కాకుండా నానా తిప్పలు పడుతుంటే ఎమ్మెల్యే కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.వార్డుకు చెందిన ఓ వ్యక్తి మూడేళ్ళ నుంచి పెన్షన్ కోసం తిరుగుతున్నా ఇంత వరకు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. వార్డులో శానిటేషన్ పడకేసిందని, పట్టించుకొనే నాధుడే కరువయ్యారన్నారు. ఎమ్మెల్యే చుట్టూ తిరిగేవారు, ఆయన బంధువులు బాగుకోసం కాదు పనిచేయాల్సింది. వార్డులోని పేద ప్రజల కోసం పనిచేయాలన్నారు. వార్డులో అపార్టుమెంట్‌లు నిర్మాణం చేపట్టేవారి సంఖ్య పెరిగిపోయిందని, వాటన్నింటికి అక్రమ మార్గంలో అనుమతులు ఇప్పిస్తే సరిపోదని, వార్డులో చిరు వ్యాపారులు కూడా బతకాలని, వారిని కూడా బతకనివ్వండని నరేంద్ర చెప్పారు. అధికారాన్ని ఎమ్మెల్యే తన స్వప్రయోజనాల కోసం వాడుకోవడం శోచనీయమన్నారు. చిరు వ్యాపారులపై లేని పన్నులు వేసి ఇబ్బందులు పాల్జేయడం సరికాదన్నారు. చెత్త పన్ను ఎక్కడైనా ఉందా..?అని ప్రశ్నించారు. మొట్ట మొదటి సారిగా చెత్త పన్ను వేస్తున్న ప్రభుత్వాన్ని చూస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కిలారి పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని, వారి బంధువుల ప్రయోజనానికి కాదని హితవు పలికారు.సమావేశంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు తోట ప్రసాద్, నాయకులు ఆకుల సాంబశివరావు, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, చెన్నుపాటి భాస్కర్, బండారు వంశీ, పిన్నమనేని కోటేశ్వరరావు,గరిగంటి సాయిబాబు, దుర్గయ్య, అనిశెట్టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ సావిత్రీబాయిపూలేని ఆదర్శంగా తీసుకోవాలి

**-వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య**

**పొన్నూరు, జనవరి 3,ప్రభాతవార్త:** భారతదేశ తొలి మహిళా పట్టభద్రురాలు సావిత్రీబాయిపూలేని ప్రతి మహిళా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోరారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం జరిగిన సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళలు కూడా అన్ని రంగాల్లో



రాణించగలరన రుజువు చేసిన ఏకైక మహిళ సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. మహిళలు కూడా చదువుకోవాలి, విద్యావంతులు కావాలని తలంచి మహిళల్లో, సమాజంలో చైతన్యం తెచ్చి, మూఢవిశ్వాసాలను, మూఢ నమ్మకాలను పటాపంచెలు చేసి సమాజాన్ని సరైన మార్గంలో పెట్టిన ఘనత సావిత్రీబాయికే చెల్లుతుందన్నారు. తొలుత సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ చింతలపూడి మురళికృష్ణ, నాగళ్ళ శ్రీనివాసరావు, చల్లా రవితేజ, మోపర్తి సుధాకర్, మొద్దు రమేష్ పాల్గొన్నారు.

# సుపరిపాలన అందించడంలో ప్రభుత్వం విఫలం

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, జనవరి 3,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలంతా ఈ రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనుకొంటున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని ఒకటో వార్డులో మంగళవారం రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.



రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. అన్ని రంగాలు ఈ ప్రభుత్వ హయాంలో కుదేలయ్యాయన్నారు. వైకాపా నాయకులు పూర్తిస్థాయిలో దోచుకోవడానికి, దాచుకోవడానికి ఇస్తున్న ప్రాధాన్యత ప్రజలను ఆదుకోవడం చూపించడం లేదన్నారు. ప్రస్తుతం రైతులు పండించిన ఉత్పత్తులను విక్రయించుకొనేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈసారి జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్తారన్నారు. ఇదేమి ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు హారతులు, కూష్మాండ హారతులిచ్చి మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని మహిళలు నరేంద్రకు భరోసా ఇచ్చారు. తొలుత జీబిసి రోడ్డులోని కనకదుర్గమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు తోట ప్రసాద్, చెన్నుపాటి భాస్కర్, ఆరె వరప్రసాద్, బండారు వంశీకృష్ణ, మాదల వెంకటేశ్వరరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఆకుల సాంబశివరావు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోండి

**- వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ హుస్సేన్**



**పొన్నూరు, జనవరి 3,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పేద ప్రజలకు విశేషమైన సేవలను అందిస్తుందని, మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రాం కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మహ్మద్ హుస్సేన్ సూచించారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది గ్రామంలో పర్యటించి రోగులను పరీక్షించారు. సూచనల, జాగ్రత్తలు తెలియజేడంతోపాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రతి గ్రామంలో నెలలో రెండు రోజులు పూర్తిస్థాయిలో అవసరమైన వారికి వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా బాలింతలు, గర్భిణీస్త్రీలు, వివిధ రోగాలతో బాధపడుతున్న రోగులను పరీక్షించి వారికి అవసరమైన సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మరో డాక్టర్ కె.శివలాల్, సూపర్‌వైజర్ వేణు, ప్రత్యూష, సుజాత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సజ్జలను కలిసిన నాయకులు

**పొన్నూరు, జనవరి 3,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని పొన్నూరు వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి, పొన్నూరు నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి నాయకులందరూ కలిసి సమిష్టిగా పనిచేయాలని సూచించినట్లు తెలిసింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీని గెలిపించేందుకు, మళ్ళీ



జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సజ్జలను కలిసినవారిలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం ప్రసాదరావు, ఆప్తమిత్ర సేవా సమితి ఛైర్మన్ నన్నపనేని అంకినీడుచౌదరి, శ్రీ నాగేంద్రస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు యక్కటి సుబ్బారావు తదితరులున్నారు.

## ఐపిఎల్‌కుముందే 'ముంబయి ఇండియన్స్'కు షాక్

**ముంబయి:** క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్2023 ప్రారంభానికిముందే ముంబయి ఇండియన్స్‌కు షాక్ తగిలింది. మినీవేలంలో భారీ ధరకు కొనుగోలుచేసిన ఆసీస్ ఆల్‌రౌండర్ కామెరూన్‌కు గాయం కావడంతో ఆతడు జట్టులోకి రావడం అనుమానంగానే ఉంది. దక్షిణాఫ్రికాతో ఆడిన టెస్టుసిరీస్‌లో యువ ఆల్‌రౌండర్ గ్రీన్ చేతివేలు విరిగింది. అయినా లెక్కచేయకుండా గ్రీన్ అద్భుతంగా రాణించాడు. మ్యాచ్‌ముగిసిన తర్వాతెక్స్‌రేతీస్తే వేలు ఎముక విరిగిందని తేలింది. ఫిబ్రవరిలో భారత్ వేదికగాజరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోను ఆడటం అనుమానమేనని తేలింది. అయితే ఆసిరీస్‌కు గ్రీన్‌కోలుకుంటాడని అంచనా. అనతికాలంలోనే జట్టులో కీలకసభ్యుడిగా ఎదిగిన గ్రీన్‌సేవలు ఈసిరీస్‌లో కీలకం అవుతాయని అందరూ భావించారు.



బిసిసిఐకి తాజాగా రాసిన లేఖలో గ్రీన్ కోలుకొని బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆడితే తర్వాత కనీసం నాలుగు వారాలపాటు ఆతడు బౌలింగ్‌చేయడానికి వీల్లేదని వైద్యుల సూచనమేరకే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీనితో ఒకవేళ ఐపిఎల్‌లో ఆతడు ఆడినా టోర్నీ ఆరంభ దశంలో ఆతడు బౌలింగ్‌చేయడం వీలుపడదు. ఏప్రిల్ 13 తర్వాతమాత్రమే ఆతని బౌలింగ్‌సేవలు అందుబాటులోకి వస్తాయి. బిసిసిఐ సిఇఒ, ఐపిఎల్ సిఒఒ హేమంగ్ అమిన్‌నుంచి అన్ని ఫ్రాంచైజీలకు ఇమెయిల్ వచ్చింది. క్రికెట్ ఆస్ట్రేలియా అందించిన సమాచారం మేరకు కామెరనూన్‌గ్రీన్ ఈ టోర్నీమొత్తం అందుబాటులో ఉంటాడు. చలయితే బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో నాలుగుటెస్టుమ్యాచ్‌ల్లో ఆడితే చివరిటెస్టు పూర్తయిన నాలుగు వారాలు బౌలింగ్ వీలుకాదని చివరి టెస్టుమ్యాచ్ మార్చి 9నుంచి 23వరకూ జరుగుతుందని తెలిపారు. క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్‌బోర్డుతోసహా అన్ని బోర్డులు కూడా ఇపుడు ఐపిఎల్‌లో తమ ఆటగాళ్ల వర్క్‌లోడ్‌ను పర్యవేక్షిస్తు కొత్తపాలసీలు తెచ్చాయి. అదేబాటలో బిసిసిఐకూడా నడిచింది.



# కోహ్లీ, రోహిత్‌తోనే వరల్డ్‌కప్ గెలవలేం!

## మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ,మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలతోనే ప్రపంచకప్ గెలవలేమని దిగ్గజ ప్లేయర్ కపిల్‌దేవ్ అన్నాడు. ఇద్దరు లేదా ముగ్గురు ఆటగాళ్లపై ఆధారపడితే మెగా టోర్నీలు గెలవడం కష్టమన్నాడు. జట్టులో కనీసం నలుగురునుంచి ఐదుగురు మ్యాచ్ విన్నర్లు ఉండాలని ఆదిశగా టీమిండియా ప్రణాళికలు ఉండాలనిసూచించాడు. ఈ ఏడాది టీమిండియా సొంతగడ్డపై వన్డేప్రపంచకప్ ఆడుతుంటే వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్‌సైతం సిద్ధం అవుతోంది. ఈ రెండుమెగా టోర్నీలకు బిసిసిఐ ఇప్పటికే 20 మందిని జట్టుగా కూర్చింది. కోహ్లీ, రోహిత్ లాంటి ఆటగాళ్ల నాయకత్వంలో భారత్ ఐసిసి టోర్నీల్లో దిగినా గడచిన 13 ఏళ్లుగా ఒక్క టైటిల్‌కూడా గెలవలేదు. ఈ క్రమంలోనే ఈసారి ఎలాగైనా విజేతగా నిలవలాని భావిస్తున్న టీమిండియా మేనేజ్‌మెంట్ అందుకు కావాల్సిన కసరత్తులుచేస్తోంది. వచ్చే వరల్డ్‌కప్‌లో గెలవాలంటే కోహ్లీ, రోహిత్‌లాంటి ఆటగాళ్లపై ఆధారపడకూడదని కపిల్ దేవ్‌సూచించాడు. వీరితోపాటు ఇద్దరుముగ్గురిపైనే ఆధారపడితే భారత్‌జట్టు వరల్డ్‌కప్ గెలిచే వీలులేదని కపిల్ స్పష్టంచేసాడు. జట్టులో ఐదారుగురు మ్యాచ్ విన్నర్లు ఉండేటట్లుటీమ్‌ను సిద్ధంచేయాలని మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. ఒకవేళ కప్ గెలవాలని అనుకుంటే కోచ్, సెలక్టర్లు,జట్టుమేనేజ్‌మెంట్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని వ్యక్తిగతప్రయోజనాలుపక్కనపెట్టి జట్టుగురించి ఆలోచించాలని కపిల్‌దేవ్ చెప్పాడు. యువ ఆటగాళ్లతో జట్టును బిల్డప్‌చేయాలని సూచించాడు. ఇక బిసిసిఐ కూడా టి20ల పరంగా సీనియర్లను పక్కనపెట్టింది. హార్దిక్ పాండ్యా లీడర్‌షిప్‌లో యువఆటగాళ్లను పొట్టి ఫార్మాట్‌కు ఎంపికచేస్తోంది. వన్డేల్లోమాత్రం రోహిత్, కోహ్లీ, శిఖర్‌ధావన్ తదితరులు ఇప్పటికీ కీలకంగాఉన్నారు. టాపార్డర్‌లో ఈముగ్గురు కీలకంగాఉన్నారు. వరల్డ్‌కప్ గెలవాలంటే భారత్‌కుజడేజా, బుమ్రాకూడాముఖ్యం కానున్నారు.



## పంత్‌కారులో కిట్స్ అప్పగించిన టీనేజర్స్‌కు ప్రశంసలు

**డెహ్రాడూన్:** రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఉత్తరాఖండ్‌క్రికెటర్ రిషబ్‌పంత్‌ను ప్రమాదంలో రక్షించిన ఇద్దరు యువకులు ఆసుపత్రిలో పంత్‌ను పరామర్శించారు. పంత్‌ను రజత్,నిషూ అనే ఇద్దరు యువకులు డ్రైవర్‌తోపాటు కాపాడి ఆతడి కిట్స్, వస్తువులు, నగదు మొత్తం మంటలనుంచి సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. అంతేకాకుండా వారు స్వాదీనంచేసుకున్న సొమ్మును కూడా పంత్‌కుటుంబసభ్యులకు అందచేసారు. కారుప్రమాదానికి గురైనసమయంలో అక్కడే ఉన్న రజత్‌కుమార్,నిషుకుమార్‌లు వెంటనే స్పందించి కారునుంచి పంత్‌నుబయటకు తీసారు. తర్వాత అక్కడికి వచ్చిన బస్‌డ్రైవర్ సుశీల్‌కుమార్ అంబులెన్స్ ఏర్పాటుచేసి పోలీసులకు ఫోన్‌చేసారు.కారు కాలిపోతున్న సమయంలోక్రికెటర్ వస్తువులు నగదును ఇద్దరూ బయటకు తీసారు. కారునుంచి తీసిన నాలుగువేలను పోలీసులకునిజాయితీగా అందించారు. వీరిద్దరూ డెహ్రాడూన్ మాక్స్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న పంత్‌ను కూడా పరామర్శించారు. వీరి నిజాయితీకి పంత్‌కుటుంబసభ్యులు ఫిదా అయ్యారు.

# ఢిల్లీకేపిటల్స్ డైరెక్టర్‌గా గంగూలీ

### ఐపిఎల్ 2023లోకి బిసిసిఐ మాజీ బాస్ ఎంట్రీ

**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ అధ్యక్షుడు టీమిండియా దిగ్గజ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మళ్లీ ఐపిఎల్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. వచ్చే సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్‌కు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా సేవలందించనున్నాడు. ఇదే విషయమై ఢిల్లీ కేపిటల్స్ అధికారికంగాప్రకటించకపోయినా ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించినట్లు వార్తలు వెలువడ్డాయి. బిసిసిఐఅధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోడానికి ముందు సౌరవ్ గంగూలీ ఢిల్లీ కేపిటల్స్‌కు హెడ్‌కోచ్, మెంటార్‌గా బాధ్యతలు నిర్వహించాడు. ఇపుడు డైరెక్టర్ ఆఫ్‌క్రికెట్‌గా సేవలందించనున్నాడు. ఢిల్లీకేపిటల్స్ టీమ్‌తోపాటు ఆ ఫ్రాంచైజీకి చెందిన ఐఎల్‌టి20లోని దుబాయ్‌కేపిటల్స్, దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోని ప్రిటోరియా కేపిటల్స్ టీమ్‌లకు కూడా డైరెక్టర్‌గా వ్యవహరించనున్నాడు. ఆయనతో చర్చలుజరుపుతున్నామని, ఫైనల్ అవుతున్నదని, త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందని మేనేజ్‌మెంట్‌ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇపుడు ఇక రికీపాంటింగ్‌కోచింగ్, సౌరవ్‌గంగూలీ గైడెన్స్‌లో ఢిల్లీకేపిటల్స్‌టీమ్ పనిచేస్తుంది. కరోనా విపత్కర పరిస్థితుల్లోను ఐపిఎల్‌ను విజయవంతంగాపూర్తిచేసాడు. ఐపిఎల్ 2020, ఐపిఎల్ 2021, సీజన్‌లను దుబాయివేదికగా విజయవంతంగాపూర్తిచేసాడు.




2022లో కొత్తఫ్రాంచైజీలు తీసుకొచ్చి 2023: 27 ఐపిఎల్‌ప్రసార హక్కుల అమ్మకంద్వారా వేలకోట్ల ఆదాయాన్ని బిసిసిఐ ఖజానాలో నింపాడు. అయితే జట్టు మార్పులపరంగా గంగూలీ నిర్ణయాలు బెడిసికొట్టడంతో ఆతడిని అధ్యక్షపదవినుంచి తప్పించాల్సి వచ్చింది.

## మళ్లీ చేతన్‌శర్మకే సెలక్షన్‌కమిటీ చైర్మన్‌గిరీ!




**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ప్రదర్శన పేలవంగా మారడంతో జట్టు ఎంపికపై విమర్శలు వెల్లువెత్తి సెలక్షన్ కమిటీనే మొత్తంమార్చాలని బిసిసిఐ నిర్ణయించింది. తర్వాతజరిగిన న్యూజిలాండ్ సిరీస్‌లోకూడా అర్హత కలిగిన అనేకమంది యువ ఆటగాళ్లకు సెలక్షన్‌కమిటీ ఛాన్స్ ఇవ్వలేదు. దీనితోపదవీకాలంపూర్తికాకముందే బిసిసిఐ సెలక్షన్‌కమిటీపై వేటువేసింది. కొత్త అధ్యక్షుడు రోజర్‌బిన్నీ కఠిననిర్ణయం తీసుకున్నారు. చీఫ్ చేతన్‌శర్మతోసహా మొత్తం కమిటీని రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. అయితే బిసిసిఐ ఆశించినస్థాయిలో స్పందన రాకపోవడంతో ఈసారి కూడా చేతన్‌శర్మకే అప్పగించాలని బిసిసిఐ భావిస్తోంది. ఆతనితోపాటు హర్వీందర్‌సింగ్‌కూడా సెలక్షన్ కమిటీలోకొనసాగనున్నాడు. బిసిసిఐ సలహా కమిటీ ఈపదవులకోసం కొందరిని ఇంటర్వ్యూలుచేసింది. వీరిలో చేతన్‌శర్మ, హర్వీందర్‌సింగ్, అమయ్ ఖురేషియా, అజయ్‌రాత్రా, ఎస్ఎస్‌దాస్, ఎస్‌శరత్, కానర్ విలియమ్స్ తదితరులున్నారు. ఇంటర్వ్యూల అనంతరం సిఎసి తాము షార్ట్‌లిస్ట్‌చేసిన వారిపేర్లను బిసిసిఐకి అందించింది. చేతన్‌శర్మ స్థానం భర్తీచేయడంలోఫ్రంట్‌రన్నరనిభావించిన వెంకటేశ్‌ప్రసాద్ పేరులేదు. 2020లో చేతన్‌శర్మ నాయకత్వంలో సెలక్షన్ కమిటీ ఏర్పాటయింది. చేతన్‌శర్మ కమిటీని రద్దుచేసినా వచ్చేసారి కూడా ఆతడే సెలక్షన్ కమిటీ ఛీఫ్‌గా ఉండవచ్చన్న అంచనాలు జోరందుకున్నాయి.

# యేడాదిలో 10% రూపాయి పతనం

**ముంబై, జనవరి 3:** రూపాయి గతేడాది ఎందుకంతగా పడిపోయిందని ఎన్నో పార్టీల నేతలు విమర్శలు కురిపించారు. నిజానికి మన కరెన్సీ విలువ క్షీణత అన్నది మన ఆర్థిక వ్యవస్థ బలహీనత వల్ల కాదని, కేవలం అమెరికా డాలర్ బలోపేతం కావడం వల్లేనని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పార్లమెంటులో స్పష్టం చేశారు. అలాగే ఇతర కరెన్సీలతో పోలిస్తే రూపాయి బలపడినట్లు చెప్పారు. ఆసియా కరెన్సీల్లో డాలర్‌తో ఎక్కువగా నష్టపోయింది నమ రూపాయే. ఆర్థిక మంత్రి చెప్పినట్లు డాలర్ బలపడడం ఇందుకు ప్రధాన కారణం. దీనికి తోడు ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం కొనసాగుతోంది. రష్యాపై అమెరికా, యూరప్ దేశాలు ఆంక్షలు విధించడం, ఇంధన సరఫరాలు తగ్గడం, కమోడిటీల ధరలు పెరగడం ఇలాంటి అనిశ్చిత పరిస్థితుల్లో డాలర్‌లోకి పెట్టుబడులు పెరిగాయి. పైగా అమెరికా సెంట్రల్ బ్యాంకు వడ్డీరేట్లను గణనీయంగా పెంచుతూ వస్తోంది. సున్నా నుంచి 4.25 శాతానికి రేట్లు చేరాయి. ఫలితంగా అమెరికా డెట్ మార్కెట్లోకి పెట్టుబడులు కొంత మేర తిరిగి వెళ్లడం సహజం. భారత కేపిటల్ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. ఒక యేడాదిలో ఇంత పెద్ద మొత్తం వెనక్కి వెళ్లిపోవడం కూడా రికార్డే. గతేడాది చైనా యువాన్, ఫిలిప్పీన్ పెసో, ఇండోనేషియా రూపయా 9శాతం నష్టపోయాయి. దక్షిణ కొరియా వాన్ 7శాతం, మలేషియా రింగిట్ 6శాతం చొప్పున క్షీణించాయి.కానీ మన రూపాయి 10 శాతం నష్టంతో ఓ దశలో 83.20కు పడిపోయింది. రూపాయికి ఇది జీవితకాల కనిష్టస్థాయి. అక్కడి నుంచి కొంత కోలుకుంది. రూపాయి విలువను కాపాడేందుకు ఆర్‌బిఐ కూడా కొంత ప్రయత్నించింది. అందుకే విదేశీ మారకం నిల్వలు 70బిలియన్ డాలర్ల మేర తరిగాయి. తిరిగి ఇప్పుడు ఇవి క్రమంగా పెరుగుతున్నాయి. దీనికి తోడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కనుక రూపాయి క్షీణత మరింత కాలం కొనసాగదని, డాలర్‌తో 80 వద్ద స్థిరపడుతుందన్నఅంచనాను నిపుణులు వ్యక్తీకరిస్తున్నారు.




## రెండో రోజూ స్టాక్ సూచీలకు లాభాలే




**ముంబై, జనవరి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ లాభాల్లోనే ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే కాస్త కోలుకుని లాభాల్లోకి మళ్లాయి. గరిష్టాల వద్ద అమ్మకాల సెగతో మధ్యాహ్నం తిరిగి నష్టాల్లోకి జారుకున్నాయి. మళ్లీ కొనుగోళ్ల మద్దతుతో పుంజుకుని ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. ఇలా రోజంతా ఊగిసలాట మధ్య సాగిన సూచీల పయనం చివరకు సెన్సెక్స్ 126.41 పాయింట్లు లాభపడి 61,294.20 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 35.10 పాయింట్లుపెరిగి 18,232.55 పాయింట్ల వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, టైటాన్ కంపెనీ, టిసిఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, నెస్లే ఇండియా వంటి షేర్లు పుంజుకున్నా యి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.83 వద్ద నిలిచింది. రిలయన్స్ నావల్ కొనుగోలుకు ఎన్‌సిఎల్‌టి నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో స్వాన్ ఎనర్జీ షేరు ధర మంగళవారం 6.55శాతం పెరిగి రూ.331.10వద్ద స్థిరపడింది. జోమాటో సిటిఒ, సహ వ్యవస్థాపకుడు గుంజన్ పాటిదార్ రాజీ నామా చేసిన నేపథ్యంలో సంస్థ షేర్లు 2.49 శాతం క్షీణించి రూ.58.80 వద్ద నిలిచింది.

## అదానీ-అంబానీ మధ్య ఎస్‌కెఎస్ 'పవర్'

**ముంబై, జనవరి 3:** దేశంలో ఏ కంపెనీని కొనాలన్నా, అమ్మాలన్నా అది తప్పకుండా అదానీ, అంబానీలను దాటాల్సిందే అన్నంత పోటీ నడుస్తోంది. రంగం ఏదైనా అవకాశాలను మాత్రం అంబానీ, అదానీలే అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలైన గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీల మధ్య మరో ఆసక్తికర పోటీ నెలకొంది. ఈ రెండు వ్యాపారవేత్తలకు చెందిన కంపెనీలతో సహా మొత్తం ఏడు కంపెనీల ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పవర్ కంపెనీ ఎస్‌కెఎస్ పవర్ జనరేషన్ కోసం బిడ్ చేశాయి. ఇదే సమయంలో అంబానీ-అదానీలతో పాటు ప్రభుత్వం కూడా ఈ కంపెనీని దక్కించుకునేందుకు ఆసక్తిచూపుతోంది. బ్యాంకు ఆఫ్ బరోడా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పవర్ కంపెనీకి రూ.1,890 కోట్లకుపైగా రుణాన్ని అందించాయి. దీనికి ముందు అంబానీ, అదానీలు కూడా ల్యాంకో అమర్‌కంటక్ పవర్ కోసం వేలంలో పోటీపడ్డాయి. బ్యాంకులకు సంబంధించిన మూలాల ప్రకారం మొత్తం ఏడు బిడ్లు వచ్చాయని తెలుస్తోంది. తాజా బిడ్డింగ్ ప్రక్రియలో కంపెనీని దక్కించుకోవడానికి అదానీ, అంబానీ, ఎన్‌టిపిసిలతోపాటు టోరెంట్ పవర్, జిందాల్ పవర్, శారదా ఎనర్జీ అండ్ మినరల్స్, సింగపూర్‌కు చెందిన వాంటేజ్ పాయింట్ అసెట్ మేనేజ్‌మెంట్ కూడా ఎస్‌కెఎస్ జనరేషన్ కంపెనీ కోసం బిడ్ చేశాయి. కంపెనీకి చెందిన 600 మెగావాట్ల బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్ వర్కింగ్ కండిషన్లో ఉంది. దీనిని దక్కించుకునేందుకు మొత్తం 23కంపెనీలు ఆసక్తి చూపాయి. చివరి బిడ్ల సమర్పణకు గడువును బ్యాంకులు ఇప్పటికి 4 సార్లు పొడిగించాయి. దీన్ని ముందుకు తీసుకెళ్లాలని కొందరు బిడ్డర్లు డిమాండ్ చేయడమే ఇందుకు కారణం. ఎన్‌టిపిసి తన సొంత బోర్డు, ప్రభుత్వం నుంచి అనుమతి పొందడానికి మరింత సమయం అవసరమని పేర్కొంది. ఎస్‌కెఎస్ కార్పొరేట్ దివాలా, పరిష్కార ప్రక్రియ ఏప్రిల్‌లో ప్రారంభమైంది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఎన్‌టిపిసి ప్రస్తుతం 300 మెగావాట్ల సామర్థ్యం ఉన్న రెండు యూనిట్లను నడుపుతోంది. ఆర్థిక సంక్షోభం కారణంగా హాంకాంగ్‌కు చెందిన అగ్రిట్రేడ్ రిసోర్సెస్ కంపెనీ దీన్ని ఆపరేట్ చేయడంలో విఫలమైంది. ఈ కారణంగా విఫలమవడంతో గత యేడాది ప్రారంభంలో కంపెనీని మూసివేయాల్సి వచ్చింది. ఈ పవర్ కంపెనీని అగ్రిట్రేడ్ 2019లో కొనుగోలు చేసింది.



## ఎన్‌డిటివి షేరుకు రూ.48 డివిడెండ్




**న్యూఢిల్లీ, జనవరి 3:** న్యూఢిల్లీ టెలివిజన్ ఓపెన్ ఆఫర్‌లో షేర్లు విక్రయించిన వారికి అదానీ గ్రూప్ గుడ్‌న్యూస్ అందించింది. ఒక్కో షేరుపై రూ.48.65 చొప్పునన చెల్లించనున్నట్లు ప్రకటించింది. ఎన్‌డిటివి వ్యవస్థాపకులు రాధికా, ప్రణయ్ రాయ్‌లకు చెందిన మెజారిటీ వాటాలను ఒక్కో షేరుకు రూ.342.65 చొప్పున చెల్లించి అదానీ గ్రూప్ దక్కించుకున్న విషయం విదితమే. ఇప్పుడు అంతే మొత్తాన్ని ఓపెన్ ఆఫర్‌లో షేర్లు విక్రయించిన వారికి చెల్లించాలని అదానీ గ్రూప్ నిర్ణయించింది. ఎన్‌డిటివిలో రాధికా, ప్రణయ్ రాయ్‌లకు చెందిన 27.26 శాతం వాటాలను ఇటీవల అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. ఇందులో భాగంగా ఒక్కో షేరుకు రూ.342.65 చొప్పున మొత్తం 1.75 కోట్ల విలువైన షేర్లకుగానూ రూ.602.30 కోట్లను రాధికా, ప్రణయ్ రాయ్‌లకు చెల్లించింది. అయితే గతంలో ఎన్‌డిటివలో 26శాతం వాటాల కొనుగోలు చేసి అదానీ గ్రూప్ ఓపెన్ ఆఫర్ ప్రకటించింది. ఆ సమయంలో ఒక్కో షేరుకు 294 రూపాయల చొప్పున చెల్లించింది. ఓపెన్ ఆఫర్ ధరకు, ప్రమోటర్లకు చెల్లించిన ధరకు మధ్య వ్యత్యాసం ఉండడంతో భవిష్యత్‌లో చిక్కులు తలెత్తకుండా అదనపు చెల్లింపులకు తాజాగా ముందుకొచ్చింది. ఓపెన్ ఆఫర్‌లో దాదాపు 50లక్షలకు పైగా షేర్లను అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది.

# వాణిజ్యం

## చైనాను ఢీ కొడుతున్న టాటా, రిలయన్స్

**చైనా, జనవరి 3:** ప్రపంచ భౌగోళిక రాజకీయాలు, ఇతర ఉద్రిక్తతల నేపథ్యంలో కొన్ని దేశాల కు కంపెనీలు దూరంగా జరుగుతున్నాయి. ఈ నిర్ణయాలు మరికొన్నింటికి అదృష్టాన్ని తెచ్చి పడుతున్నాయి. రెండేళ్ల కిందట చైనా నుంచి చాలా కంపెనీలు వెళ్లిపోవాలని నిర్ణయించిన సమయంలో అవి వియత్నాంను ఎంచుకున్నాయి. దీంతో 2022 లో ఆ దేశ జిడిపి 8.02శాతానికి పెరుగుతుందని అంచనా. 1997 తర్వాత ఈ స్థాయి వృద్ధి ఇదే తొలిసారి. ప్రపంచవ్యాప్తంగా టెలికం రంగం చాలా వేగంగా విస్తరిస్తోంది. కొత్త జనరేషన్ హైస్పీడ్ సర్వీసులతో చాలా దేశాలు ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో చైనాలో తయారైన టెలికం పరికరాలపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈ విభాగంలో భారీ శూన్యత ఏర్పడింది. ఈ నిర్ణయంతో రిక్సన్ భారీ వ్యాపారాన్ని పొందుతోంది. 5జి పరికరాలకు ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది. ఈ క్రమంలో డిమాండ్‌కు తగినట్లుగా సరఫరా లేకపోవడంతో, భారత దేశంలో తయారైన 5జి పరికరాలకు గ్లోబల్ మార్కెట్‌లో భారీ అవకాశం ఉంది. టెలికం రంగంలో పెద్ద పోటీగా ఉన్న చైనాకు ప్రపంచం చెక్ పెడుతుండగా ఈ ప్రయాణంలో భారత్‌కు చాలా అవకాశాలు వచ్చాయి. 5జి టెలికం పరికరాల సరఫరా అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు టాటా గ్రూప్, రిలయన్స్ జియో అగ్రగామిగా మారాయి. టాటా గ్రూప్ అభివృద్ధి చేసిన 4జి ఆర్కిటెక్చర్‌ని ఉపయోగించడం ద్వారా బిఎస్ఎన్ఎల్ మార్కెట్లో తన వేగాన్ని పెంచింది. ఇదే సమయంలో జియో కూడా తన సొంత 5జి సాంకేతికతను మరింతగా అభివృద్ధి చేస్తోంది. చైనాకు ప్రత్యామ్నాయంగా మారేందుకు భారత దేశానికి అమెరికా సహాయం చేయగలదని ప్రొఫెసర్ ఏజే బాల్‌రాజ్ అభిప్రాయపడ్డారు. దేశంలో 4జి నెట్‌వర్క్‌ను ప్రవేశపెట్టడానికి దేశంలోని అతిపెద్ద ఐటి సేవల సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో బిఎస్ఎన్ఎల్ ఒప్పందం కుదుర్చుకున్న సంగతి విదితమే. ఈ డీల్ విలువ దాదాపు 16వేల కోట్ల రూపాయలుగా ఉంది. దీని ద్వారా టాటా గ్రూప్ సొంత సాంకేతికతను అభివృద్ధి చేసే పనిలో ఉంది. ఇందుకోసం టాటాలకు చెందిన టిసిఎస్ ప్రభుత్వ సంస్థలైన సి-డాట్, ఐటిఐ 4జి నెట్‌వర్క్, పరికరాలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తున్నాయి.

## భారత్‌పే సిఇఒ సుహైల్ సమీర్ రాజీనామా

**న్యూఢిల్లీ, జనవరి 3:** ఫిన్ టెక్ దిగ్గజం భారత్‌పేలోని పరిణామాలు మరోసారి చర్చకు దారితీశాయి. గత సంవత్సరం సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్‌ను తొలగించినప్పటి నుంచి కంపెనీ కార్యకలాపాలను పట్టించుకోలేదనే కారణంగా సిఇఒ సుహైల్ సమీర్‌ను తొలగించేందుకు ఆ సంస్థ యాజమాన్యం సిద్ధమైంది. సిఇఒ పదవి నుంచి తప్పించి సమీర్‌కు చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ ఈ పదవిని కట్టబెట్టనుంది. జనవరి 7 నుంచి సిఎఫ్ఒ బాధ్యతలు చేపట్టనున్నట్లు భారత్‌పే ప్రకటించింది. ఇక ప్రస్తుత సిఎఫ్ఒ నలిన్ నేగీ తాత్కాలిక సిఇఒగా విధులు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా భారత్‌పే బోర్డు చైర్మన్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ, సమీర్ తన అద్భుతమైన సహకారం అందించినందుకు, వివిధ సవాళ్లను అధిగమించడంలో కంపెనీకి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నేగి గతేడాది ఆగస్టులో భారత్‌పేలో చేరారు. గతంలో ఆయనకు సుమారు 10 సంవత్సరాల పాటు ఎస్‌బిఐ కార్డ్‌లలో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా పని చేసిన అనుభవం ఉంది. భారత్‌పే సంస్థలో గత కొద్దికాలంగా జరుగుతున్న వరుస ఘటనలతో నెలల వ్యవధిలో అనేక మంది సీనియర్ స్థాయి ఉద్యోగులు రాజీ నామాలు చేశారు. వారిలో ఇటీవల చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ విజయ్ అగర్వాల్, పోస్ట్‌పే హెడ్ నెహుల్ మెల్హోత్రా,లెండింగ్-కన్స్యూమర్ ప్రొడక్ట్స్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ రజత్ జైన్ సహా ముగ్గురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు కంపెనీకి రాజీ నామా చేశారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14